PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 107 | విజయవాడ, మంగళవారం 18 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 18 November 2025 | Rs

రోదిస్తున్న మృతుని బంధువు

దగ్ధమవుతున్న బస్సు, ఆయిల్ ట్యాంకర్

మక్కా యాత్రలో మహా విషాదం

మృతదేహాలు

45 మంది హైదరాబాదీలు దుర్మరణం

వీరిలో 18 మంది ఒకే కుటుంబానికి చెందినవారు

ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ దిగ్భ్రాంతి

అజహరుద్దీన్ నేతృత్వంలో సౌదీకి అధికారుల బృందం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

కుటుంబ సభ్యులతో కలిసి మక్కాను సందర్శించి ఉత్సాహంతో తిరుగు ప్రయాణమైన యాత్రికులను ఆయిల్ ట్యాంకర్ రూపంలో మృత్యువు కబళించింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత మదీనా-మక్కా హైవేపై యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు... ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి బస్సు అగ్నికి ఆహుతైంది. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగినట్టు సౌదీ అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు మృతి చెందినట్టు తెలంగాణ హజ్ కమిటీ ప్రకటించింది. వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, పది మంది చిన్నారులు ఉన్నారు. మంటల తీవ్రతకు పలువురు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయారని సమాచారం అందినట్టు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం పట్ల ప్రధాని మోడీ, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హజ్ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ముషీరాబాద్, నల్లకుంట, టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్, బోరబండ, మల్లేపల్లి, ఫలక్‌నుమ, హుమాయిన్ నగర్, కార్వాన్, మలక్‌పేటకు చెందిన సుమారు 50 మంది నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ఈ నెల తొమ్మిదిన హైదరాబాద్ నుంచి విమానంలో ఉమ్రాకు వెళ్లారు. అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఈ నెల 15న మక్కాను సందర్శించుకున్నారు. 16న సాయంత్రం మక్కా నుంచి ప్రైవేటు టూరిస్టు బస్సులో మదీనాకు బయల్దేరారు. మరో అరగంటలో మిగతా 7లో

అస్సాంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

న్యూఢిల్లీ : అస్సాంలో ఎస్ఐఆర్ స్థానంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను చేపట్టాలని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఇసి సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది అస్సాం అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి వున్నాయి.

రాష్ట్రంలో ఎన్ఆర్‌సి పెండింగ్‌లో వున్నందున ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను ఇసి చేపట్టడం లేదు. దానికి బదులుగా ప్రత్యేక సవరణను నిర్వహిస్తున్నారు. సాధారణంగా ఎస్ఎస్ఆర్‌తో పోలిస్తే అస్సాంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో మరింత ఎక్కువగా స్క్రూటినీ వుంటుందని సీనియర్ ఇసి అధికారి తెలిపారు.

జీతాలపై ఆంక్షలు ఎత్తివేయాల్సిందే

- ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ధర్నా
- స్టీల్‌ప్లాంట్ కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సిఎం క్షమాపణలు చెప్పాలి

స్టీల్‌ప్లాంట్ అడ్మిన్ బిల్డింగ్ వద్ద ధర్నా చేస్తున్న ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

ఉత్పత్తి లక్ష్యాల ఆధారంగా కార్మికుల జీతాలు చెల్లిస్తామంటూ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఉత్పత్తికి, కార్మికుల జీతాలకు లింక్ పెట్టడం సరికాదన్నారు. జీతాలపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పనిచేయకుండా జీతాలు ఇవ్వాలా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఉక్కు కార్మికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉక్కు యాజమాన్య చర్యలను వ్యతిరేకిస్తూ, సిఎం వ్యాఖ్యలను ఖండిస్తూ స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లిస్తానని యాజమాన్యం చెప్పడం వెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని వివరించారు. ఉత్పత్తికి అవసరమైన మిగతా 7లో

భారత రైతుకు వెన్నుపోటు

- ట్రంప్‌నకు తలొగ్గిన మోడీ సర్కార్
- మొక్కజొన్న, సోయాబిన్ దిగుమతులకు అంగీకారం
- పాల ఉత్పత్తులకు ఆమోదం
- చివరి దశలో యుఎస్, ఇండియా వాణిజ్య ఒప్పందం
- వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడి



ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

భారత రైతులను వెన్నుపోటు పొడవడానికి అమెరికా చేసిన ఒత్తిడులకు మోడీ సర్కార్ తలొగ్గింది. స్వల్ప దిగుమతి సుంకాలతో యుఎస్ సోయాబిన్, మొక్కజొన్న తదితర జన్యు మార్పిడి (జెనిటిక్ మాడిఫైడ్ (జిఎం)) విత్తనాలను భారత్‌లోకి అనుమతించడానికి కేంద్రం అంగీకరించింది. అదే విధంగా పాల ఉత్పత్తుల అమ్మకాలకు ట్రంప్ పెట్టిన షరతులకు కేంద్రం తలాడించిందని స్పష్టమైన రిపోర్టులు వస్తోన్నాయి. వీటికి సంబంధించి ఇరు దేశాల మధ్య నవంబర్ చివరి వారంలోనే కీలక ఒప్పందం జరగనుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి.

భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చివరి దశకు చేరుకుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ సెక్రటరీ రాజేష్ అగర్వాల్ సోమవారం వెల్లడించారు. నవంబర్ చివరి నాటికి ఈ తొలిదశ ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందన్నారు. " ఇరు దేశాల మధ్య నెలల తరబడి వర్చువల్ చర్చలు జరుగుతున్నాయి. ఈ ఒప్పందంలో రెండు భాగాలు ఉన్నాయి. వాటిలో కొన్ని దీర్ఘకాలం సమయం తీసుకోవచ్చు. మరొకటి టారిఫ్ సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించే మొదటి దశ చర్చలు. ఈ దశలో భారత్‌పై విధించిన 25 శాతం పరస్పర టారిఫ్‌లు, 25 శాతం చమురు టారిఫ్‌లు రెండింటిపై స్పష్టత వస్తాయి. పరస్పర సుంకాలు, అమెరికా మార్కెట్‌కు అవకాశాలకు సంబంధించిన ఆందోళనలను పరిష్కరించే మరో అంశం చర్చలో చివరి దశలో ఉంది." అని రాజేష్ అగర్వాల్ తెలిపారు.

"భారత్‌తో మాకు నాణ్యమైన, ముఖ్యమైన వాణిజ్య ఒప్పందం సాధ్యమవుతోంది. ఇది గతంలో ఉన్న ఒప్పందాల కంటే చాలా భిన్నంగా, మరింత బలమైనదిగా ఉంటుంది" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు, మూడు రోజుల క్రితం పేర్కొన్నారు. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య ఆర్థిక, భద్రతా సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా అమెరికా ఎగుమతులు, ముఖ్యమైన రంగాల్లో పెట్టుబడులకు కూడా దోహదపడనున్నాయని యుఎస్ వర్గాలు ప్రకటించాయి. ఈ పరిణామాలతో యుఎస్ డిమాండ్లకు భారత్ అంగీకరించిందని రిపోర్టులు వస్తోన్నాయి. సుంకాలు లేకుండా అమెరికా సోయాబీన్, మొక్కజొన్న, కొన్ని డైరీ ఉత్పత్తుల దిగుమతులకు మోడీ సర్కార్ అంగీకరించిందని స్పష్టమవుతోంది. ఇరు దేశాల మధ్య పరస్పర టారిఫ్ రేట్లను 12 శాతం -15 శాతం శాతం లేదా 15 శాతం-19 శాతం మధ్య ఒక శ్రేణిలో నిర్ణయించే పని చివరి దశలో ఉందని తెలుస్తోంది.

డొంక తిరుగుడు..!

మొక్కజొన్నలు ఎథనాల్ ఉత్పత్తికి ఉపయోగపడతాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ జన్యుమార్పిడి పంటలను క్రమంగా పశుగ్రాసంగా ఇతర ఉత్పత్తుల్లోకి తేవడానికి ఇది ఒక అత్యంత అనుకూలమైన అవకాశంగా మారనుంది. డైరీ ఉత్పత్తులపై కఠిన రక్షణలతో పరిమిత దిగుమతులకు అనుమతి ఇవ్వబడుతుందని ప్రభుత్వ వర్గాలు మిగతా 7లో

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనాకు మరణశిక్ష

- మాజీ హోం మంత్రికి కూడా
- ఢాకా అల్లర్ల కేసులో బంగ్లా ట్రిబ్యునల్ తీర్పు
- రాజకీయ కుట్రేనన్న హసీనా

ఢాకా : గతేడాది జులై, ఆగస్టుల మధ్య బంగ్లాదేశ్‌లో విద్యార్థుల నేతృత్వంలో జరిగిన తిరుగుబాటును పాశవికంగా అణచివేసిన కేసులో దోషిగా మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్‌మన్ కమల్‌లకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్-1 (ఐసిటి-1) సోమవారం మరణశిక్ష విధించింది. అదే సమయంలో అప్రూవర్‌గా మారిన మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ చౌదరి అబ్దుల్లా అల్ మమున్‌కు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో సాక్షిగా మారిన ఆయన తన ప్రమేయాన్ని అంగీకరిస్తూనే మాజీ ప్రధాని, హోం మంత్రిలకు వ్యతిరేకంగా ట్రిబ్యునల్ ఎదుట సాక్ష్యమిచ్చారు. సుదీర్ఘ విచారణ అనంతరం, జస్టిస్ మహ్మద్ గులామ్ ముర్తుజా మజుందార్ నేతృత్వంలోని త్రిసభ్య ట్రిబ్యునల్ సోమవారం 453 పేజీలతో కూడిన తీర్పును చదివింది. ఆ సమయంలో హసీనా, ఖాన్ అక్కడ లేరు. తీర్పును ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఆ సమయంలో ట్రిబ్యునల్ వెలుపల వివిధ రాజకీయ పార్టీలకు, సామాజిక సంస్థలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. షేక్ హసీనాను ఉరి తీయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కూడా గుమిగూడారు. తీర్పు నేపథ్యంలో భద్రతా యంత్రాంగం అప్రమత్తమైంది. కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించారు.

ముందుగా ఊహించిందే : షేక్ హసీనా

ఇదంతా రాజకీయ కుట్రతో, పక్షపాత ధోరణితో చేసిందేనని షేక్ హసీనా వ్యాఖ్యానించారు. "ఎన్నికే కాని, ప్రజాస్వామ్య తీర్పు లేని ప్రభుత్వం మిగతా 2లో

అమెరికాలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఏమిటి?

- ఆ సంస్థ నిధులపై పన్నులున్నాయా?
- తాజా వార్తా కథనాలపై కేంద్రానికి మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఇఎఎస్ శర్మ లేఖ

7

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అంతర్ జిల్లాల బదిలీలు

- 30లోపు ప్రక్రియ పూర్తి
- జిఒ 15 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఉద్యోగులకు (స్పౌజ్ కేటగిరి కింద) అంతర్ జిల్లాల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నలిచ్చింది. ఈ మేరకు సోమవారం ఆ శాఖ జిఒ ఎంఎస్ నెంబరు 15ను విడుదల చేసింది. బదిలీల ప్రక్రియ మొత్తం ఈ నెల 30లోపు ముగించాలని అందులో పేర్కొంది. క్లియర్ వేకెన్సీ ఉన్న సచివాలయాల్లో మాత్రమే బదిలీలకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జిఒలో స్పష్టం చేసింది. రిక్వెస్ట్ బదిలీలు మాత్రమే ఉంటాయని, బదిలీలు కావాలనుకునే ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్ పంపాలని, భార్యాభర్తలు ఇద్దరిలో ఏ ఒక్కరు ప్రైవేటు ఉద్యోగి అయినా స్పౌజ్ గ్రౌండ్ కిందకు రారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఖాళీలను ఆయా జిల్లాల అధికారులు స్పష్టంగా వెల్లడిస్తారని, డిసిప్లినరీ/ఎసిబి కేసులున్న వారికి బదిలీలు కోరుకునే అర్హత లేదని పేర్కొంది. ఉద్యోగులు తప్పనిసరిగా సంబంధిత అధికారి నుంచి నో డ్యూస్ సర్టిఫికెట్ తీసుకోవాలని, మెరిట్ ర్యాంకు ఆధారంగా సీనియారిటీ లిస్టులు తయారు చేయాలని జిఒలో తెలిపింది. ఇందుకు సంబంధించి మ్యారేజ్ సర్టిఫికెట్, స్పౌజ్ ఉద్యోగ ధ్రువీకరణతోపాటు ఎంప్లాయి ఐడి తప్పనిసరి అని పేర్కొంది. ఇందుకు సంబంధించి క్లియర్ వేకెన్సీ ఉన్నప్పుడు మాత్రమే ట్రాన్స్‌ఫర్ ఉంటుందని, వీరికి కొత్త జిల్లాల్లో చివరి ర్యాంకు కేటాయింపు ఉంటుందని తెలిపింది. ఇద్దరి ఉద్యోగుల మధ్య టై వచ్చిన సందర్భాల్లో సీనియారిటీ, పుట్టిన తేదీలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.

రైలులో క్యాష్ బ్యాగ్ దొంగల అరెస్టు

- రూ.84.50 లక్షలు రికవరీ

చోరీ వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డిఎస్‌పి జి.రత్నరాజు, చిత్రంలో స్వాధీనం చేసుకున్న నగదు, ఇద్దరు నిందితులు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ

రైలులో క్యాష్ బ్యాగ్‌ను చోరీ చేసిన ఘటనలో ఇద్దరిని అరెస్టు వారి చేసి వారి నుంచి నగదును రికవరీ చేశామని విజయవాడ రైల్వే డిఎస్‌పి జి.రత్నరాజు తెలిపారు. విజయవాడలోని రైల్వే ఎస్‌పి కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాకు ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఈ వివరాల ప్రకారం... ఈ నెల ఒకటిన రాయగడ ఎక్స్‌ప్రెస్‌లో రూ.87 లక్షలతో ఉన్న తన నగదు బ్యాగు చోరీకి గురైనట్లు గుంటూరుకు చెందిన బెజవాడ నాగరాజు అనే వ్యక్తి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ పాయిల్ట్రీ ఫామ్‌కు విశాఖ, విజయనగరంలో బ్రాంచులు ఉన్నాయి. వీటి నుంచి నాగరాజు డబ్బులు వసూలు చేసుకుని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో పక్కా సమాచారంతో గుంటూరు కార్యాలయంలో పనిచేసే బుదాల లలిత్ కుమార్ అనే వ్యక్తి తన సోదరుడు బుదాల అశోక్ కుమార్‌తో కలిసి ఆ డబ్బుని దొంగలించడానికి పథకం పన్నారు. గత నెల 30న విజయనగరం నుంచి గుంటూరుకు రాయగడ ఎక్స్‌ప్రెస్ సెకండ్ క్లాస్ ఎసి బోగి బి-1లో నాగరాజు ప్రయాణిస్తున్నట్లు తెలుసుకున్న లలిత్ కుమార్... అదే ట్రైన్లో తన సోదరుడు అశోక్ కుమార్‌ను పంపించి నాగరాజును ఫాలో అయ్యేలా చేశాడు. నవంబరు ఒకటో తేదీ తెల్లవారుజామున 3.10 గంటలకు రాయగడ ఎక్స్‌ప్రెస్ విజయవాడ రైల్వే స్టేషన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫారం మీదకు చేరుకున్న సమయంలో నాగరాజు గాఢ నిద్రలో ఉండగా ఆయన బెర్త్ వద్ద ఉన్న క్యాష్ బ్యాగ్‌ను అశోక్ కుమార్ దొంగిలించుకుపోయాడు. సిసి కెమెరాల ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించుకున్న రైల్వే పోలీసులు... కాల్ డేటా ఆధారంగా విచారణ చేపట్టారు. వివిధ వాహనాలు మారుతూ పొన్నూరు, చీరాల మీదుగా ఒంగోలుకు అశోక్‌కుమార్ చేరుకున్నట్లు గుర్తించారు. ఆ తర్వాత చెన్నై వెళ్లి అక్కడ స్థిరపడే క్రమంలో ఈ నెల 16న విజయవాడ రైల్వేస్టేషన్ పార్శిల్ ఆఫీస్‌కు వచ్చిన ఆయనను, లలిత్ కుమార్‌ను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. చోరీ సొత్తులో రూ.2.50 లక్షలు నిందితులు ఖర్చు చేశారు. మిగిలిన రూ.84.50 లక్షలను రైల్వే పోలీసులు వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేధించడంలో ఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ స్టేషన్ కమాండెంట్ పొన్ను స్వామి, జిఆర్‌పిఎస్ ఇన్‌స్పెక్టర్ జె.వి.రమణ, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ పతే అలీ బేగ్, సిఐబి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ కీలకంగా వ్యవహరించారని రైల్వే డిఎస్‌పి తెలిపారు.

అమెరికా దాడిలో ముగ్గురు మృతి

- వెనిజులా సముద్రతీరంలో ఓడపై బాంబు దాడి
- మదురోతో చర్చలకు సిద్ధమేనన్న ట్రంప్

కారకాస్ : అమెరికా దళాలు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునే సాకుతో వెనిజులా సముద్రతీరంలోని ఓడలపై దాడులు చేస్తూనే ఉన్నాయి. సెప్టెంబర్‌లో అమెరికా ఈ దాడులను ప్రారంభించింది. ఇప్పటి వరకూ 21 దాడులు చేసి 85 మందిని హతమార్చింది. తాజాగా తూర్పు పసిఫిక్ మహా సముద్రంలో మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్న ఓడపై దాడి చేశామని అమెరికా రక్షణ శాఖ ఆదివారం ప్రకటించింది. ఈ దాడిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. వెనిజులాలో కార్యకలాపాలకు అంటే ప్రభుత్వ మార్పుకు సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ)కి అనుమతిచ్చిన అనంతరం కరేబియన్ సముద్ర ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో అత్యంత అత్యాధునిక యుద్ధ నౌక 'యూఎస్ఎస్ గెరాల్డ్ ఆఫ్ ఫోర్డ్' వెనిజులా సమీపంలోని కరేబియన్ సముద్రానికి చేరుకుంది. ఈ నౌక జూన్ 23న వర్జీనియాలోని నార్త్‌ఫోల్స్ నౌకా కేంద్రం నుంచి బయలుదేరింది. కాగా నౌక మోహరింపు నేపథ్యంలో వెనిజులాపై ట్రంప్ ప్రభుత్వం ఏ క్షణంలో అయినా సైనిక చర్యకు ఆదేశాలిచ్చే ఆవకాశం ఉందని తెలుస్తుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిలువరించడానికే దాడులు చేపట్టామని ట్రంప్ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వెనిజులా అధ్యక్షులు నికొలస్ మదురోను పదవీచ్యుతుడిని చేసే కుట్రలో భాగంగానే ఈ కవ్వింపునకు దిగుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా వెనిజులాకు చెందిన కార్టెల్ డి లాస్ సోల్స్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థ (ఎఫ్‌టిఒ)గా వాషింగ్టన్ గుర్తిస్తుందని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఆదివారం తెలిపారు. వెనిజులా అధ్యక్షులు మదురో నేతృత్వంలో ఈ సంస్థ పనిచేస్తుందని, అమెరికాలోకి అక్రమంగా డ్రగ్స్‌ను ఎగుమతి చేస్తుందని ఆరోపించారు. అయితే మదురో ప్రభుత్వం ఈ వాదనలను కొట్టిపారేసింది. దాడుల్లో అమాయక మత్స్యకారులు మృతి చెందుతున్నారని తెలిపింది. తమ దేశంలో మాదకద్రవ్యాల సాగు లేదని , పూర్తిగా డ్రగ్స్ నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దాడులు ప్రారంభం నుండి చెబుతుంది. అయితే అమెరికా ఉద్దేశం వేరని, వెనిజులాలో సామంత రాజ్యం కోరుకుంటుందని తద్వారా దేశంలోని అపార చమురు నిక్షేపాలపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తుందని వెనిజులా ప్రభుత్వం విమర్శించింది. మరోవైపు మదురోతో చర్చలకు సిద్ధమేనని ట్రంప్ ఆదివారం తెలిపారు.

రేపు 'అన్నదాతా సుఖీభవ'

- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

అన్నదాతా సుఖీభవ పథకం కింద ఈ నెల 19న రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అదే తేదీన కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ పథకం కింద రూ.రెండు వేలు విడుదల చేయనుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5 వేలతో కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, జిల్లాల జెడిలతో సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ చేస్తారని, ఈ కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెండో విడతలో 46,62,904 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3077.77 కోట్లు జమ చేయనున్నట్టు తెలిపారు.

రూ.12,771 కోట్ల ట్రూ అప్‌పై నేడు విచారణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన రూ.12,771 కోట్ల ట్రూ అప్ భారంపై ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) బహిరంగ విచారణ నిర్వహించనుంది. కర్నూలులోని కమిషన్ కార్యాలయంలో మంగళవారం ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ పి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యాన ఉదయం 11 గంటల నుంచి ఈ కార్యక్రమం జరగనుంది. (2019-24) 4వ నియంత్రణ కాలంలో రూ.12,771 కోట్లు ఆదాయ లోటు వచ్చిందని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన ట్రూఅప్‌పై జులై 31న నియంత్రణ మండలి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. వీటిపై అభ్యంతరాలు, సలహాలు కమిషన్ స్వీకరించింది. అభ్యంతరాలు, సలహాలపై బుధవారం విచారణ జరగనుంది.

విత్తనాలపై పెత్తనాన్ని బహుళ జాతి కంపెనీలకు కట్టబెడతారా?

- విత్తన బిల్లుకు ఎఐకెఎస్ ఖండన

న్యూఢిల్లీ : ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ముసాయిదా విత్తన బిల్లు, 2025 ని రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూలమైనదిగా పేర్కొంటూ అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) తీవ్రంగా ఖండించింది. చిన్న రైతులకు విత్తనాలు అందుబాటులో లేకుండా చేయడం, భారతదేశ విత్తన సార్వభౌమాధికారాన్ని కేవలం కొద్దిమంది బహుళ జాతి కంపెనీలు, దేశీయ గుత్త కంపెనీలకు అప్పగించాలన్న విస్తృత రాజకీయ ప్రాజెక్టులో భాగమే ఈ విత్తన బిల్లు అని విమర్శించింది. ఈ మేరకు ఎఐకెఎస్ ఒక ప్రకటన విడుదల చేసింది.

దేశంలో వ్యవసాయ సంక్షోభం మరింత ముదరడంతో ఈ కార్పొరేట్ అనుకూల బిల్లును ఎన్‌డిఎ ప్రభుత్వం ముందుకు తీసుకువస్తోందని విమర్శించింది. వ్యవసాయంపై కార్పొరేట్ నియంత్రణ పెరుగుతున్న కొద్దీ వ్యవసాయ సంక్షోభం కూడా మరింత ఉధృతమవుతుందని, రైతు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని అనేక శాస్త్రీయ అధ్యయనాలు ఇప్పటికే పేర్కొన్నాయి. రైతాంగాన్ని మరింత ఉక్కిరి బిక్కిరి చేసి, దోపిడీ చేయడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన అంశాలన్నీ ఈ ముసాయిదా బిల్లులో వున్నాయి. విత్తన ధరలను దోపిడీ చేసే పద్ధతిలో నిర్ణయించేందుకు గుత్తాధిపత్యం నెరిపే కంపెనీలకు ఈ బిల్లు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తోంది. విత్తనాలకు సంబంధించిన ఏ కొత్త చట్టమైనా కూడా ఇప్పటికే అమల్లో వున్న ప్రగతిశీల చట్టబద్ధ రక్షణలకు అనుబంధమైనవిగా వుండాలి తప్ప వాటితో విభేదించేలా వుండకూడదని ఎఐకెఎస్ అభిప్రాయపడింది. ఈ పరిస్థితుల్లో ఈ జాతి వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక బిల్లును నిరసిస్తూ పెద్ద ఎత్తున సమైక్య పోరాటాన్ని నిర్వహించేందుకు అన్ని రైతాంగ, ఇతర ప్రజాస్వామిక శక్తులు కలిసి రావాలని ఎఐకెఎస్ పిలుపునిచ్చింది. భారత రైతాంగం మనుగడకు ఈ పోరాటం చాలా కీలకమని అఖిల భారత కిసాన్ సభ పేర్కొంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

సంతకాల చుట్టూ సమస్యలు!

• మరింతగా భూసేకరణ? • భారీగా నీటి అవసరాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అట్టహాసంగా నిర్వహించిన సిఐఐ పెట్టుబడుల సదస్సు విజయవంతం కావడం, అనుకున్న దానికన్నా ఎక్కువగా సంతకాలు జరగడంతో ప్రభుత్వ యంత్రాంగంలో ఉత్సాహం నింపింది. అయితే, ఈ సంతకాలతో పాటే తెరమీదకు వస్తున్న సమస్యలు అధికారయంత్రాంగంలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. సదస్సు ప్రారంభానికి ముందు 10 లక్షల కోట్ల రూపాయల మేర ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని భావించారు. అయితే, రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో 13.25 లక్షల కోట్ల రూపాయల మేర ఒప్పందాలు జరిగాయి. మొత్తం 613 సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. సదస్సు ముగింపు రోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా చెప్పినట్లు సంతకాలు జరగడం ఒక ఎత్తైతే వాటిని ఆచరణలోకి తీసుకురావడం మరో ఎత్తు! ఇప్పుడు అధికారయంత్రాంగం ఈ విషయంపైనే దృష్టి సారించింది. ఈ సంస్థలన్నింటికీ అవసరమైన భూమిని సమకూర్చడం సవాల్‌తో కూడుకున్న అంశమని అధికారులు భావిస్తున్నారు. పైగా ఒప్పందాలు చేసుకున్న సంస్థల్లో అత్యధిక భాగం విశాఖపట్నం చుట్టుపక్కలే పరిశ్రమలు పెడతామని ప్రతిపాదనలు సమర్పించినట్లు సమాచారం. ఇక్కడ అందుబాటులో ఉన్న భూమే తక్కువకాగా, ఇప్పటికే వివిధ ప్రాజెక్టుల కోసం చేపట్టిన భూ సేకరణలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా విశాఖ రీజియన్‌లోనే పెద్ద సంఖ్యలో ప్రతిపాదనలు

అందడంతో మళ్లీ భూసేకరణకు వెళ్లకతప్పదన్న అభిప్రాయం అధికారుల్లో వ్యక్తమవుతోంది. దీంతో ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న ప్రజలకు నచ్చచెప్పడం మరింత కష్టమవుతుందని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖను కేంద్రంగా చేసుకునే దేశ, విదేశాల్లో ప్రచారం చేయడం ఈ పరిస్థితికి కారణంగా భావిస్తున్నారు. ఇక పరిశ్రమలకు కావాల్సిన నీరు, విద్యుత్ కూడా చర్చకు తావిస్తోంది. రాష్ట్రంలో విద్యుదుత్పత్తిలో భారీగా పెరుగుదల లేకపోవడం కూడా సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒక్కో సంస్థకు అనుమతుల ఉత్తర్వులు జారీ చేసే సమయం ఇచ్చే మార్గదర్శకాల్లోనే వీటిపై స్పష్టత వస్తుందని ఒక సీనియర్ అధికారి చెప్పారు.

ఇదే సమయంలో గత పెట్టుబడుల సదస్సుల్లో జరిగిన ఒప్పందాలు, అందులో ఎన్ని గ్రౌండ్ అయ్యాయన్నదానిపైనా చర్చ జరుగుతోంది. అప్పట్లో 10 నుంచి 15 శాతం మాత్రమే గ్రౌండ్ అయినట్లు చెబుతూ ఇప్పుడు 20 నుంచి 25 శాతం వరకు గ్రౌండ్ అయినా విజయంగానే చూడాలని ఆయన అన్నారు. తాజాగా కుదిరిన ఒప్పందాలతో 16 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు వస్తాయని అంచనా వేశారు. ఇందులో అత్యధికంగాఇంధన శాఖలోనే ఎక్కువ పెట్టుబడులు రావడం విశేషం. తరువాత పరిశ్రమలశాఖ, మౌళికాభివృద్ధిశాఖ, ఐటి శాఖల్లో ఎక్కువ పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పర్యాటక శాఖలో 21 వేల కోట్లు మాత్రమే రావడం గమనార్హం. విద్యుత్ శాఖలో ప్రతి రెండు కోట్ల పెట్టుబడికి ఒక ఉద్యోగం లభిస్తుందని చెబుతుండగా, పర్యాటకశాఖలో ప్రతి కోటి రూపాయల పెట్టుబడికి ఐదు వరకు ఉద్యోగాలు వస్తాయని అంచనా వేశారు ఇలా ఉండగా గతంలో అనేక రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాల్లో అనేక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చారు. తాజా సిఐఐ సదస్సులో వీటిని కూడా చేర్చినట్లు చెబుతున్నారు.

బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు

- వైద్యులకు మంత్రి హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రోగులకు సేవలు అందించడంలో వైద్యులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు ప్రభుత్వాస్పత్రులు, వైద్యుల పనితీరుపై సచివాలయంలో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రుల్లో వైద్యులు ఉండడం లేదని తన దృష్టికి నిత్యం ఫిర్యాదులొస్తున్నాయని, ఇలాగైతే రోగులకు మెరుగైన వైద్య సేవలు ఎలా అందుతాయని ఆయన ప్రశ్నించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వైద్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వైద్యులు ప్రతి రోజూ విధుల నిర్వహణలో భాగంగా ఎంతమంది రోగులను ఓపి చూస్తున్నారో గమనించి నివేదికలు అందించాలని అన్నారు. స్ఫూర్తిగా నిలిచే వైద్యులు, ఇతర సిబ్బందిని నెలవారీగా గుర్తించి ప్రోత్సహించాలని చెప్పారు. బోధనాస్పత్రుల్లో పనిచేసే అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తికరంగా లేదన్నారు. ఈ సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబు, వైద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎమ్‌డి పిఎస్ గిరిశా, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సిఇవో దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

- ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టడంతో పాటు గిరిజన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి తెలిపారు. మహాత్మాగాంధీ (బందరు) రోడ్డులోని ఎస్‌టి కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయనతోపాటు కమిషన్ సభ్యులు జి సునీత, కె లక్ష్మి, కె మల్లేశ్వరరావు, కె సాయిరామ్, పి వెంకటప్ప బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ.. ఆదివాసీలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నట్లు వెల్లడించారు. అనంతరం జరిగిన అభినందన సభలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ జవహర్, శాసనసభ్యులు మిరియాల శిరీష, ఎస్‌టి కమిషన్ సెక్రటరీ చిన్న రాములు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాల్సిందే

- ఇపిఎఫ్ కార్యాలయాల వద్ద పెన్షనర్ల ధర్నా

ప్రజాశక్తి- యంత్రాంగం

ఇపిఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని, పెన్షన్‌కు డిఎ అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పెన్షనర్లు ఇపిఎఫ్ కార్యాలయాల వద్ద సోమవారం ధర్నా చేశారు. ఇపిఎఫ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విశాఖలోని పిఎఫ్ కార్యాలయం ఎదుట అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగ పరిశ్రమల విశ్రాంత ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకరరావు మాట్లాడుతూ మినిమం పెన్షన్ పెంచకుండా, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. మినిమం పెన్షన్ రూ.వెయ్యితో బతుకు వెళ్లదీయలేక ఆర్థిక, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని తెలిపారు. విజయవాడలోని జిల్లా పిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, కేంద్ర ప్రభుత్వ రంగాల రిటైర్డు ఉద్యోగులు, ఫోరమ్ ఫర్ సివిల్ పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు, ఇపిఎఫ్

విశాఖలో పిఎఫ్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పెన్షనర్లు

పెన్షనర్లయిన ఆర్‌టిసి, డెయిరీ, పత్రికా, గిరిజన కోఆపరేటివ్, ఆప్కో, ఎన్‌టిటిపిఎస్, ఇతర ప్రైవేటు రంగాల పెన్షనర్లు హాజరై కేంద్ర ప్రభుత్వ పెన్షన్ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ఎ.శాస్త్రి, కె.సత్తిరాజు, సిఐటియు నాయకులు ఎం.ఎన్.పాత్రుడు తదితరులు ప్రసంగించారు. అనంతరం పిఎఫ్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కర్నూలులో ధర్నాకు ఇపిఎఫ్ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.సుధాకరప్ప అధ్యక్షత వహించారు. ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు జె.దివాకర్, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు యాకోబ్, బి.మహేశ్వరరావు, సిఐటియు నగర నాయకులు సిహెచ్ సాయిబాబా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లను మానసిక క్షోభకు గురి చేస్తున్నాయన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఇపిఎఫ్ కార్యాలయం వద్ద, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గడియార స్తంభం సెంటర్‌లో ధర్నా చేశారు.

ఐ బొమ్మ బంద్

- నిందితుని హార్డ్‌డిస్క్‌లో 21 వేల సినిమాలు
- బెట్టింగ్ యాప్‌ల ద్వారా రూ. 21కోట్లు
- హైదరాబాద్ సిపి విసి సజ్జనార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పైరసీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఐ బొమ్మ ఎట్టకేలకు బంద్ అయింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐ బొమ్మ పైరసీ రాకెట్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు ఛేదించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టాన్ని కలిగించిన ఈ కేసులో ప్రధాన నిందుతుడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు కీలక విషయాలు రాబట్టారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సిసిసిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి, నాగార్జున, దిల్‌రాజు, నరేష్‌బాబు, పలువురు పోలీస్ అధికారులతో కలిసి హైదరాబాద్ సిపి విసి సజ్జనార్ వివరాలను వెల్లడించారు. ఎవరో సమాచారం ఇస్తే ఇమ్మడి రవిని అరెస్టు చేయలేదని, పోలీసులే కష్టపడి నిందితుడిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారని స్పష్టం చేశారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టిఎఫ్‌సిసి) యాంటీ-వీడియో పైరసీ సెల్‌నుంచి ఫిర్యాదు అందిందన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేయడంతో సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.

2010లో వెబ్‌సైట్ డెవలప్‌మెంట్‌లో ప్రత్యేకత సాధించిన రవి 'ఈఆర్ ఇన్ఫోటెక్' అనే పేరుతో వెబ్‌సర్వీసెస్ సంస్థను స్థాపించాడు. ఆన్‌లైన్ కంటెంట్ పెరగడం, ఓటిటీ ప్లాట్‌ఫామ్‌లపై ప్రజాదరణను గమనించాడు. ఆన్‌లైన్‌లో స్ట్రీమింగ్‌కు అధిక డిమాండ్‌ను చూసి ఉచితంగా నాణ్యత గల సినిమా వెబ్‌సైట్‌ను సృష్టించాడు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లతో చేతులు

సిపి సజ్జనార్‌ను అభినందిస్తున్న చిరంజీవి, నాగార్జున, దిల్ రాజు తదితరులు

కలిపాడు. కోవిడ్-19లో లాక్‌డౌన్ సమయంలో ప్రజలు ఇళ్లకు పరిమితంకావడంతో, థియేటర్లు మూతపడ్డాయి. కొత్త సినిమాలు చూడాలంటే అనేక ఓటిటి ప్లాట్‌ఫామ్స్‌కు సబ్‌స్క్రైబ్ చేయాల్సి వచ్చింది. అదే అదునుగా 2019లో ఐ బొమ్మ, 2022లో బప్పమ్ అనే రెండు వెబ్‌సైట్లను సృష్టించాడు. అందులో అనధికారింగా సినిమాలను అప్‌లోడ్ చేసేవాడు.

ఈ వెబ్‌సైట్‌లో కొత్తగా విడుదలైన థియేట్రికల్, ఓటిటి చిత్రాలను హెచ్‌డి నాణ్యతతో ఉంచేవాడు. నిందితుడు 56 వెబ్‌సైట్ల ద్వారా అక్రమంగా పైరసీ సినిమాలను ఫ్రీగా చూపిస్తూ దాదాపు 56 లక్షల మంది డేటాను తస్కరించాడు. ఆ డేటాను సైబర్ నేరస్తులకు విక్రయించాడు. పైరసీల ద్వారా రూ.21కోట్లు సంపాదించాడు. బిఎస్‌సి కంప్యూటర్ పూర్తిచేసిన రవి 2022కు ముందు ఓ ముస్లిం అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు 2022లో భారత పౌరసత్వాన్ని వదులుకున్న రవి.. అదే సంవత్సరం దాదాపు రూ.80 లక్షలు చెల్లించి కరేబియన్ పౌరసత్వాన్ని తీసుకున్నాడు. పోలీసులకు చిక్కకుండా నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్‌తోపాటు వివిధ దేశాల్లో భౌతిక సర్వర్లను ఏర్పాటు చేశాడు. 900కుపైగా వెబ్‌సైట్లను సృష్టించాడు. రవికి సహకరించిన నెల్లూరుకు చెందిన దుద్దెల శివాజీ, పుణెకు చెందిన సుసర్ల ప్రశాంత్‌ను సెప్టెంబర్ 24న పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అవసరమైతే ఇడి, సిబిఐ సహకారం తీసుకుంటామని సీపీ తెలిపారు. పైరసీని ప్రోత్సహించొద్దని సిపి కోరారు.

అవన్నీ ఏకపక్ష చర్యలు!

- కార్మిక చట్టాల అమలు నుంచి వైదొలగొద్దు
- కేంద్ర కార్మిక శాఖపై సిడబ్ల్యుఎఫ్ఐ ఆగ్రహం

న్యూఢిల్లీ : ఏకపక్షంగా డిజిటల్ లేబర్ చౌక్ పోర్టల్, లేబర్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, కొత్తగా ఆన్‌లైన్‌లై బిఓసిడబ్ల్యు సెస్ వసూలు పోర్టల్‌లను ఇటీవల కేంద్ర కార్మిక శాఖ ప్రారంభించడాన్ని భారత నిర్మాణ కార్మిక సమాఖ్య (సిడబ్ల్యుఎఫ్ఐ) తీవ్రంగా ఖండించింది. కార్మిక సంఘాలతో ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండానే వీటన్నింటినీ తీసుకురావడాన్ని నిరసించింది. కార్మిక మంత్రిత్వ శాఖను కేవలం ఉపాధిని సులభతరం చేసే సంస్థగా మార్చాలన్నదే వారి ప్రధాన ఉద్దేశ్యంగా వున్నట్లు కనిపిస్తోందని సిడబ్ల్యుఎఫ్ఐ విమర్శించింది. ఈ క్రమంలో కార్మిక చట్టాలను క్రమబద్ధంగా అమలు చేయాల్సిన నిర్దేశిత చారిత్రక పాత్రను విడనాడుతోందని విమర్శించింది. ఈ సాంకేతికపరమైన చొరవలు, చర్యలేవీ కూడా కార్మిక సాధికారత లేదా సంక్షేమం దిశగా తీసుకునే చర్యలు కావని కార్మిక సమాఖ్య పేర్కొంది. పైగా నిర్మాణ కార్మికుల చట్టబద్ధమైన హక్కులు, ప్రాతినిధ్య పాలనపై డేటా సేకరణ, నిఘాకు ప్రాధాన్యతనిచ్చేందుకు ఉద్దేశించిన ప్రమాదకరమైన చర్యలని సమాఖ్య విమర్శించింది. ఎంతగానో కష్టపడి సాధించుకున్న తమ చట్టబద్ధమైన హక్కులను కాలరాచే ఏ ప్రయత్నాన్నైనా తీవ్రంగా నిరసించాల్సిందిగా దేశవ్యాప్తంగా నిర్మాణ కార్మికులకు సిడబ్ల్యుఎఫ్ఐ పిలుపునిచ్చింది.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనాకు మరణశిక్ష

(మొదటిపేజీ తరువాయి)

మోసపూరి తంగా ఏర్పాటుచేసిన ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులివి" అని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తీర్పును ముందుగానే ఊహించానని, బంగ్లాదేశ్‌కు వెలుపల జరిగే తాజా విచారణకు హాజరు కావడానికి సిద్ధంగా వున్నానని చెప్పారు. షేక్ హసీనాను, అసదుజ్‌మన్ కమల్‌లను అప్పగించాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ సోమవారం కోరింది. ఖైదీల అప్పగింత ఒప్పందం కింద వెంటనే ఇందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరింది. షేక్ హసీనాకు సంబంధించి బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును గమనంలోకి తీసుకున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన చేసింది. బంగ్లాదేశ్‌లో శాంతి, ప్రజాస్వామ్యం, సుస్థిరతలతో సహా ప్రజల అత్యుత్తమ ప్రయోజనాలకు భారత ప్రభుత్వం కట్టుబడి వుందని ఆ ప్రకటన పేర్కొంది. ఇందుకోసం సంబంధిత పక్షాలతో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని తెలిపింది.

సదస్సులో ప్రసంగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వేదికపై వి.రాంభూపాల్ తదితరులు

శ్రమను గౌరవిస్తేనే అభివృద్ధి సాధ్యం

- బీహార్ ఎన్నికల్లో ప్రజా మద్దతుతో గెలవలేదు
- ప్రజా పోరాటాల మద్దతుతో సోషలిజం సాధ్యం : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కదిరి టౌన్

కార్మికుల, కర్షకుల శ్రమను గౌరవిస్తేనే అభివృద్ధి సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. 'అక్టోబర్ విప్లవం-విశిష్టత' అనే అంశంపై శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం సదస్సు నిర్వహించారు. దీనికి ఆయనతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, సీనియర్ నాయకులు జి.ఓబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కదిరిలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి కోనేరు వద్ద ఉన్న ఎస్‌కె ఫంక్షన్ హాలు వరకు సిపిఎం శ్రేణులు ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించాయి. ఎస్‌కె ఫంక్షన్ హాలులో నిర్వహించిన సదస్సులో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అసలైన అభివృద్ధికి కార్మికులు, కర్షకులు మూలమన్నారు. రష్యాలో దున్నేవానికే భూమి, పరిశ్రమలపై కార్మికులకు హక్కు, విద్య, వైద్యం, ఉద్యోగాల కల్పన, ఆహార భద్రతను అక్కడి సోషలిస్టు ప్రభుత్వం బాధ్యతగా అందించిందని వివరించారు. కమ్యూనిస్టులకు పాలన చేయడం రాదని ఎద్దేవా చేసిన పెట్టుబడిదారులు ముక్కున వేలేసుకునేలా అందరికీ ఉపాధి కల్పిస్తూ పాలన సాగించిందన్నారు. వామపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కేరళ దేశంలోనే అత్యంత పేదరికం లేని రాష్ట్రంగా ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయివేటు జపం చేస్తూ పాలన సాగిస్తున్నారని వివరించారు. అంబాని, అదానిల కోసం గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేశారని, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే విధంగా పాలన చేస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను నిర్వీర్యం చేసేలా చంద్రబాబు విధానాలు ఉన్నాయని తెలిపారు. బీహారులో ఎన్నికలకు ఒక్కరోజు ముందు మహిళలకు రూ.10 వేలు ఇచ్చారని, ఆ డబ్బుతోనే అక్కడి ఎన్నికల్లో ఎన్‌డిఎ గెలిచింది తప్ప, ప్రజల మద్దతుతో కాదన్నారు. న్యూయార్క్ నగరంలో మేయర్‌గా సోషలిస్ట్ భావాలున్న అభ్యర్థి గెలవడం సామ్రాజ్యవాదులకు చెప్పపెట్టని పేర్కొన్నారు. ప్రజాపోరాటాల ద్వారా ఎర్ర జెండా నీడలో పేదలు, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వి.రాంభూపాల్ మాట్లాడుతూ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగంలేని సమాజాన్ని సాధించడానికి, సోషలిజం స్థాపనకు ప్రతి ఒక్కరూ అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఆర్‌టిజిఎస్‌లో వివిధ శాఖల పనితీరుపై సమీక్షిస్తున్న విజయానంద్

వసతి గృహాల్లో వరుస ఘటనలపై సిఎస్ అసంతృప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంక్షేమ వసతి గృహాల్లో వరుస సంఘటనలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల వార్డెన్‌లు ఏం చేస్తున్నారంటూ అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్‌టిజిఎస్‌లో వివిధ శాఖల పనితీరుపై సమీక్షను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికల అస్వస్థతకు గురైన అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వరుస ఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వసతి గృహాల్లో పరిశుభ్రత, ఆహారం, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు చేసే పని ఇంకేముందన్నారు. వసతి గృహాల్లో ప్రతిరోజూ నీటిని ఎందుకు పరీక్ష చేయించడం లేదని ప్రశ్నించారు. ఇందుకు అవసరమైన సదుపాయాలన్నీ అందుబాటులో ఉన్నా వాటిని ఉపయోగించుకోవడం లేదన్నారు. వసతి గృహాల పనితీరు ఇదే విధంగా ఉంటే ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహాల పనితీరు మెరుగుపడాలని ఆదేశించారు. అలాగే ఆర్‌టిజిఎస్‌లో నిర్ణీత గడువులోపే డేటా లేక్ పనులు పూర్తి చేయడంపై సిఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల బహుళ ప్రయోజనాలు ఉంటాయని, శాఖల పనితీరు మరింత సులభతరం అవుతుందని చెప్పారు. ప్రభుత్వ శాఖలపై ప్రజల్లో సంతృప్తి శాతాన్ని ఆయన సమీక్షించారు. మొత్తంగా ప్రజల్లో సంతృప్తి శాతం బాగానే ఉన్నా, కొన్ని శాఖలు పనితీరు ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లాల్లో ఆయా శాఖలకు సంబంధించి ఏఏ అంశాల్లో సంతృప్తి శాతం తక్కువ ఉందో చూసి, దానికి గల కారణాలను విశ్లేషించాలన్నారు. ఈ సమావేశంలో ఐటి ఆర్‌టిజిఎస్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, సిఇఒ ప్రఖర్‌జైన్, డిప్యూటీ కార్యదర్శి మాలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో మాదక ద్రవ్యాల కొనుగోలు, అమ్మకం కేసుల్లో ఆరుగురు యువకులను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్‌పి తెలిపిన వివరాల మేరకు.. పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బుడంపాడు బైపాస్ వద్ద ఓపెన్ ఫ్లాట్స్‌లో గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేయగా గుంటూరుకు చెందిన ఆరుగురు యువకులు పట్టుబడ్డారు.

వారి వద్ద నుంచి ఎండిఎం మత్తు పదార్థాలు 17 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. అనిల్ కుమార్, చింతల శ్రావణచంద్ర ప్రసాద్ స్నేహితులు. వీరు. చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలన్న లక్ష్యంతో బెంగళూరు నుంచి మత్తు పదార్థాలు తీసుకువచ్చి గుంటూరులో విక్రయిస్తున్నారు. ఇద్దరు స్నేహితులూ బెంగళూరు వెళ్లి ఫరాజ్ ఖాన్ అనే వ్యక్తిని కలసి రూ. 34,500 పేటిఎం ద్వారా అతనికి చెల్లించి ఎండిఎం (మెత్) అనే మత్తు పదార్థం కొనుగోలు చేశారు. మరో ఇద్దరు స్నేహితులు షేక్ రోషన్, షేక్ నవీద్ సల్మాన్‌తో కలిసి తమ వద్ద ఉన్న మత్తు పదార్థాన్ని గురు మహారాజు, రితేష్ అనే వారికి ఇస్తుండగా సిఐ వెంకట ప్రసాద్ దాడి చేసి పట్టుకున్నారు. గంజాయి, మత్తు పదార్థాలతో పట్టుబడితే పిడి యాక్టు పెడతామని ఎస్‌పి తెలిపారు. గుంటూరు తూర్పు డిఎస్‌పి అబ్దుల్ అజీజ్, పాత గుంటూరు సిఐ వెంకట ప్రసాద్ గారిని, ఎస్ఐలు ఎన్‌సి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

గిరిజన బాలికను ఇద్దరు ట్రాప్ చేసి ఓ ఇంటిలో నిర్బంధించి, అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతి స్కావెంజర్స్ కాలనీకి చెందిన 12 ఏళ్ల గిరిజన బాలిక వారం రోజుల క్రితం కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు బాలిక ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీలేరుకు చెందిన ఇద్దరు, ఓ మహిళా ద్వారా బాలికను ట్రాప్ చేసి ఇంటి నుంచి రహస్యంగా తీసుకెళ్లారు. చంద్రగిరి సమీపంలోని శ్రీనివాస మంగాపురంలోని గాంధీపురంలో ఓ ఇంటిలో నిర్బంధించి, బాలికపై మూడు రోజుల పాటు అత్యాచారం చేశారు. వారి నుంచి ఎలాగోలా తప్పించుకొని ఇంటికి తిరిగి వచ్చిన బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి, విచారణ చేపట్టిన పోలీసులు నిందితులిద్దరినీ సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వారు మైనర్లు అని వెల్లడి కావడంతో, పోలీసుల ఆధ్వర్యంలో వయసు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

'ఉక్కు' కార్మికులపై సిఎం వ్యాఖ్యలు అభ్యంతరకరం

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు కార్మికులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యాఖ్యలను పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, ఉక్కు పరిశ్రమ కార్మికులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ జీతాలు ఇప్పించాలని, ప్రైవేటీకరణ లేదని ప్రధానితో బహిరంగ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. ఎంత ఉత్పత్తికి అంతే వేతనం అంటూ అధికారులు సర్క్యులర్ జారీ చేయడాన్ని షర్మిల తప్పుబట్టారు.

30 వేల మంది కార్మికులను 18 వేలకు కుదించారని, ఉక్కు ఉత్పత్తికి కావాల్సిన ముడి సరుకు తగ్గించారని, 45 రోజుల పాటు సరిపాడా నిల్వ ఉండాల్సిన ముడి సరుకును కేవలం 5 రోజులకు మించి నిల్వలు పెట్టడం లేదన్నారు. ఐరన్ ఓర్ అందక నెలకు వారం రోజులు ఉత్పత్తి ఆపుతున్నారని తెలిపారు. తప్పులన్నీ యాజమాన్యం దగ్గర పెట్టుకుని కార్మికులపై నిందలు మోపడం సరికాదన్నారు.

వ్యవసాయ భూముల్లో స్టీల్‌ప్లాంట్

- 'సూపర్ స్మెల్టర్స్'కు గుర్లలో వెయ్యి ఎకరాలు కేటాయింపు
- టౌన్ షిప్, రైల్వే కనెక్టివిటీకి మరో 150 ఎకరాలకు
- కనుమరుగు కానున్న బెల్లానపేట
- మరో నాలుగు గ్రామాల్లో భూములు కనుమరుగు

స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతో కనుమరుగు కానున్న బెల్లానపేట

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి /గుర్ల

పచ్చటి పొలాలు...మూడు పంటలు పండే సారవంతమైన భూములు...ఎటుచూసినా పల్లె వాతావరణం తొణికిసలాడుతోంది. పంటలు సాగు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్న అన్నదాత గుండెల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. విజయనగరం జిల్లా గుర్ల మండలంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (స్టీల్‌ప్లాంట్) ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఆ ప్రాంత ప్రజానీకంలో భయాందోళనలు మొదలయ్యాయి.

స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్‌కు విజయనగరం జిల్లా గుర్ల మండలంలో ఎపిఐఐసి ద్వారా 1085 ఎకరాలు కేటాయిస్తూ జిఒఎంఎస్ నంబర్ 221 ఈ నెల 14న విడుదల చేసింది. ఇదే జిఒ ప్రకారం టౌన్‌షిప్ కోసం మరో 97.04 ఎకరాలు, రైల్వే సైడింగ్ (కనెక్టవిటీ) కోసం 53.35 ఎకరాలను కూడా కేటాయించేందుకు అనుమతించారు. ఈ ప్లాంట్‌లో స్పాంజ్ ఐరెన్, ఫెర్రో మిశ్రమం, బిల్లెట్లు, పిగ్ ఐరెన్, సింటర్ తదితర ఉత్పత్తులు తయారు కానున్నాయి. ఇందుకోసం గుర్ల మండలం కెల్ల, ఇదే గ్రామ పంచాయతీ పరిధిలోని బెల్లానపేట, దమరసింగి, మన్యపురిపేట, ఎస్ఎస్ఆర్ పేట పరిధిలో వెయ్యి ఎకరాలు కేటాయించారు. ఇందులో 700 ఎకరాలు జిరాయితీ, 300 ఎకరాల డి-పట్టా ఉన్నట్టుగా సమాచారం. భూమి కేటాయింపు, యూనిట్ ప్లానింగ్‌ను బట్టి బెల్లానపేట పూర్తిగా కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్లాంట్‌లోని ఉద్యోగులు, అధికారుల కోసం 97.04 ఎకరాల్లో టౌన్‌షిప్, ప్లాంట్‌కు రహదారి కనెక్టవిటి కోసం విజయనగరం - పాలకొండ రహదారి నుంచి మూడు కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల కనెక్టవిటీ, రైల్వేలైను కనెక్టవిటీ కోసమూ ప్రణాళికలు రూపొందించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్లాంట్ డిపిఆర్ రిపోర్టులో పేర్కొన్నప్పటికీ, తాతతండ్రుల నుంచి వచ్చిన సారవంతమైన భూములు, ఇళ్లు వదులు కోవడానికి స్థానికులు సిద్ధపడతారా? సిద్ధపడినా అందుకు తగ్గట్టు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందా? అనేది తేలాల్సివుంది.

రూ.8,570.50 కోట్ల పెట్టుబడి

రూ.8,570.50కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ తన డిపిఆర్ నివేదికలో పేర్కొంది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రెండు దశల్లో దీని నిర్మాణం చేపట్టనున్నారు. తొలిదశలో రూ.5,748 కోట్ల పెట్టుబడితో ఒక ఎంటిపిఎ సామర్థ్యంతో ఏర్పాటు చేస్తారు. ఇందుకోసం 775 ఎకరాలను ఉపయోగిస్తారు. 750 ఉద్యోగాలను కల్పించనున్నారు. 2029 నాటికి ఈ తొలిదశ పనులు పూర్తచేయనున్నారు. రెండోదశలో మరో ఒక ఎంటిపిఎ సామర్థ్యం పెంచనున్నారు. ఇందుకోసం రూ.2,786 కోట్ల పెట్టుబడి కేటాయించనున్నారు. దీనివల్ల అదనంగా మరో 250 ఉద్యోగాలు కల్పించవచ్చని పేర్కొన్నారు. రెండోదశ 2032 నాటికి పూర్తవుతుంది.

కెల్ల గ్రామ పరిసర ప్రాంతంలో పచ్చని పంట భూములు

విద్యుత్ సుంకం మినహాయింపు-జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్‌కు అంగీకారం

ఈ కంపెనీకి పదేళ్లపాటు వంద శాతం విద్యుత్ సుంకాన్ని మినహాయించేందుకు, వంద శాతం నికర జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్‌కు ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవ ఖర్చు ఆధారంగా స్టాంప్ డ్యూటీ, భూ బదలాయింపు, బదిలీ సుంకాలు వంటి వాటిని కూడా మినహాయించడంతో పాటు పలు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. రోజుకు 1500 కిలోలీటరు చొప్పున నీటి సదుపాయం కల్పించడంతో పాటు తాగునీరు, అత్యవసర ప్రయోజనాల కోసం భూగర్భ జలాలను ఉపయోగించడానికి ప్రభుత్వం అంగీకరించింది. టౌన్ షిప్ నిర్మాణ దశలో సమీపంలోవున్న 33/132కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి, ఆ తరువాత గరివిడి విద్యుత్ సబ్ -స్టేషన్ నుంచి ప్లాంట్ బౌండరీ వరకు 220కెవి ఇన్‌కమింగ్ లైను ఏర్పాటు చేయనున్నారు.

బడి బయట ఎవరూ ఉండకూడదు

- సమగ్రశిక్ష డైరెక్టరు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చదువుకు దూరం కాకుండా ప్రతి బిడ్డ బడిలోనే ఉండాలని, బయట ఎవరూ ఉండకూడదని సమగ్రశిక్ష డైరెక్టరు బి శ్రీనివాసరావు ఆదేశించారు. పొట్టకూటి కోసం తల్లిదండ్రులు వలస వెళ్లినా స్థానిక పాఠశాలలు, సీజనల్ హాస్టల్ ద్వారా ఆ పిల్లలకు విద్యను అందించడానికి ప్రతి ఆల్టర్నేటివ్ స్కూలింగ్ కో-ఆర్డినేటర్ (ఎఎల్ఎస్‌సిఒ) చొరవ తీసుకోవాలని చెప్పారు. అన్ని జిల్లాల ఎఎల్ఎస్‌సిఒలతో సమగ్రశిక్ష కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చదువుకోవాల్సిన వయసు గల పిల్లలు కూలీ పనుల్లో, యాచక వృత్తిలో కనిపించకూడదని శ్రీనివాసరావు ఆదేశించారు. ఏ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది వలస కార్మికులు వస్తున్నారో ముందుగానే గుర్తించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస కూలీలకు సంబంధించి వారి భాషలోనే బోధించేలా స్థానిక భాషా ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించేలా ప్రణాళిక వేసుకోవాలని ఆదేశించారు. ఈ చిన్నారులకు కనీసం పునాది విద్య అందేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సమగ్రశిక్ష అదనపు డైరెక్టరు కె రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పీకరు.. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి : ఐద్వా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు తన స్థాయిని మరిచి చేసిన దిగజారుడు వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. విశాఖపట్నంలో పర్యాటకం అభివృద్ధి చెందాలంటే జూదం, మద్యం, పబ్ సంస్కృతి పెరగాలని, గోవా తరహా సంస్కృతి రావాలని ఒక బహిరంగ సభలో స్పీకరు చెప్పడం సిగ్గుచేటని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవప్రదమైన పదవిలో ఉంటూ సమాజంలో విచ్చలవిడి సంస్కృతిని ప్రోత్సహించేలా, యువతను తప్పుదారి పట్టించేలా వ్యాఖ్యానించడాన్ని ఐద్వా ఖండిస్తోందన్నారు. ఈ వ్యాఖ్యలు స్పీకరు పదవికే కళంకంగా పేర్కొన్నారు. బీచ్‌కు వచ్చే జంటలు మందు తాగాలనేదేనా మీరు కోరుకునే అభివృద్ధి అని ప్రశ్నించారు. ఇప్పటికే విశాఖతో సహా రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం షాపులు పెట్టి, బార్లకు లైసెన్స్‌లు ఇచ్చి మద్యాన్ని ఏరులై పారిస్తున్నట్లు తెలిపారు. ఇది సరిపోదన్నట్లుగా రాష్ట్రంలో పర్యాటకం పేరుతో విశృంఖలత్వాన్ని పెంచి పోషించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల రాష్ట్రంలో అనేక కుటుంబాలు అప్పులపాలవడం, మహిళల పట్ల అమానుషాలు-అత్యాచారాలు పెరగడం, యువత మద్యానికి బానిసలై తమ భవిష్యత్తు నాశనం చేసుకోవడం నిత్యం చూస్తూనే ఉన్నామని వెల్లడించారు. ప్రజలకు కావాల్సింది విద్య, వైద్యం, ఉపాధి తప్ప మద్యం, జూదం, క్లబ్బులు కాదన్నారు. అయ్యన్నపాత్రుడుకు గోవా సంస్కృతి నచ్చితే అక్కడికే వెళ్లి ఉండవచ్చని సూచించారు.

గ్రీన్ ఎనర్జీ ఎంతో ఉపయోగకరం

- కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల (పిఎస్‌పిల) మిగులు గ్రీన్ ఎనర్జీ నిల్వ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ నుండి నేరుగా ప్రత్యేక విమానంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన ఓర్వకల్లు మండలం పిన్నాపురంలోని గ్రీన్ కో ప్రాజెక్టు ప్రాంతానికి కేంద్ర మంత్రి చేరుకొని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. సౌరశక్తిలేని సమయాల్లో మిగులు గ్రీన్ పవర్‌ను నిల్వ చేయడం ద్వారా విద్యుత్ డిమాండ్‌ను అధిగమించవచ్చని తెలిపారు. ఇందులో పిఎస్‌పిలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. పిఎస్‌పి జలాశయాల నుండి బాష్పీకరణ నష్టాల సమస్య పరిష్కారానికి తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను అమలు చేయాలని సూచించారు. సకాలంలో స్థల కేటాయింపు, నీటి కేటాయింపు, వేగవంతమైన అనుమతుల ద్వారా పిఎస్‌పి అభివృద్ధిని సులభతరం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. పిఎస్‌పిల నుండి నిల్వ సామర్థ్యం, నిల్వ చేసిన శక్తిని సేకరించడానికి టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్ మార్గదర్శకాలను కేంద్రం జారీ చేసిందన్నారు. అంతేకాకుండా ఆఫ్-స్ట్రీమ్, క్లోజ్డ్-లూప్ సమ్మతి అవసరం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మినహాయించినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యెస్సో నాయక్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్‌లో పిన్నాపురం పిఎస్‌పిలో 1,680 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంతో ఎనిమిది యూనిట్లు ప్రారంభమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులు, విద్యుత్ మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యుత్ అథారిటీ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

నాకూ ప్రాణహాని ఉంది

- పరకామణి రిట్ పిటిషనర్, జర్నలిస్ట్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

అలిపిరి సిఐ రాంకిషోర్‌కు విజ్ఞాపనపత్రం ఇస్తున్న రిట్ పిటిషనర్ శ్రీనివాసులు

'నాకూ ప్రాణహాని ఉంది... రక్షణ కల్పించండి' అంటూ పరకామణి రిట్ పిటిషనర్, జర్నలిస్టు మాచర్ల శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు ఆదివారం అలిపిరి సిఐ రాంకిషోర్‌కు రాతపూర్వకంగా విన్నవించారు. పరకామణి కేసు లోక్ అదాలత్‌లో కొట్టివేసిన విషయం విదితమే. అయితే ఈ కేసు లోక్ అదాలత్‌లో కొట్టేయడం సరికాదని, మరింత విచారణ జరిపితే దోషులు బయట పడతారని, శ్రీవారికి యాత్రికులు విరాళంగా ఇచ్చిన కానుకలను కాపాడాలని మాచర్ల శ్రీనివాసులు ఈ ఏడాది ఫిబ్రవరి 20న హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు పరకామణి కేసు తిరగదోడి పూర్తిస్థాయిలో విచారణ జరిపి అవినీతిని వెలికితీయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ప్రభుత్వం సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ఐదు నెలలుగా విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మాజీ ఎవిఎస్ఒ సతీష్‌కుమార్ అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ ఘటనతో పరకామణిలో రిట్ పిటిషన్ వేసిన తనకు ప్రాణహాని ఉందని జర్నలిస్టు శ్రీనివాసులు అలిపిరి పోలీసు స్టేషన్‌లో విజ్ఞాపన పత్రం ఇచ్చారు.

శ్రీవారికి యాత్రికులు వేసే కానుకలు భద్రంగా ఉండాలని, పరకామణిలో దేవుడి సొత్తుకు అన్యాయం జరిగిందని, ఈ కారణంగానే తాను రిట్ పిటిషన్ వేశానని జర్నలిస్టు శ్రీనివాసులు తెలిపారు. ఫిబ్రవరిలో పిటిషన్ వేస్తే దాదాపు ఎనిమిది నెలల పాటు నంబరింగ్ రాలేదన్నారు. దాన్ని సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారని, గట్టిగా పోరాడి నంబరింగ్ తెప్పించుకోవడంతో సిఐడి విచారణ జరుగుతోందని తెలిపారు. రిట్ పిటిషన్ విత్‌డ్రా చేసుకోవాలని గుర్తు తెలియని వ్యక్తులు హెచ్చరించారన్నారు. ప్రాణం పోయినా పర్వాలేదు శ్రీవారి సొత్తు కాపాడాలని ముందుకెళుతున్నానని, తనపై సివిల్ కేసు, మత ప్రచారం కేసులు నమోదయ్యాయని, ఇప్పటికీ కోర్టు చుట్టూ తిరుగుతున్నానని పేర్కొన్నారు. తన కొడుకు నిశ్చితార్థం ఈ నెల 16వ జరగాల్సి ఉండగా ఈ గొడవల కారణంగా దాన్ని రద్దు చేసుకున్నామని తెలిపారు. తనకు భద్రత కల్పించాలని కోరారు.

దొరికిపోతారనే భయంతోనే సతీష్ హత్య

- మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిటిడిలోని పరకామణి కేసులో దొంగలు దొరికిపోతారనే భయంతోనే విజిలెన్స్ అధికారి సతీష్‌కుమార్‌ను అంతమొందించారని సమాచార, ప్రజా సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి విమర్శించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నిందితుడిపై సాక్ష్యం చెప్పడానికి, విచారణకు సహకరించడానికి వస్తున్న క్రమంలో సతీష్ దారుణంగా మరణించడంపై తీవ్ర అనుమానాలున్నాయని తెలిపారు. గతంలో వివేకానందరెడ్డి కేసులో జరిగినట్లు ఈ మరణాన్ని కూడా గుండెపోటు, ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. సతీష్ సోదరుడు ఇది హత్యే అని ప్రకటన ఇచ్చినా వైసిపి నేత భూమన కరుణాకర్ రెడ్డి పోలీసుల కంటే ముందే ఆత్మహత్య అని ప్రకటించడంపై అనుమానం వ్యక్తం చేశారు.

వైసిపి నాయకులకు మింగుడు పడని పెట్టుబడులు : అనురాధ

విశాఖ సిఐఐ సమ్మిట్ దిగ్విజయంగా సాగి, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో వైసిపి నాయకులకు మింగుడు పడటం లేదని ఎమ్మెల్సీ పి అనురాధ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో నెలలో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. దాదాపు 16 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం సమ్మిట్ నిర్వహించిందన్నారు. పరిశ్రమలకు కావాల్సిన అన్ని వసతులను కల్పించడంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.

వైసిపి కార్యాలయంపై దాడి హేయం

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హిందూపురం వైసిపి కార్యాలయంపై దాడి హేయమని, అప్రజాస్వామిక విధానాలతో టిడిపి భూస్థాపితం కావడం తథ్యమని వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి కార్యాలయాన్ని ధ్వంసం చేస్తున్నా పోలీసులు చోద్యం చూస్తూ ఉన్నారని అన్నారు. పైగా వైసిపి కార్యకర్తలపైనే అట్రాసిటీ కేసులు పెట్టారని తెలిపారు. హిందూపురం ఘటనకు ఎమ్మెల్యే బాలకృష్ణదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

వైసిపి నాయకులపై నిందలు

వైసిపి నాయకులపై నిందలు మోపి అక్రమంగా అరెస్టు చేస్తూ.. డైవర్షన్ కూటమి నాయకులు రాజకీయాలు చేస్తున్నారని విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు.

పరకామణి చోరీ కేసులో విచారణకు హాజరవుతున్న టిటిడి మాజీ ఎవిఎస్ఒ సతీష్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మరణిస్తే దానిపై ప్రాథమిక దర్యాప్తు పూర్తవకుండానే వైసిపిని నిందిస్తూ ప్రచారం చేశారని విమర్శించారు. ఏ ఆధారాలతో ప్రచారం చేశారని ప్రశ్నించారు.

ఆత్మహత్యకు ప్రయత్నించిన నందిని

దారి సమస్య తీర్చరా...?

- కలెక్టరేట్ ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

వ్యవసాయ భూమి వద్దకు వెళ్లేందుకు దారి సమస్య పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పరిష్కారం కాకపోవడంతోకలెక్టరేట్ ఎదుట పురుగుల మందుతాగి ఓ మహిళ ఆత్మహత్యకు యత్నించిన సంఘటన సోమవారం చేసుకుంది. చిత్తూరు జిల్లా వికోట మండలం మిట్టూరు చెందిన నందిని, భర్త సుబ్రమణ్యం, వారి ఇద్దరు పిల్లలతో సహా కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక భవనం ముందు నందిని వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి ఆత్మహత్య చేసుకొనేందుకు ప్రయత్నించారు. గుర్తించిన ఆమె బంధువులు పెద్దగా కేకలు వేయడంతో సమీపంలోని పోలీసులు నందిని హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తమకున్న ఎకరం పొలానికి దారి సమస్యల పరిష్కరించాలని ఎనిమిది సార్లు జిల్లా కలెక్టర్‌కు వచ్చి ఫిర్యాదు చేశామని, స్థానిక తహశీల్దార్ దృష్టికి పలుమార్లు తీసుకుపోయినా పట్టించుకోకపోవడంతో తన కుమార్తె నందిని విసిగిపోయి ఆత్మహత్య చేసుకొనేందుకు ప్రయత్నించారని బాధితురాలి తల్లి తెలిపారు. చికిత్స అందిన వైద్యులు నందిని పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

విజయనగరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు ప్రాంతాల ప్రజలు

భూములిచ్చేది లేదు

- కలెక్టరేట్ వద్ద పలు గ్రామాల ప్రజల ధర్నా

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

విజయనగరం జిల్లా గుర్ల మండలంలో నిర్మించతలపెట్టిన ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్‌కు భూములిచ్చేది లేదంటూ బెల్లానపేట, దమరసింగి, కెల్ల, వల్లాపురం, మాన్యపురిపేట గ్రామస్తులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లో వందలాది సన్న, చిన్న, పేద, మధ్య తరగతి రైతులు, వృత్తిదారులు, దళితులు, వ్యవసాయ కార్మికులను ఈ పిడుగులాంటి వార్త భయభ్రాంతులకు గురిచేస్తోందని తెలిపారు. చుట్టూ ఉన్న కొండ ఆధారంగా పశువులు, గొర్రెలు, మేకలు పెంపకంతో వృత్తిదారులు జీవనం సాగిస్తున్నారన్నారు. భూములు తీసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయంతో తమ జీవితాలు చెల్లాచెదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేందుకు అంగీకరించబోమని తేల్చి చెప్పారు. ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ, గ్రామస్తులు ఎం.రామకృష్ణంరాజు, ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు ముంపు నుంచి పంట భూములను కాపాడాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప జిల్లా, పోరుమామిళ్ల చెరువు నీటి కారణంగా ముంపునకు గురవుతున్న 10 గ్రామాలకు సంబంధించిన పంటల భూములను ముంపు నుంచి కాపాడాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి సోమవారం లేఖ రాశారు. పంట భూములను కాపాడటం సాధ్యం కాని పక్షంలో 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి భూమిని సేకరించి రైతులను ఆదుకోవాలని లేఖలో కోరారు. ఈ ఏడాది తెలుగు గంగ నీటి కారణంగా మునిగిపోయిన పంటలకు తక్షణ సహాయంగా ఎకరాకు రూ.40 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల చెరువు కింద పోరుమామిళ్ల మండలంలోని టేకూరు, టేకూరుపేట, తిరంగలాపురం, సూరు సిద్దిపల్లె, దాసరి పల్లె, తిమ్మారెడ్డి పల్లె, కవలకుంట్ల, తోకలపల్లె, ఎర్రసాల, కొర్రపాటి పల్లె తదితర 10 గ్రామాలకు సంబంధించిన సుమారు 1,200 ఎకరాల పంట భూములు బ్రహ్మ సాగర్ జలాశయం నుంచి వచ్చిన నీటితో గత నెల చివరి వారంలో ముంపునకు గురైనట్లు చెప్పారు. ఈ ముంపు కారణంగా వరి, మొక్కజొన్న, సజ్జ, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు పంట కోసం పెట్టిన పెట్టుబడి మొత్తం కోల్పోయారని తెలిపారు. సామర్థ్యానికి మించి చెరువులో నీటిని నిల్వ చేయడం వల్ల 1,200 ఎకరాల పట్టా భూములు నీట మునిగాయన్నారు. వందలాది మంది సన్నా, చిన్నకారు రైతులు పంటలను కోల్పోయారన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పత్తి కొనుగోళ్లలో మోసాలను అరికట్టాలని కోరింది. నంద్యాల, కర్నూలు, శ్రీ సత్యసాయి, అనంతపురం, విజయనగరం, కడప తదితర జిల్లాల్లో ఈ ఏడాది ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగిందని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2,400 అమలు కావడం లేదన్నారు. ప్రైవేటు వ్యాపారులు క్వింటాకు రూ.1,600 నుంచి రూ.1,700 వరకు మాత్రమే ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఇ-క్రాప్, సిసిఆర్ కార్డులతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని, మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను, కౌలు రైతులను కాపాడాలని కోరారు. కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచడంతోపాటు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, తుపాను నేపథ్యంలో 20 శాతం వరకూ తేమ నిబంధనను సడలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లి, పొగాకు పంటల రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నగదు తక్షణమే జమ చేయాలని, ఉల్లి రైతులకు సాయంలో భాగంగా ఎకరాకు రూ.20 వేలు తక్షణమే రైతుల ఖాతాల్లో వేయాలని కోరారు. మద్దతు ధరకు పప్పు శనగ పంటలను కొనుగోలు చేయాలన్నారు.

కల్తీ నెయ్యి కేసులో వైవి సుబ్బారెడ్డి పిఎ విచారణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కల్తీ నెయ్యి కేసులో టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ అప్పన్నను తిరుపతిలో సిట్ కార్యాలయంలో అధికారులు విచారించారు. ఈ కేసులో ఆయన 'ఎ24'గా ఉన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వాడిన కేసులో అక్టోబర్ చివరి వారంలో అప్పన్నను అరెస్టు చేసి నెల్లూరు జైలుకు తరలించారు. నెల్లూరు ఎసిబి కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఐదు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతించింది. ఈ నేపథ్యంలో సోమవారం మూడు గంటలపాటు అప్పన్నను సిబిఐ విచారించింది. ఈ నెల 20వ తేదీన టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని ఆయన ఇంట్లోనే హైదరాబాద్‌లో సిట్ విచారించనున్నట్లు సమాచారం.

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం

బహిరంగ ప్రకటన

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారిచే భారత రాజపత్ర విశేష పత్రం ఇష్యూ నెం. భాగం-II, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (ii), తేది 14.11.2025, ప్రచురించబడిన గెజిట్ నోటిఫికేషన్ నెం. 5191(E) కు వర్తింపుతో కి.మీ 585.820 నుండి కి.మీ 641.000 (మైదుకూర్ నుండి దోర్నాల టి సెక్షన్) కొరకు రోడ్డు 57.585 కిమీ రెండు లైన్ల పేవ్‌డ్ షోల్డర్స్ యొక్క NH-67 పొడవు వినియోగదారు రుసుము w.e.f. 19.11.2025 నుండి మార్చబడినది. బసాపూరం టోల్ ప్లాజా (కి.మీ 605.300) వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.

వాహన శ్రేణి	ఒక వైపు ప్రయాణానికి రుసుము (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుము (రూ)	నెలలో 50 సార్లు ఒకవైపు ప్రయాణానికి నెలవారి పాస్ రుసుము (రూ)	ప్లాజా జిల్లాలోని నమోదైన వాణిజ్య వాహనాలకు ఒకవైపు ప్రయాణానికి రుసుము (రూ)
కారు, జీపు, వ్యాన్ లేదా లైట్ మోటార్ వాహనం	90	135	3020	45
లైట్ కమర్షియల్ వెహికల్, లైట్ గూడ్స్ వెహికల్ లేదా మినీబస్	145	220	4880	75
బస్సు లేదా ట్రక్కు (రెండు యాక్సిల్స్)	305	460	10220	155
త్రీ యాక్సిల్స్ కమర్షియల్ వెహికల్స్	335	500	11150	165
హెవీ కన్‌స్ట్రక్షన్ మెషినరీ (HCM) లేదా ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంట్ (EME) లేదా మల్టీ యాక్సిల్ వెహికల్ (MAV) (నాలుగు నుండి ఆరు యాక్సిల్స్)	480	720	16025	240
ఓవర్‌సైజ్డ్ వెహికల్స్ (ఏడు లేదా ఎక్కువ యాక్సిల్స్)	585	880	19510	295

2025-26 సంవత్సరానికి స్థానిక వాణిజ్యేతర వాహనములకు నెలసరి పాస్ రేటు **రూ.340/-** వంతున పై మూడు ప్లాజాలకు వర్తించును. టోల్ ప్లాజాల వద్ద బకాయి ఉన్న, చెల్లించదగిన రుసుం దిగువ విధంగా విధించబడి, వసూలు చేయబడును.

టోల్ ప్లాజా ప్రదేశం (చైనేజ్)	దిగువ పొడవుకు చెల్లించాల్సిన రుసుం (కి.మీ.లు)
కి.మీ.605.300 బసాపూరం వద్ద	కి.మీ.585.820 నుండి కి.మీ. 641.000 - 57.585 కి.మీ.

జాతీయ రహదారి విభాగంలో (పలు ప్రయాణాలు) అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక మార్గం ప్రయాణానికి ఫీజు ఒకటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై లేదా అంతకంటే ఎక్కువ	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

మెకానికల్ వాహనాలు దాని వర్గానికి పేర్కొన్న అనుమతించదగిన లోడ్ కంటే ఎక్కువ లోడ్ చేయబడితే, జాతీయ రహదారిపై ఓవర్‌లోడ్ చేయబడిన వాహనం ప్రవేశించడానికి రుసుము వసూలు చేసే ఏజెన్సీకి రుసుము చెల్లించవలసి ఉంటుంది, ఇది సెక్షన్ 10లోని సబ్ సెక్షన్ 1Aలో పేర్కొన్న రుసుముతో సమానంగా ఉంటుంది. పేర్కొన్న నియమాలు, మరియు అటువంటి యాంత్రిక వాహనం నుండి అదనపు లోడ్ తొలగించబడినట్లయితే తప్ప, హైవే విభాగాని ఉపయోగించుకునే హక్కు ఉండదు.

ప్రాజెక్ట్ డైరెక్టర్, పిఐయు- కడప
డోర్ నెం. 1/441/16, లక్ష్మీ టవర్స్ ప్రక్కన, మారుతి నగర్,
కడప - 516001, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
ఇ-మెయిల్ : kadapanhai@gmail.com

Building a Nation, Not Just Roads

సంపాదకీయం

హడావిడి

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించేందుకు విశాఖపట్నంలో శుక్ర, శని వారాల్లో భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) నిర్వహించిన భాగస్వామ్య సదస్సుకు అసాధారణ హైప్ కనిపించింది. ఈ అట్టహాసానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన స్పాన్సర్లుగా వ్యవహరించాయి. 'దోహా'ను తమ సమ్మిట్ మించిపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నవంబర్‌లో ఇటువంటి సదస్సు నిర్వహిస్తామన్నారు. రెండు రోజుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం 613 ఒప్పందాలు చేసుకోగా, 16.31 లక్షల ఉద్యోగాలొస్తాయని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు. సమ్మిట్‌కు దాదాపు ఐదు వేల మంది ప్రతినిధులు హాజరుకాగా, 45 దేశాలకు చెందిన 640 మంది విదేశీయులని వెల్లడించారు. తమ లక్ష్యం 50 లక్షల కోట్ల పెట్టుబడులుకాగా ఇప్పటికే 20 లక్షల కోట్లు తెచ్చామన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పోటీ పడుతున్నారని, ఇదంతా తన ఘనతేనని సిఎం స్వీయ కితాబులిచ్చుకున్నారు. మధ్యలో కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పొగడ్తలు, మోడీని పరవశింపజేసే కీర్తనలు, గత వైసిపి విధ్వంసంపై విమర్శలు సరేసరి. భాగస్వామ్య సదస్సుపై ప్రచారాన్ని కొన్ని మాసాల ముందు నుంచే ప్రభుత్వం ఆరంభించింది. రన్నప్‌గా మంత్రి నారా లోకేష్ ఢిల్లీ, ఇతర ప్రదేశాల్లో స్పెషల్ మీటింగ్‌లు పెట్టి అన్ని విధాలుగా సిద్ధం చేశారు.

విభజిత ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ఎంతో వెనకబాటులో ఉందన్నది వాస్తవం. ఉద్యోగ, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలు, విదేశాలకు మన యువత గత్యంతరంలేక పోతున్న వలస బాట కఠోర సత్యం. ఇటువంటి రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తామంటే ఎవ్వరూ వద్దనరు. రెండు చేతులా ఆహ్వానిస్తారు. కాగా భాగస్వామ్య సదస్సులు నిర్వహించిన ప్రతిసారీ అన్ని లక్షల కోట్ల పెట్టుబడులు, ఇన్ని లక్షల ఉద్యోగాలని చెప్పడమే తప్ప ఆచరణలో అది ఎక్కడా కనిపించడం లేదు. చంద్రబాబునే తీసుకుంటే, తన హయాంలో ఏడు సమ్మిట్లు నిర్వహించానంటున్నారు. ఆయా సందర్భాల్లోనూ లక్షల కోట్ల పెట్టుబడులు, వేలు లక్షల ఉద్యోగాలని చెప్పారు. వైసిపి హయాంలోనూ ఇలాంటి హడావిడే కొనసాగింది. టిడిపి, వైసిపి ప్రచారం చేసుకున్నట్లు ఇబ్బడిముబ్బడిగా రాష్ట్రానికి పెట్టుబడులొచ్చి ఉంటే ఇప్పటికీ మన యువత హైదరాబాద్, చెన్నయ్, బెంగళూర్, ముంబయి కేసి ఎందుకు పరుగులు పెడుతున్నట్టు? రోజువారీ ఆయా నగరాలకు వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఉద్యోగార్థులతో కిటకిటలాడటం దేనికి సంకేతం? ట్రంప్ వీసాలపై ఆంక్షలు విధించగానే మన పల్లెల్లో అలజడి దేనికి? ఈ పచ్చి నిజాలను కావాలనే ప్రభుత్వాలు దాచేస్తున్నట్లు అర్థమవుతోంది.

ఎన్నికల్లో టిడిపి కూటమి ఇచ్చిన హామీ 20 లక్షల ఉద్యోగాల కల్పన. సమ్మిట్‌తో ఏడాదిన్నర లోపే ఆ హామీ నెరవేర్చామన్నట్లు మాట్లాడుతున్నారు సర్కారీ పెద్దలు. మెగా డిఎస్‌సి సహా 4.30 లక్షల ఉద్యోగాలిచ్చేశామని ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ప్రకటించింది. మెగా డిఎస్‌సిలో 15 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు తప్ప మిగతావి కాకి లెక్కలేనని వివరాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. సర్కార్ ప్రకటనలోనే జాబ్‌మేళాలలో 82 వేల ఉద్యోగాలిచ్చామనడం యువతను తప్పుదారి పట్టించడమే. ఎంఒయులు చేసుకున్నంత మాత్రాన పెట్టుబడులు వచ్చేసినట్లు కాదని స్వయాన ముఖ్యమంత్రే సెలవిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే ప్రత్యేక హోదా ఒక ఇరుసుగా పని చేస్తుంది. కానీ ఆ ఊసే ఎత్తకుండా లక్షలాది కోట్ల ఇన్వెస్టుమెంట్లు ఎలా సాధిస్తారో 'డబుల్ ఇంజిన్' సర్కార్ పాలకులే చెప్పాలి. సమ్మిట్ సందర్భంగా కార్మికుల గురించి సిఎం స్థాయి వ్యక్తి తూలనాడటం ద్వారా కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి వెల్లడవుతుంది. విశాఖ ఉక్కు పరిరక్షణకు అవిశ్రాంతం పోరాడుతున్న కార్మికులను పని దొంగలుగా, ఫ్యాక్టరీ నష్టాలకు కారకులుగా పేర్కొనడం, పి.డి. యాక్ట్ ప్రయోగిస్తామని బెదిరించడం తగని వ్యవహారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే వైజాగ్ స్టీల్‌కు ప్రతిబంధకం. ఎ.పి.లో ఉన్న ఒకే ఒక్క ప్రభుత్వరంగ భారీ పరిశ్రమ విశాఖ స్టీల్. విశాఖ నగరం సమ్మిట్లు నిర్వహించే స్థాయికి అభివృద్ధి చెందిందంటే విశాఖ స్టీలే ప్రధాన కారణం. అటువంటి ప్రతిష్ఠాత్మక కర్మాగారాన్ని పలచన చేసి కార్మికులను నిందించి భారీ పెట్టుబడులు తెస్తామనడం ఆచరణాత్మకం అనిపించుకోదు.

మహనీయుల మాట



చరిత్రే నిజమైన ఉపాధ్యాయుడు. కార్మిక వర్గానికి విప్లవమే అత్యుత్తమ పాఠశాల.

- రోజా లగ్జెంబర్గ్, మార్క్సిస్టు సిద్ధాంతకర్త.

Rosa Luxemburg

కార్మిక విధానాల పేరుతో ఉత్తుత్తి వాగ్దానాలు, తీవ్ర దోపిడీ

విశ్లేషణ

నిర్దిష్ట నిధుల కేటాయింపు, సంస్థాగతమైన రక్షణలు లేకుండా సార్వత్రిక సామాజిక భద్రత వంటి వాగ్దానాలు వాటి బరువుకు అవే కూలిపోతాయి. బానిస చాకిరీ చేసే అసంఘటిత రంగంలోని కోట్లాది మందికి అందాల్సినవి డిజిటల్ డాష్ బోర్డుల వంటి శుష్క వాగ్దానాలు కాదు. భారతీయ పేద కార్మికుల గౌరవాన్ని నిలబెట్టి, హక్కులను ఇవ్వడం ద్వారా మాత్రమే సాధ్యం. 2025-47 ప్రయాణానికి సరైన చోదక శక్తులు అవసరం. హక్కులు సరిగా అమలౌతున్నాయో లేదోనని పరిశీలించే జవాబుదారీతనం వుండాలి. త్రైపాక్షిక యంత్రాంగం, కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు లేని వారు మినహాయించబడకుండా సరైన పారదర్శక యంత్రాంగం ఉండాలి. ఇవన్నీ లేకుండా కోట్లాది కష్టజీవులకు ఏదో ఒరగబెడతాననడం బూటకమే కాదు, వాగాడంబరం కూడా!

బంగాళాఖాత తీరంలోని సీ-ఫుడ్ పరిశ్రమలో బానిస చాకిరీ చేస్తున్న కార్మికులపై అధ్యయనం చేస్తున్న సందర్భంగా ఐసుతో నిండిన బల్లల మీద గ్లౌజులు కూడా లేకుండా చేపలు, రొయ్యలు వలిచే మహిళా కార్మికులు నాకు తారసపడ్డారు. వారంతా, వ్యవసాయం వల్ల కుటుంబాలు దెబ్బతినగా తప్పనిసరై ఆ పనిలోకి వచ్చినవారే. అతి తక్కువ వేతనాలే వారికి దక్కేవి. నా సందర్శనకు నెల రోజుల ముందు వారందరినీ దినసరి వేతన కార్మికులుగా పునర్వర్గీకరణ చేశారు. దాంతో ఇఎస్ఐ, ఇపిఎఫ్ లు పోయాయి. యాజమాన్యం స్వల్పంగా వేతనాలు పెంచినా, పై రెండిటికీ కాంట్రిబ్యూషన్ ఆపేయడంతో అదీ కార్మికులకు వర్తించలేదు. ఈ కార్మికులంతా నిర్దిష్ట పని గంటలు కూడా లేకుండా బానిస చాకిరీ చేస్తున్న వారే. మన దేశ కార్మిక చట్టాలు ఎంత దుర్బలంగా వున్నాయో చెప్పేందుకు ఇదొక నిదర్శనం. మన దేశంలో కోటీ పది లక్షల మంది ఆధునిక బానిసలున్న ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం 'శ్రమశక్తి నీతి 2025'కు తెరతీసింది. దీన్ని మనుస్మృతి వంటి కాలం చెల్లిన నీతులతో కలిపి వండి వారుస్తోంది. 'ఆ కార్మికుల భవిష్యత్తు' సిద్ధం చేస్తున్నానంటున్న ప్రభుత్వం మన దేశ భయానక వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరిస్తోంది.



రెజిమోన్ కుట్టప్పన్

యజమానుల కోసమే ఈ విధానం

2021 చివరి నుండి స్టీలు ఫ్యాక్టరీలు, ఇసుక క్వారీలు, చేపలు, రొయ్యల ఫ్యాక్టరీలు, టెక్స్‌టైల్ మిల్లుల్లోని వేలాదిమంది కార్మికులను దేశ వ్యాపితంగా ఇంటర్వ్యూ చేశాను. వీరంతా మధ్యవర్తుల ద్వారా రోజు కూలీపై పనిలోకి తీసుకోబడ్డవారే. వీరెవరికీ ఒప్పందాలు వర్తించవు. వీరంతా 'అంతర్జాతీయ కార్మిక సంస్థ' (ఐ.ఎల్.ఓ) చెప్పిన 90 శాతం అసంఘటిత కార్మికుల్లో అంతర్భాగంగా కుమిలిపోతున్న వారే! రాజ్యాంగం కార్మికులకిచ్చిన 14, 16, 23 అధికరణాలను ఈ విధానం ఉల్లంఘిస్తుంది. కార్మికుల గౌరవాన్ని భంగపరిచి, వారి వేతనాల కత్తిరింపులకు మార్గం సుగమం చేస్తుంది. ఈ విధానం కార్మికులకు మేలు చేయదు. 'సాంస్కృతిక వారసత్వం' పేర యజమానులకు సేవ చేసేందుకు ఈ స్వార్థపూరిత విధానాలను రూపొందించారు. ఇ.పి.ఎఫ్ ను, ఇ.ఎస్.ఐ ని, ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజనను, ఈశ్రమ్, జీవిత పర్యంతం రాష్ట్రాల్లో వచ్చే ప్రమాద, ఆరోగ్య, పెన్షన్, ప్రసూతి బీమాలను కలిపేసి 'సార్వత్రిక సామాజిక భద్రతా నంబర్' ను ఇస్తారట!

కానీ, దీనికి నిధులు ఇవ్వరు. ఏ గిగ్ యజమానినీ తమ వాటాగా దీనికి కాంట్రిబ్యూట్ చేయాలని గానీ, ప్రభుత్వం తన వాటా ఇవ్వాలని గానీ ఎక్కడా చెప్పలేదు. కనాకష్టంగా నడిచే ఈశ్రమ్ నిధులు ఇంకా ప్రమాదంలో పడతాయి. 38 శాతం గృహాలకే అక్షరాస్యత వున్న నేపథ్యంలో డిజిటల్ ఐడీలు ప్రధానంగా మహిళల్ని, వృద్ధుల్నీ, తక్కువ చదువున్న వారినీ 15వ అధికరణాన్ని ధిక్కరిస్తూ మినహాయిస్తుంది. కార్మిక సంఘాలు లేకపోవడమనేది బేరసారాల శక్తి ఇంకా దెబ్బ తినడానికి దారితీస్తుంది. ప్రారంభ దశలో ఆఫ్‌లైన్ పద్ధతే ఉండాలి. త్రైపాక్షిక నిధుల మంజూరు వుండాలి. లేకుంటే ఇది పచ్చి దోపిడీకి దారితీస్తుంది

వృత్తిపరమైన భద్రతకు సంబంధించి ఇంతవరకూ ఈ కొత్త 'నీతి' 2020ల నాటి వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌ను కచ్చితంగా అమలు చేస్తానని చెప్తుంది. మహిళలకు ప్రమాదమని తెలిసిన చోట, లింగ పరమైన సున్నితాంశాలను ఆడిట్ చేయించడం వంటి ఐఎల్ఓ తీర్మానం 155ను అమలు చేస్తామన్నారు. ఒకపక్క తనిఖీలు చేసే యంత్రాంగం లేదనీ, ఇన్‌స్పెక్టర్లు తక్కువ మంది ఉన్నారని తెలిసికూడా 2047 నాటికి ఒక్క మనిషి కూడా చనిపోని విధంగా వుంటుంది కాబట్టి జరిమానాలు వేసే పద్ధతుల్ని ఎత్తివేయడం ఆశ్చర్యం కలిగించక మానదు. ఈ డిజిటల్ పద్ధతులు అసంఘటిత కార్మికుల్ని మినహాయిస్తాయి. ఇది సమానత్వాన్ని తోసిరాజంటుంది. గిగ్ వర్కర్ల మానసిక ఆందోళనను పెంచుతుంది. యూనియన్ ఆడిట్స్ 19వ అధికరణను బలహీనం చేస్తుంది.

ఆందోళన కలిగించే అంశాలు

కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఉపాధి సదుపాయాలు చూపించే ఫెసిలిటేటర్‌గా మారనున్నది. కృత్రిమ మేధస్సును ఉపయోగించి ఉద్యోగాలకు సరిపోయే అభ్యర్థులను ఎంపిక చేయడం, వారి అర్హతలను పరిశీలించడం, నైపుణ్యాలను రెండవ, మూడవ స్థాయి నగరాలు, అలాగే చిన్న/మధ్య తరహా పరిశ్రమ అవసరాలకు తగినట్టు చేయడం వంటి పనులను ఇది చూస్తుంది. ఇది 'స్కిల్ ఇండియా' కార్యక్రమంతో జతకలిసి 91.75 శాతం మంది గ్రాడ్యుయేట్ ఉద్యోగుల నైపుణ్యంలోవున్న అసమానతలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. అయితే, ఇదంతా కృత్రిమ మేధస్సు ఆధారంతో పని చేస్తున్నందువల్ల, కులం, లింగ భేద విచక్షణను పట్టించుకోక, రాజ్యాంగంలోని ఆర్టికల్ 15ను అతిక్రమించే ప్రమాదం వున్నది.

'ఫ్లెక్సిబిలిటీ'ని దుర్వినియోగం చేస్తూ, ఒక కోటి 20 లక్షల మంది కనీసంగా వున్న గిగ్ కార్మికులను కనీసం వేజ్ కోడ్ గురించి శ్రమ శక్తి నీతి మునాయిదా పట్టించుకోవటంలేదు. అలాగే ఒక ఉద్యోగం నుంచి వేరే దానికి మారే సందర్భంలో ఇవ్వాల్సిన ప్రయోజనాలు స్పష్టంగా లేవు.

2030 నాటికి శ్రామిక శక్తిలో 35 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడున్నది 33.7 శాతం మహిళా శ్రామికులు. వారు ఖర్చు భరించగలిగిన స్థాయిలో పిల్లల సంరక్షణ కేంద్రాలు, వెసులుబాటుగా వుండే గిగ్ ఉద్యోగాలు, సమాన వేతనం, అప్రంటీస్‌షిప్పులు కల్పించటం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలి అన్నారు. లింగ సమానత్వం గురించి చెప్పే ఆర్టికల్ 15కి, కార్మికుల మొబిలిటీకి సంబంధించి ఐ.ఎల్.ఓ విధానాలకు అనుగుణంగా వుండాలి. ఏమైనప్పటికీ, కోటాలు, పెనాల్టీలు లేకుండా, తగినంత ప్రసూతి సదుపాయాలు లేకుండా ఈ లక్ష్యం సాధించటం కష్టం. యువత మానసిక ఆరోగ్య స్థితిని పట్టించుకోకపోవటం, కుల, లింగ అంతరాలను విస్మరించడం వల్ల దళిత మహిళలు ఎదుర్కొనే ప్రత్యేక సమస్యలు కనిపించవు. నిజమైన గౌరవం, పురోగతి కోసం యూనియన్ల నాయకత్వంలో ఆడిట్ చేయటం అత్యవసరం.

శ్రమశక్తి నీతి విధానం యొక్క గ్రీన్ టెక్నాలజీ దృష్టి బొగ్గు గని కార్మికులకు కృత్రిమ మేధ సహాయంతో మెరుగైన భద్రత చర్యలను చేపట్టడంతోపాటు, వారి నైపుణ్యాల పెంపుదలకు అవకాశాలను కల్పిస్తుంది. ఇవి...వాతావరణ లక్ష్యాలు సుస్థిరాభివృద్ధి ఉద్దేశాలు 13కీ, జీవనోపాధి హక్కులకు చెందిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి లోబడి వుంటాయి. అయితే, 'ఉపాధి మార్పిడి' సరైన ఆదాయ మద్దతు, అలాగే యూనియన్ల జోక్యం లేకపోతే ఐ.ఎల్.ఓ నిబంధన 29ని ఉల్లంఘించే ప్రమాదముంది. కృత్రిమ మేధతో అంతరాలు పెరుగుతాయి. కోట్లాది మంది అసంఘటిత కార్మికుల కష్టాలు మరింత పెరుగుతాయి. గౌరవం లేకుండా చేసే ఆర్థిక దోపిడీ ఉచ్చులో పడకుండా కార్మికులను తప్పించటానికి త్రైపాక్షిక నిధులు, ఓ.ఇ.సి.డి ప్రమాణాలు తప్పక అవసరమౌతాయి.

హక్కుల ఆధారిత భవిష్యత్తు సిద్ధం అంటూ...దోపిడీ, డిజిటల్ ఆశావాదాల నడుమ వికసిత భారత్ లక్ష్యంగా 'శ్రమశక్తి నీతి-2025' ఆవిష్కరించబడింది. అయితే దాని వాగాడంబరం వెనుక అనేక నల్ల మచ్చలున్నాయి. నియంత్రణల అతిక్రమణలు, డిజిటల్ పద్ధతులు చేతగాకపోవడం వల్ల బహిష్కరణలు, ఐ.ఎల్.ఓ నిబంధనలను పాటించకపోవడం వంటివి ఈ కోవకు చెందుతాయి. గిగ్ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న నేపథ్యంలో ఇవన్నీ యూనియన్ల బలం తగ్గడానికి దారితీస్తాయి.

కార్మికుల గౌరవం, హక్కులు, న్యాయానికి సంబంధించి...

నిర్దిష్ట నిధుల కేటాయింపు, సంస్థాగతమైన రక్షణలు లేకుండా సార్వత్రిక సామాజిక భద్రత వంటి వాగ్దానాలు వాటి బరువుకు అవే కూలిపోతాయి. బానిస చాకిరీ చేసే అసంఘటిత రంగంలోని కోట్లాది మందికి అందాల్సినవి డిజిటల్ డాష్ బోర్డుల వంటి శుష్క వాగ్దానాలు కాదు. భారతీయ పేద కార్మికుల గౌరవాన్ని నిలబెట్టి, హక్కులను ఇవ్వడం ద్వారా మాత్రమే సాధ్యం.

2025-47 ప్రయాణానికి సరైన చోదక శక్తులు అవసరం. హక్కులు సరిగా అమలౌతున్నాయో లేదోనని పరిశీలించే జవాబుదారీతనం వుండాలి. త్రైపాక్షిక యంత్రాంగం, కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్లు లేని వారు మినహాయించబడకుండా సరైన పారదర్శక యంత్రాంగం ఉండాలి. ఇవన్నీ లేకుండా కోట్లాది కష్టజీవులకు ఏదో ఒరగబెడతాననడం బూటకమే కాదు, వాగాడంబరం కూడా!

/ 'హిందూ' సౌజన్యంతో /

సెటైర్

దేశమంటే ఓటర్లోయ్..!

ఆ రాత్రి.! ఐదు నక్షత్రాల సూట్ రూమ్‌లో.. సూట్లూ, బూట్లూ విప్పేసి.. స్నానాలు చేసేసి..పానాలకు సిద్ధమయ్యారు ఇద్దరూ! ఒకరు లీడర్ దశమంతు నాయుడు, మరొకరు క్యాడర్లో నాయుడుకి ఇష్టమైన పరదేశి నాయుడు. రుచికరమైన ద్రవంతో స్వరపేటికలను శుద్ధి చేసుకుని మాట్లాడుకోవడం ప్రారంభించారు.

"అన్నా! మన పెద్దాయనకు ఎంతైనా మన ప్రేంతం మీద గొప్ప ప్రేమ గదా!"

"లేకపోతే మరి! ఎక్కడెక్కడ నుంచో ఎంతమందిని తెప్పించీసినాడు! పైసా.. పరకా! కోట్లకు కోట్లు ఆల బ్యాంకుల్లో.. ఇళ్లల్లో.. బద్ధకంగా మూలుగుతున్నాయి. ఆటిని పైకి తీయించి, మన ప్రేంతంలో కేకలు పెట్టించేస్తాడు "

"తస్సదియ్య..ఉండవలసినోడన్నా! కచ్చితంగా..మన సిమ్మాదిరప్పన్న లాగా, ఉండవలసినోడే!"

"లేకపోతే, ఎక్కడెక్కడ నుంచో వచ్చి, ఇక్కడెలా కంపెనీలు పెట్టేస్తారు? కోట్లు కోట్లు పట్టుకొని వట్టినే వచ్చేస్తారేటి మన ఇంటికి?"

అడుగంటుకు పోయిన గ్లాసులో, పునర్జీవ ద్రవం పోశాడు పరదేశి. కాల్చిన నాటు కోడి కాళ్ల ప్లేటును నాయుడు ముందుకు జరిపాడు. నాయుడు ఒకటి తీసుకొని నములుతూ, ద్రవాన్ని కొంచెం చప్పరించి, గ్లాస్ దించి-

"అవునా! నాకు చాలా కాలం నుంచి ఒక డౌటూ.. నాటుకోడి కాళ్ళకి ఇంత టేస్ట్ ఏంట్రా?"

"సత్తువంతా, రెక్కలు, కాళ్లలోనే గదన్న! అవి నరికేస్తే ఆటి పని అయిపోయినట్టే!"

"నీది గొప్ప బుర్రరా! నేను అనకాపల్లి కోడి తిన్నాను.. ఆనందపురం కోడి తిన్నాను.. దీని టేస్ట్ మాత్రం వేరేగా ఉంది రా!"

"నువ్వెప్పుడూ అరుకు కోడి తినలేదు కదా! అడివి కోడి.. ఇంకా టేస్ట్‌గా ఉంటుంది. శీతాకాలం సీజను.. ఈసారి అటు ఎల్దుము "

"సికాకులము, ఇజానగరము కోళ్లు కూడా బాగుంటాయని మా ఫ్రెండ్స్ చెప్పారు"

"అంటే, హైవే పక్కన నాటుకోళ్లే బాగుంటాయన్నా! రకరకాల తిళ్లు తింటాయి గదా!"

"ఇంకేమి నాటు కోళ్లు రా! ఎక్కడ బడితే అక్కడ కోళ్ల ఫారాలు.. అక్కడక్కడ నాటు కోళ్లు ఉన్నాయనుకో! అవి కూడా ఎన్నాళుంటాయి? కోటానుకోట్లు వచ్చి పడిపోతుంటే, అవి కూడా ఎన్నాళ్లు?"

"అన్నా! కోళ్ళు మాట ఏంగానీ, కొండలు కూడా కరిగిపోతున్నాయి"

"అవునా! అడివిలు కొట్టేసిన తరువాత కొండలకు ఏటి ఇలువ? కొండలు కొట్టేసిన తర్వాత ఊళ్ళకి ఏటీ ఇలువ? ఒక్క సిమ్మాదిరప్పన్న మెయిన్ కొండ, ఇంకా ఏవో ఇంపార్టెంట్ దేవుళ్ళ కొండలు ఉంచితే చాలు. సెరిత్ర పేరుతో ఏవో శిథిలాల కొండలు ఉన్నాయి. అవి కూడా ఎందుకు? రుషికొండను తవ్వీసి అతగాడు గొప్ప భవనాల కట్టేసినాడు గదా! మనకి వ్యతిరేకమైనా ఉన్నది ఉన్నట్టు సెప్పుకోవాలా!"

"నిజమేనండి.. ఆట్ని కూలగొట్టలేము కదా!"

"నీకు ఒక ఇషయం అర్థం కావాలా! నీకే కాదు, ఎవులకైనా! యెవసాయం వర్కౌట్ కాదు.. చిన్న చిన్న యాపారాలు వర్కౌట్ కావు. ప్రభుత్వాలకే, ఫ్యాక్టరీలు, కంపెనీలు నడపడం వర్కౌట్ కావడం లేదు. డిపార్టెంట్లు నడపడమే ఇబ్బందిగా ఉంది."

"మరి, భూములు, ఊళ్లు, కొండలు, అడివులు పరాయోళ్ళకి ఇచ్చేస్తే ప్రజలు తిరగబడతారు గదన్నా! "

"కొన్నాళ్ళు కీకలేస్తారు.. గొల్లు పెడతారు.. మన పోలీసులు పల్లకుంతరేటీ! కొట్టి పారేస్తారు.. ఇంకా సిరాకొస్తే కాల్చి పారేస్తారు.. కేసులు.. అరెస్టులు.. జైళ్లు.. కోర్టులు.. వాయిదాలు.. సరదా తీరిపోద్ది ఒక్కొక్కడికి!"

మళ్లీ గ్లాసు అడుగంటి పోయింది. పరదేశి పరమ విశ్వాసి. తన పని తను చేస్తున్న, నాయకుడి అవసరాన్ని నిజాయితీగా గమనించి.. నింపాడు.. సవినయంగా!"

"ఒరే! నీ సేవల్ని మర్చిపోలేను రా! మనకు కొత్త ఫ్యాక్టరీలో, కంపెనీలో వస్తే, మన టాక్స్ వసూలు చేసే ఉద్యోగం నీకే ఇస్తాను.."

"అన్నా! ఎప్పుడూ నీ పాదాల దగ్గరే!"

"ఊళ్ళని ఖాళీ చేయించినప్పుడు, నువ్వు మాత్రం కష్టపడి టీం వర్క్ చేయాల్రా!"

"అదే భయమేస్తుందన్నా.. మనకు ఓట్లేసినోళ్ళు గదా!"

"ఏం రా! ప్రతి ఎలక్షన్‌కి ఆళ్లకి డబ్బులు పెంచుతున్నాం కదా! మనం బాగా సంపాదిస్తే, ఇంకా పెంచుతాం"

"ఎంతైనా ప్రెజలు! మనకు జెండాలు ఆళ్లే గట్టాల..దండాలు ఆళ్లే పెట్టాల.. దండలు ఆళ్లే ఎయ్యాల!"

"ఒరేయ్ పరదేశీ! నీ పేరుకి అర్థమేట్రా? నువ్వు ఈ దేశమోడివి కాదని! ఇప్పుడు, మన పరవాడ ఏటయింది! పర..వాడయింది. అయిందా! లేదా? ప్రజల గురించి చెప్పావు. ప్రజలెవరికి కావాలి రా! ఇజానగరం పంతులు ఎవరో చెప్పినట్టు, దేశమంటే మట్టి కాదు..అలగెలగా!.. కంపెనీలు, ఫ్యాక్టరీలు కట్టాలంటే..మట్టే ఉండాలి గదా! దేశమంటే మనుషులోయ్ అన్నాడు.. ఇది మనకు సరిపోదు..దేశమంటే ఓటర్లోయ్.. అంతే.. మన బాపతు సిద్ధాంతం. ఎవులు ఏటనుకుంటే మనకేటి!?"

- 'నల్లి 'కుట్టు

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్: editpageps @gmail.com

కౌలు రైతు వెన్ను విరిచిన 'మొంథా'

రైతులు, కౌలురైతులు వ్యవసాయం చేయాలంటే గతంలో వేసిన కమిషన్ల సిఫారసులను ప్రభుత్వం అమలుచేయాలి. ఎన్యూమరేషన్‌ను డ్రోన్ల ద్వారా కాకుండా ఫీల్డ్ మీదకెళ్ళి పరిశీలించి నమోదు చేయాలి. అవకతవకలు లేకుండా రాయాలి. రైతు, కౌలురైతు ప్రతినిధులను ఎన్యూమరేషన్ టీములలో ఉంచాలి. తుపాను వల్ల నష్టపోగా మిగిలిన పంటలను నిబంధనలను సడలించి మద్దతు ధరలకు కొనుగోలు చేయాలి. కౌలు రైతుల పేర్లనే ఎన్యూమరేషన్‌లో నమోదు చేసి, నష్టపరిహారాలు వారికే ఇవ్వాలి.

సమస్య

ఇటీవల రాష్ట్రంలో వచ్చిన మొంథా తుపాను వల్ల ఆస్తి, ప్రాణ నష్టం పెద్దగా జరగలేదు కానీ వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ తుపాను కౌలు రైతుల వెన్ను విరిచింది.

తుపాను వల్ల 19 లక్షల ఎకరాల్లో పంటలు, 5,000 ఇళ్లు, 7,000 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, పత్తి, మినుము, బొప్పాయి, ఆక్వా, ఉల్లి, పూల తోటలు బాగా దెబ్బతిన్నాయి. 30 లక్షల మందిపై తుపాను ప్రభావం చూపింది. ఐదు లక్షల మంది రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతంలో తుపాను వచ్చినప్పుడు కృష్ణా జిల్లాలో ప్రతి రైస్ మిల్లుకు ప్రభుత్వ ప్రోత్సాహంతో డ్రయ్యర్లు పెడతామని, ధాన్యం తేమ ఉన్నా ఇబ్బంది లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని హామీలు, ప్రకటనలు ఇచ్చారు. కానీ నేడు మళ్ళీ తేమ శాతం పెద్ద సమస్యగానే తయారయింది. మొంథా తుఫాన్ వల్ల మొత్తం పంటలో 70 శాతం వరి పంట సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు నష్టపోయారు. పంట అంతా సుంకు మీద ఉంది. దీని ద్వారా గింజలు పాలు పోసుకుని గట్టిపడాలి. తుపాను వల్ల కురిసిన వర్షాలకు సుంకు మొత్తం రాలిపోయింది. ఫలితంగా పైరు పచ్చగా ఉన్నా, తప్ప గింజలు తయారవుతాయి. మిగిలిన పంటల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇప్పటికే వరి వేసిన రైతులు 30 వేల రూపాయలు కౌలు చెల్లించి మరో 30 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేశారు. వరి సాగు చేసిన వారిలో నూటికి 80 మంది కౌలు రైతులే. భూ యజమాని సంతకం పెడితేనే కౌలు గుర్తింపు కార్డు ఇస్తామనే నిబంధన వల్ల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రాలేదు. ఫలితంగా బ్యాంకులు పంట రుణాలు ఇవ్వలేదు. అరటిపంట సాగు చేయడానికి ఎకరాకు కనీసం లక్ష రూపాయలు ఖర్చయింది.

ఎం. హరిబాబు

ఎకరానికి 50 నుండి 60 వేల రూపాయలు కౌలు ఉంది. పత్తికి ఎకరానికి 40 నుండి 50 వేల పెట్టుబడి అవుతుంది. కౌలే రూ.20 వేల పైన ఉంది. మిర్చి, పసుపుకి ఎకరానికి సాగు చేయడానికి కనీసం లక్ష నుండి లక్షన్నర ఖర్చు అవుతుంది. కౌలు నలభై నుండి 50 వేలు ఉంది. వాతావరణంలో తేడా ఉంటే పిచికారీ చేయడానికి ఖర్చులు మరింత పెరుగుతాయి. ఈ విధంగా లక్షల రూపాయలు బయట ప్రైవేటు వ్యక్తుల దగ్గర 2 నుండి 5 రుపాయల వరకు వడ్డీకి అప్పులు తెచ్చి సాగు చేసి పంటలు చేతికొచ్చే సమయంలో నేలపాలవటంతో అన్నదాతలు తల్లడిల్లుతున్నారు.

తుపాను వల్ల పంట నష్టపోవడమే కాదు, మిగిలిన పంటను ఇంటికి తెచ్చుకోవడానికి ఖర్చులు కూడా బాగా పెరుగుతాయి. ఉన్న కొద్దిపాటి పంటను అప్పటివరకు సాగు చేసిన రైతు వదిలేయలేడు. దీనిని తెచ్చుకోవడానికి సాధారణంగా అయ్యే ఖర్చులకంటే చాలా ఎక్కువ ఖర్చులు పెట్టాల్సి వస్తుంది. మిగిలిన వరి పడిపోయి నేలకు ఆనుకుంటుంది. దానిని మిషన్‌తో కోయటం కుదరదు. మిషన్‌తో కోస్తే కట్టివేత, నూర్పిడి, పోత ఖర్చులు ఉండవు. మనుషులతో అయితే కోత కోయాలి, కట్టేత వేయాలి, కుప్ప వేయాలి, నూర్పిడి చేయించాలి, పోతపోయాలి. ఎకరానికి కనీసం రూ.పది వేలు అదనంగా అవుతాయి. అరటి తోట తుపాను వల్ల పడిపోతే పడిపోయిన మొక్కలను బయటకు తీయడానికి రూ.10 వేలు పైన ఖర్చు అవుతుంది. పసుపు, మిర్చి లాంటి వాటిని కాపాడడానికి అదనంగా రూ.20 వేలు ఖర్చు అవుతుంది. కంద, ఇంకొన్ని పాడైపోయిన పంటలను బయట పడేయడానికి పొలం బాగు చేసుకోవడానికి కనీసం 7,000 రూపాయలు ఖర్చు అవుతుంది.

ఇన్ని వ్యయప్రయాసలకోర్చి పంటలు సాగు చేస్తే ప్రభుత్వం నిజాయితీగా పంటలు సాగు చేసిన చిన్న, సన్నకారు, కౌలు రైతులను ఆదుకోవడం లేదు. దేశంలో, రాష్ట్రంలో వేసిన అన్ని కమిషన్లు (జయతి ఘోష్ కమిషన్, స్వామినాథన్ కమిషన్-2004, భూపేంద్ర సింగ్ హుడా కమిషన్-2017) ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంట నష్టపరిహారాలు పెంచి సాగు చేసిన రైతులను ఆదుకోవాలని చెప్పాయి. వాస్తవంగా సాగు చేసిన కౌలు రైతులను పరిగణనలోకి తీసుకోవాలని సూటిగా సిఫారసు చేశాయి. పంట నష్టపరిహారాలు రైతులు తిరిగి పంట వేసుకోవడానికి తోడ్పడేలా ఉండాలని పలు కమిషన్ రిపోర్టులు చెప్పాయి.

యూరియా కాకుండా మిగిలిన డిఎపి, 20-20 తదితర కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వీటితో పాటు విత్తనాలు, పురుగు మందులు, ట్రాక్టర్ కిరాయిలు అన్నీ 4 రెట్లకు తక్కువ లేకుండా పెరిగాయి. కానీ రైతులకు ఇచ్చే నష్టపరిహారం రెట్టింపు కూడా చేయలేదు. కాబట్టి పెట్టుబడులు, ఖర్చులరీత్యా ఇది సరిపోదు. పెరిగిన పెట్టుబడులను బట్టి నష్ట పరిహారాలు పెంచాలి. అందుకే కనీసం వరికి ఎకరానికి రూ.25 వేలు, వాణిజ్య పంటలకు కనీసం రూ.50 వేలు నష్టపరిహారాలు ఇవ్వాలని రైతులు, రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను పరిగణనలోకి తీసుకొని ఈ నష్టపరిహారాలు ఇవ్వాలి.

రాష్ట్ర ప్రభుత్వం మొదట మొత్తం 19 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేసింది. కానీ ప్రభుత్వం వేసిన ఎన్యూమరేషన్ లెక్కలు చూస్తుంటే 3 లక్షల ఎకరాల చుట్టూ మాత్రమే ఉంది. అంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి నిధులు తెచ్చుకోవడానికి ఒక లెక్క, రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి మరో లెక్క తయారు చెయ్యటం న్యాయం కాదు. ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకుంటానని ప్రకటనలు చేస్తుంది కానీ ఆచరణలో సిసిఆర్ కార్డు రాక ఈ క్రాప్ కౌలు రైతుల పేర్లతో చేయకపోవడం వల్ల పంట రుణాలు, పంటల నష్టపరిహారాలు అన్నీ పోతున్నాయి. కానీ సిసిఆర్ కార్డు రాకపోయినా, ఈ క్రాప్ భూ యజమాని పేరుతో చేసిన ఎడిట్ ఆప్షన్ ఇస్తున్నట్లు పైఅధికారులు చెప్పారు. 'ఆ రిస్కులు మాకొద్దు. అంతా అయిపోయింది' అని కింది స్థాయి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

రైతులు, కౌలురైతులు వ్యవసాయం చేయాలంటే గతంలో వేసిన కమిషన్ల సిఫారసులను ప్రభుత్వం అమలుచేయాలి. ఎన్యూమరేషన్‌ను డ్రోన్ల ద్వారా కాకుండా ఫీల్డ్ మీదకెళ్ళి పరిశీలించి నమోదు చేయాలి. అవకతవకలు లేకుండా రాయాలి. రైతు, కౌలురైతు ప్రతినిధులను ఎన్యూమరేషన్ టీములలో ఉంచాలి. తుపాను వల్ల నష్టపోగా మిగిలిన పంటలను నిబంధనలను సడలించి మద్దతు ధరలకు కొనుగోలు చేయాలి. కౌలు రైతుల పేర్లనే ఎన్యూమరేషన్‌లో నమోదు చేసి, నష్టపరిహారాలు వారికే ఇవ్వాలి.

/ వ్యాసకర్త ఎ.పి కౌలురైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, సెల్ : 8331041810 /

రెండు పాన్ కార్డుల కేసులో ఆజాం ఖాన్, అబ్దుల్లాకు ఏడేళ్ల జైలు

రాంపూర్ : రెండు పాన్ కార్డుల ఉన్న కేసులో సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఆజాం ఖాన్, అతని కుమారుడు అబ్దుల్లా ఆజాంకు ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు సోమవారం ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ వివరాలను ప్రాసిక్యూషన్ అధికారి రాకేష్ కుమార్ మౌర్య విలేకరులకు వెల్లడించారు. ఈ తీర్పును సమీక్షిస్తున్నామని, శిక్ష సరిపోదని భావిస్తే మరో అప్పీల్ దాఖలు చేయడాన్ని పరిశీలిస్తామని కూడా తెలిపారు. రెండు పాన్ కార్డుల విషయంపై బిజెపి నాయకుడు ఆకాష్ సక్సేనా 2019లో రాంపూర్‌లోని సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పుడు పుట్టిన తేదీతో రెండు పాన్ కార్డులు పొందారని ఆరోపించారు. దీంతో వీరిపై ఐపిసి సెక్షన్లు 420, 467,468,471, 120-బి కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన రాంపూర్‌లోని ప్రత్యేక మేజిస్ట్రేట్ (ఎంపి, ఎమ్మెల్యేలు) శోభిత్ బన్సల్ పై శిక్ష విధించారు. వీరిద్దర్నీ అదుపులోకి తీసుకుంటామని రాకేష్ కుమార్ మౌర్య విలేకరులకు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.టిఓ/126/2025-26, తేది: 14.11.2025
కృష్ణా జిల్లా పరిధిలో SBM (CSC) నిధుల నుండి మంజూరు కాబడిన త్రాగునీటి సరఫరా 1 పనికి గాను రూ.18.00 లక్షల అంచనాలతో చేపట్టుటకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు డాక్యుమెంట్లు ది.19.11.2025 ఉదయం 11.00 గం.ల నుండి అందుబాటులో ఉండును. మిగిలిన వివరములకు ఇ-మార్కెట్ https://tender.apeprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్ నెం. 9100121319.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స. విభాగము, మచిలీపట్నం
DIPRNo: 18062/CL/ADVT/1/1/2021-22

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
AMARAVATI, RayapudiVillage, Thullur Mandal - 522237. Email: recruitment@apcrda.org
EMPLOYMENT NOTIFICATION NO.25/2025
Rc.No.MAU61-OPCS0CNTE(APPT)/26/2025-HR,dt.17-11-2025.
Notification is hereby issued for engagement of services of one (01) Consultant (Strategy and Communications) and one (01) Senior Software Developer (web + 3D) in Communications division in APCRDA, on contract basis. Online application is available in the APCRDA website in careers tab and can be submitted from dt.18-11-2025 to dt.24-11-2025. For further details, please visit **https://crda.ap.gov.in**
Sd/- **Commissioner, APCRDA,** Amaravati

Piramal Capital & Housing Finance
పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం: యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమితి బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమం), ముంబై-400070 టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం IV స్వాధీనతా నోటీసు (స్థిరాస్థి కొరకు)

ఏదైతే, **పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యులిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంతకదారుడైన అధీకృత అధికారి దిగువ నోటీసులో పేర్కొనబడిన మొత్తాన్ని 60 రోజులలోగా చెల్లించవలెనని రుణగ్రహీత(లు)/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైంది. రుణగ్రహీత తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియపరచునది ఏమనగా సదరు రూల్స్‌లోని 8తో చదువుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరచుకోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రక్షించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు **పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క తనఖాకు లోబడి ఉంటాయని తెలపడమైనది

క్ర సం	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	యూని కోడ్ : BLSA0002A893 శాఖ పేరు:- గుంటూరు వీసం విజయ ప్రసన్న లక్ష్మి మరియు వీసం సుబ్రహ్మణ్యం నివాస చిరునామా: ఇంటి నం 11 644 3 దాసరి కాలని కనకదుర్గమ్మ గుడి దగ్గర, చిలకలూరిపేట గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522616 వీసం విజయ ప్రసన్న లక్ష్మి మరియు వీసం సుబ్రహ్మణ్యం కార్యాలయ చిరునామా: వీసం విజయ ప్రసన్న స్టీల్ మరియు మెటల్స్ డోర్ నం:14-13-209, కనకదుర్గమ్మ గుడి దగ్గర, బజార్ ఎదురు, దసరి కాలని, పురుషోత్తపట్నం గ్రామం చిలకలూరిపేట మండలం పల్నాడు జిల్లా గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522616	ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ డోర్ నం 10-46-81, మూల్యాంకనం నం 1030009746, వార్డు నం 13, కంచెరిమిట్ట ప్రాంతం కావలి బిట్ -2 కావలి అంతస్తు, సర్వే నెం 1991-బి కావలి మునిసిపాలిటీ మసీదు దగ్గర నెల్లూరు ఆంధ్రప్రదేశ్ 524201 తూర్పు: మల్లెమొగ్గల లక్ష్మి దేవమ్మ ఇల్లు మరియు సైట్, పడమర: మునిసిపాలిటి రోడ్డు, ఉత్తరం: మునిసిపాలిటి రోడ్డు, దక్షిణం: చెన్నంశెట్టి పద్మజ ఇల్లు మరియు సైట్	24-మార్చి-2025 రూ. 10,11,331/-	12-Nov-2025
2	యూని కోడ్ : 06600002408 శాఖ పేరు:- రాజమండ్రి ఫ్లోరెన్స్ ఇ & రామారావు ఎట్టా నివాస చిరునామా: డోర్ నం-14/192-5ఎ, బైపాస్ రోడ్డు, పంబలగూడెం, కృష్ణవేణి ఐటిఐ కళాశాల దగ్గరం, మచిలీపట్నం కృష్ణా ఆంధ్ర ప్రదేశ్:-521001 కార్యాలయ చిరునామా: విద్యాశాక, ఎమ్ పి యు పి స్కూల్ కృష్ణా జిల్లా జిఆర్ఆర్‌పాలెం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్:-521001	ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ దగ్గరి డోర్ నం.15-551, వార్డు నం-15, ప్లాట్ నం.50, పంచాయతీ రాజ్ కాలని, పోస్ట్ ఆఫీస్ దగ్గర, బైపాస్ రోడ్డు, మచిలీపట్నం మచిలీపట్నం కృష్ణా ఆంధ్రప్రదేశ్:-521001	21-మార్చి-2022 రూ. 27,28,336/-	12-Nov-2025

ప్రదేశం : గుంటూరు,
తేది : 12-నవంబర్-2025
అధీకృత అధికారి, పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

बैंक ऑफ महाराष्ट्र / Bank of Maharashtra
ONE FAMILY ONE BANK
(A Government of India Undertaking)
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీస్: విజయవాడ
1వ అంతస్థు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట,విజయవాడ, ఎపి-520007, ఫోన్: 0886-2431225
e-mail:zmvijayawada@mahabank.co.in

AX76/Vijayawada/SARFAESI/2025-26 12/11/2025

(రూల్ 8 (1)) స్వాధీనత ప్రకటన

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, చీఫ్ మేనేజర్, విజయవాడ జోన్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8 తో చదివే సదరు యాక్ట్‌లోని సబ్ సెక్షన్ (12) సెక్షన్ 13 ప్రకారము సంక్రమించిన అధికారములతో రుణగ్రహీతలు మరియు హామీదారులు: **1) మెస్సర్స్ శ్రీ ఉషోదయ ట్రేడ్ (ప్రొప్రయిటర్: శ్రీ ఈదర భనుష్ బాబు),** డి.నెం.5-40-19, 5వ లైన్ రోడ్, బ్రాడీపేట, గుంటూరు-522002, **2) శ్రీ ఈదర భనుష్ బాబు (ప్రొప్రయిటర్ మరియు తనఖాదారు),** ఇంటి నెం.52-1/4-7బి, ఫ్లాట్ నెం.314, ఎల్‌కె టవర్స్, ఎన్‌టిఆర్ కాలనీ, వినాయక థియేటర్ దగ్గర, గుణదల, విజయవాడ-520008 వారి ఋణం మొత్తం **రూ.2,82,90,406/- (అక్షరాలా రెండు కోట్ల ఎనభై రెండు లక్షల తొంభై వేల నాలుగు వందల ఆరు రూపాయలు మాత్రమే)** ప్లస్ **తేది.01-08-2025** నుండి వర్తించని వడ్డీ అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం భవిష్య వడ్డీ & ఇతర ఖర్చులతో సహా కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.01-08-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది. ఈ నోటీసు రిజిష్టర్డు అక్నాలెడ్జ్‌మెంట్ పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా బట్వాడ చేయబడినది. ఋణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు రూల్సు నందలి రూలు 8తో చదివే సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారము **తేది.12-11-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనాత్మకంగా /భౌతికంగా స్వాధీనం** చేసుకోవడమైనది.

ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, జరిపినయెడల ఋణం మొత్తం **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తనఖా చేయబడిన ఆస్తుల వివరములు

1) కృష్ణాజిల్లా, కృష్ణా సబ్ జిల్లా, కానుమోలు, వేలూరు గ్రామం, సర్వే నెం.496/6, 502/4, ప్లాట్ నెం.55 లోని 1259 చ॥గ॥లు నివాసిత ఆస్థి ఈదర భనుష్ బాబు గారికి చెందినది.
హద్దులు: ఉత్తరం: ఇతరుల ఆస్థి, **దక్షిణం:** 40 అ॥లు వెడల్పు రోడ్, **తూర్పు:** ఇతరుల ఆస్థి, **పడమర:** ఓపెన్ స్పేస్.
నివాస స్థలంతో పాటు 1259 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దానికి జతచేయబడిన అన్ని ఫిక్చర్లు జతచేయబడిన జాబితా ప్రకారం.
CERSAI ID: 200073565488

2) కృష్ణాజిల్లా, కృష్ణా సబ్ జిల్లా, కానుమోలు, వేలూరు గ్రామం, సర్వే నెం.485/2, 485/3, ప్లాట్ నెం.4 లోని 203.38 చ॥గ॥లు నివాసిత ఆస్థి ఈదర భనుష్ బాబు గారికి చెందినది.
హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.5 స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.3 స్థలం, **తూర్పు:** ఇతరుల ఆస్థి, **పడమర:** 40 అడుగులు వెడల్పు రోడ్.
నివాస స్థలంతో పాటు 203.38 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దానికి జతచేయబడిన అన్ని ఫిక్చర్లు జతచేయబడిన జాబితా ప్రకారం.
CERSAI ID: 200073565578

3) కృష్ణాజిల్లా, కృష్ణా సబ్ జిల్లా, కానుమోలు, వేలూరు గ్రామం, సర్వే నెం.485/2, 485/3, ప్లాట్ నెం.12 లోని 220.81 చ॥గ॥లు నివాసిత ఆస్థి ఈదర భనుష్ బాబు గారికి చెందినది.
హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.13 స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.11 స్థలం, **తూర్పు:** ఇతరుల ఆస్థి, **పడమర:** 40 అడుగులు వెడల్పు రోడ్.
నివాస స్థలంతో పాటు 220.81 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దానికి జతచేయబడిన అన్ని ఫిక్చర్లు జతచేయబడిన జాబితా ప్రకారం.
CERSAI ID: 200073566110

4) కృష్ణాజిల్లా, కృష్ణా సబ్ జిల్లా, కంకిపాడు ఎస్ఆర్ఓ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం, సర్వే నెం.311/2బి, 312/1, 2ఎ, 307/2, ప్లాట్ నెం.72 లోని 222.00 చ॥గ॥లు నివాసిత ఆస్థి ఈదర భనుష్ బాబు గారికి చెందినది.
హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.73 స్థలం, **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** 24 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.85 స్థలం.
నివాస స్థలంతో పాటు 222.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దానికి జతచేయబడిన అన్ని ఫిక్చర్లు జతచేయబడిన జాబితా ప్రకారం.

5) కృష్ణాజిల్లా, కృష్ణా సబ్ జిల్లా, కంకిపాడు ఎస్ఆర్ఓ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం, సర్వే నెం.311/2బి, 312/1, 2ఎ, 307/2, ప్లాట్ నెం.85 లోని 217.00 చ॥గ॥లు నివాసిత ఆస్థి ఈదర భనుష్ బాబు గారికి చెందినది.
హద్దులు: ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.84 స్థలం, **తూర్పు:** ప్లాట్ నెం.72 స్థలం, **పడమర:** 24 అడుగుల వెడల్పు రోడ్డు.
నివాస స్థలంతో పాటు 217.00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దానికి జతచేయబడిన అన్ని ఫిక్చర్లు జతచేయబడిన జాబితా ప్రకారం.

తేది : 12.11.2025
ప్రదేశం: విజయవాడ
సం/- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తరపున చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి విజయవాడ జోన్

ఢిల్లీ బాంబు పేలుడులో కీలక కుట్రదారుడు అరెస్టు

న్యూఢిల్లీ : ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుడు కేసులో కీలక కుట్రదారుడిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. జసీర్ బిలాల్ వాని అలియాస్ డానిష్‌ను జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అరెస్టు చేసినట్లు ఎన్ఐఎ సోమవారం ప్రకటించింది. డానిష్ అనంతనాగ్‌లోని ఖాజీగుండ్ నివాసి అని, కారు బాంబుతో ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీతో కలిసి దాడిని పనిచేశాడని పేర్కొంది. నబీకి డ్రోన్లను నడపడం, రాకెట్లను తయారు చేయడం వంటి విషయాల్లో సాంకేతిక సహాయం చేశాడని ఎన్ఐఎ ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే అమీర్ రషీద్ అలీని ఎన్ఐఎ అరెస్టు చేసింది. బాంబు పేలుడుకు ఉపయోగించిన కారు అలీ పేరు మీదనే రిజిస్టర్ అయి ఉంది.

అలీని సోమవారం ప్రత్యేక కోర్టు ముందు ఎన్ఐఎ హాజరు పర్చింది. అలీకి 10 రోజుల ఎన్ఐఎ కస్టడీని కోర్టు విధించింది. నబీకి చెందిన మరో కారును కూడా ఎన్ఐఎ స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆధారాల కోసం పేలుడులో గాయపడిన వారితో సహా 73 మందిని ఎన్ఐఎ ఇప్పటి వరకూ విచారించింది. ఢిల్లీ, జమ్ముకాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్ పోలీసులతోపాటు వివిధ సంస్థలతోనూ సమన్వయంతో ఎన్ఐఎ పనిచేస్తోంది.

నేపాల్ నుంచి సెకెండ్ హ్యాండ్ ఫోన్లు

ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో కుట్రదారులు సెకెండ్ హ్యాండ్ ఫోన్లను ఉపయోగించినట్లు తేలింది. నేపాల్‌లో ఏడు సెకెండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేసినట్లు విచారణలో గుర్తించారు. వారు దాదాపు 17 సిమ్ కార్డులను ఉపయోగించినట్లు తేలింది. అందులో ఆరు సిమ్ కార్డులను ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లోని బెకాన్‌గంజ్ ఏరియా నుంచి తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. సిమ్ కార్డు ఇచ్చిన ఆధారాల ఆధారంగా భద్రతా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం.

తయారీ రంగం బలోపేతానికి చర్యలు

- సిఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఇ బిజినెస్ సమ్మిట్‌ను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తయారీ రంగ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నాడిక్కడ కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఇ) సహకారంతో నిర్వహించిన 22వ సిఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఇ బిజినెస్ సమ్మిట్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవల రంగంలో సంప్రదాయంగా బలంగా ఉన్న దేశం ఇప్పుడు ప్రపంచ తయారీ రంగంలో తన పరిధిని విస్తరించాలన్నారు. 'పరిశ్రమ భారత్‌లోని వినియోగదారుల అవసరాలను తీర్చగలిగితే, అది ప్రపంచానికి సేవ చేయడానికి ఒక వేదికను పొందినట్లే. ఎంఎస్ఎంఇలు చిన్న స్థాయి నుండి మధ్య స్థాయికి, చివరికి పెద్ద సంస్థలుగా ఎదగడానికి వీలుగా ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే మా లక్ష్యం' అని తెలిపారు. ఎంఎస్ఎంఇ వృద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించడానికి ప్రభుత్వ సంస్థలతో మరింత సన్నిహితంగా పని చేయాలని సిఐఐని మంత్రి కోరారు. ముఖ్యంగా, భారతీయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లలో ఆమోదం పొందడానికి ప్రమాణీకరణ, ధ్రువీకరణపై దృష్టి పెట్టాలని, దేశవ్యాప్తంగా మరిన్ని టెస్టింగ్, ధ్రువీకరణ ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కెనడా హైకమిషన్ ఇన్ ఇండియా మంత్రి (కమర్షియల్) ఎడ్ జాగర్, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఐసిడిసి) సిఇఒ, ఎమ్‌డి రజత్ కుమార్ సైనీ, సిఐఐ నేషనల్ ఎంఎస్ఎంఇ కౌన్సిల్ ఛైర్మన్, రాజ్ రతన్ గ్లోబల్ వైర్ లిమిటెడ్ సిఎమ్‌డి సునీల్ చోర్డియా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై జనవరి 29న పార్లమెంటు మార్చ్

- ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై జనవరి 29న పార్లమెంటు మార్చ్ చేపట్టనున్నట్లు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) తెలిపింది. ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర కార్యదర్శివర్గం, కేంద్ర కార్యవర్గ సమావేశాలు ఢిల్లీలోని ఫరీదాబాద్‌లోని ఎస్‌టిఎఫ్ఐ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు సిఎన్ భార్తి అధ్యక్షతన జరిగాయి. జాతీయ విద్యా విధానం రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ, టెట్ నుండి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ 2026 జనవరి 29న పార్లమెంటు మార్చ్ మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిఎన్ భార్తి, చావ రవి తెలిపారు. తేశాస్త్రీయ అంశాలతో కూడిన జాతీయ విద్యా విధానం-2020ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ బాధ్యత ప్రభుత్వమే చూడాలని, కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలను తక్షణ మానుకోవాలని డిమాండ్ చేశారు. 2004 నుంచి అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానం కార్పొరేట్లకు లాభం తప్ప ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల కంట్రిబ్యూషన్ ఉన్న యుపిఎస్, జిపిఎస్, సిపిఎస్ వంటి స్కీమ్స్ తమకు అంగీకారం కాదని పేర్కొన్నారు. తక్షణమే పాతపెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్‌సిటిఇ నోటిఫికేషన్ ముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా టెట్ క్వాలిఫై కావాలనే సుప్రీంకోర్టు తీర్పు అప్రజాస్వామికం, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. దీనిపై కోర్టులో ఎస్‌టిఎఫ్ఐ రివ్యూ పిటిషన్ దాఖలు చేసిందని, కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ ఉపాధ్యాయుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టంలో సవరణ చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 2025 నవంబరు 25న ప్రధాన మంత్రి కార్యాలయానికి అన్ని జిల్లా యూనిట్స్ నుండి వినతిపత్రాలు మెయిల్ చేయాలని పిలుపునిచ్చారు. నవంబరు నెలాఖరులోగా అధికార, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులందరినీ కలిసి టెట్ మినహాయింపు అంశాన్ని పార్లమెంటులో చర్చించాలని కోరతామన్నారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జిల్లా కేంద్రాల్లోనూ, జనవరి 5న రాష్ట్ర కేంద్రాల్లోనూ ధర్నాలు చేయాలని నిర్ణయించామని అన్నారు. త్వరలోనే జాతీయ స్థాయిలో సోదర ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి టెట్‌పై ఐక్య కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. డిసెంబరు 10న 'మానవ హక్కులన్నీ మహిళా హక్కులే' అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డేను నిర్వహించాలని, సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని జనవరి 3న జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించామన్నారు. ఈ సమావేశంలో ఎస్‌టిఎఫ్ఐ అధ్యక్షులు సిఎన్ భారతి, ప్రధాన కార్యదర్శి చావా రవి తదితర ఆఫీసు బేరర్లతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి అరుణ కుమారి పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి- కంటోన్మెంట్ (విజయనగరం)

విజయనగరం జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసు స్టేషన్లో గత ఏడాది నమోదైన పోక్సో కేసులో నిందితుడు గంట్యాడ మండలం కొత్త వెలగాడకు చెందిన అడ్డూరి చంద్రరావు (54)కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కె.నాగమణి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2,500 జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ సోమవారం తీర్పు చెప్పారని ఎస్‌పి ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. కొత్త వెలగాడకు చెందిన చంద్రరావు గత ఏడాది మే 21న అదే గ్రామంలో వేసవి సెలవులకు తాత గారి ఇంటికి వచ్చిన 12 ఏళ్ల బాలికను ఇంట్లో ఎవరూలేని సమయంలో లైంగిక అఘాయిత్యానికి పాల్పడినట్లు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై మహిళా పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. నేరారోపణలు రుజువు కావడంతో ముద్దాయికి న్యాయమూర్తి శిక్ష విధించారు.

ఇంటిపేరు మార్చబడినది

నేను, **కందమూరు** సుబ్రహ్మణ్యం S/o. సుబ్బ రాజు, R/o H.No. 3-109, లక్ష్మి సాయి నిలయం, కందమూరు వారి వీధి, రామవరప్పాడు, విజయవాడ రూరల్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521108, నా పేరును **కందమూరి సుబ్రహ్మణ్యం** (పాత ఇంటిపేరు)ను **కందమూరు సుబ్రహ్మణ్యం** (కొత్త ఇంటిపేరు)తో అన్ని ప్రయోజనాల కోసం పిలువబడును.

Equitas Small Finance Bank
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
కార్పొరేట్ ఆఫీస్: నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సాలై, చెన్నై-600002

స్వాధీనతా నోటీసు
(సెక్షన్ రూల్ 8 (1) క్రింద-స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెస్సర్స్. **ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీఎన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సదరు నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీలను పిలువడమైనది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూలు 8 తో చదువుతూ సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు మెసెర్స్. **ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**కు దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ అస్తి (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తీసుకున్న తేది
1.	1. లోన్ నెం.:SEIBNAR0436345 శాఖ : నరసారావుపేట రుణగ్రహీత పేరు: శ్రీ/శ్రీమతి షేక్ రాహమతుల్లాబి సహ-రుణగ్రహీత పేరు: శ్రీ/శ్రీమతి షేక్ మస్తాన్‌వలి	ఇంటి బేరింగ్ నం. 4-118, కొలతల విస్తీర్ణత 139.3 చదరపు గజాలు లింగాపురం గ్రామ కంఠ ఎస్.నం. 143/సి1లో, లింగాపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, అమరావతి మండలం, అమరావతి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా వద్ద వుంది. క్రింది **సరిహద్దులు:** ఉత్తరం వైపు: షేక్ హుస్సేన్ సైట్, దక్షిణం వైపు: పంచాయతీ బజార్, తూర్పు వైపు: షేక్ నాగుల్ మీరా సైట్, పడమర వైపు: బిల్లూరి నాగయ్య సైట్.	21-08-2025 మరియు రూ.13,67,069	13.11.2025

తేది : 18-11-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యదాతథం"** ప్రాతిపదికపై **10.12.20025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

గుంటూరు బ్రాంచ్ (ఫోన్: 0863-2222444 (జి), మొబైల్: 9985202444 (బిఎం), 9676444469 (ఎబిఎం))

వ.నెం. 1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేరు & చిరునామా, స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ మారం కాటన్ సిండికేట్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ శ్రీ అంజి రెడ్డి మారం, చిరునామా: నెం. 27, ఏటుకూరు రోడ్, గుంటూరు-522003, **(2) శ్రీ అంజి రెడ్డి మారం తండ్రి శ్రీ హనుమా రెడ్డి, (3) శ్రీ బాల అంజి రెడ్డి మారం తండ్రి శ్రీ పెద్ద హనుమా రెడ్డి మరియు (4) శ్రీమతి మారం సుజాత భర్త అంజి రెడ్డి మారం,** నెం. (2), (3) మరియు (4) ల నివాసం: డి.నెం. 20-18-17, మేనక గాంధీ నగర్, 3వ లైన్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. **నిర్మాణాత్మక స్వాధీనత తేది: 08.07.2022. బకాయి మొత్తం: 1) PSOD ఖాతా నెం. 2557000600475001** క్రింద **రూ. 2,87,18,385.89 (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఏడు లక్షల పద్దెనిమిది వేల మూడు వందల ఎనభై ఐదు మరియు పైసలు ఎనభై తొమ్మిది మాత్రమే) + 01.03.2023** నుండి తదుపరి వడ్డీ + ఖర్చులు, **2) PSTL ఖాతా నెం. 2557001801150301** క్రింద **రూ. 43,43,080.27 (రూపాయలు నలభై మూడు లక్షల నలభై మూడు వేల ఎనభై మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే) + 01.03.2023** నుండి తదుపరి వడ్డీ + ఖర్చులు, ఖాతా నెంలు. 1 & 2 రెండు కలిపి మొత్తం **రూ. 3,30,61,466.16 (రూపాయలు మూడు కోట్ల ముప్పై లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందల అరవై ఆరు మరియు పైసలు పదహారు మాత్రమే).**

స్థిరాస్తుల వివరణ:
శ్రీ అంజి రెడ్డి మారం కి చెంది ఉండి గుంటూరు, బైపాస్ రోడ్, వాల్‌కాట్ దాబా నగర్, వాల్‌కాట్ దాదాసాహెబ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద పట్టా నెం. 1053, సర్వే నెంలు. 43/5, 43/6, 43/7 & 44/7 లలో 1733.33 చ॥గ॥ల విస్తీర్ణములోని పారిశ్రామిక ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** బి. నవీన్ కుమార్ మరియు ఇతరుల యొక్క ఆస్తి, **దక్షిణం:** 30' అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 40' అడుగుల వెడల్పు రోడ్డు మరియు **ఉత్తరం:** వేముల పద్మావతి యొక్క స్థలం. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.274485 & 80.429858.**

రిజర్వు ధర: రూ. 2,00,00,000.00 (రూపాయలు రెండు కోట్లు మాత్రమే) (టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 20,00,000.00 (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే)

వ.నెం. 2: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేరు & చిరునామా, స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ స్వర్ణలత ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా దాని భాగస్వాములు 1) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి, 2) శ్రీమతి శారద గజవెల్లి, చిరునామా: డి.నెం. 24-11-191, 1వ అంతస్తు, ఎ పట్నం బజార్, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ ఇంకా ఇక్కడ కూడా చిరునామా: డోర్ నెం. 24-2-35/ఎఫ్1, అమ్మ కాంప్లెక్స్, చపరాలవారి వీధి, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, **(2) శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు,** చిరునామా: డి.నెం. 25-4-131, 5వ లేన్, రమణమక్షేత్రం, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంకా ఇక్కడ కూడా చిరునామా: డోర్ నెం. 4-5-61/16, శాంతి నగర్, 2వ లేన్, సాయి బాబా రోడ్డు, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు **(3) శ్రీమతి శారద గజవెల్లి భర్త శ్రీ వెంకట సత్యనారాయణ గజవెల్లి,** చిరునామా: డి.నెం. 25-4-131, 5వ లేన్, రామణమక్షేత్రం, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 21.05.2025. బకాయి మొత్తం: PSOD ఖాతా నెం. 2557000600466501** క్రింద **రూ. 2,17,96,317.14 (రూపాయలు రెండు కోట్ల పదిహేడు లక్షల తొంభై ఆరు వేల మూడు వందల పదిహేడు మరియు పైసలు పధ్నాలుగు మాత్రమే)** ప్లస్ **01.11.2025** నుండి తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చుల క్రింద వర్తించును.

స్థిరాస్తుల యొక్క వివరణ:
ఐటం నెం. 1: శ్రీమతి శారద గజవెల్లి కి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, మేడికొండూరు మం॥, పోలేరమ్మ దేవాలయం దగ్గర, కైలాస్‌గిరి రోడ్డు, పెరెచెర్ల పంచాయతీ వద్ద డి.నెం. 583/3, 2197 చ॥గ॥లు లేదా 1836.95 చ॥మీ॥ల విస్తీర్ణము గల నివాస ఖాళీ స్థలం యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** మల్లెల హరేంద్రనాథ్ చౌదరి కి చెందిన భూమి, **పడమర:** అంకిరెడ్డి కి చెందిన స్థలం, **ఉత్తరం:** పాలడుగు నారాయణ రోడ్డు కోసం వదిలిపెట్టిన ఆస్తి మరియు **దక్షిణం:** అహ్మద్ కు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.301724 & 80.359123.**

రిజర్వు ధర: రూ. 1,82,00,000.00 (రూపాయలు ఒక కోటి ఎనభై రెండు లక్షలు మాత్రమే) (టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 18,20,000.00 (రూపాయలు పద్దెనిమిది లక్షల ఇరవై వేలు మాత్రమే)

ఐటం నెం. 2: శ్రీమతి శారద గజవెల్లి కి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, తాడికొండ రెవెన్యూ మం॥, దామరపల్లి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ఒక్కొక్కటి 30 సెంట్ల విస్తీర్ణము (మొత్తం విస్తీర్ణం 60 సెంట్లు), దామరపల్లిలో భూమి (మార్చబడినది) యొక్క డి.నెం. 110/1ఎ & 110/1సి యావదాస్తి. **డి.నెం. 110/1ఎ కొరకు ఆస్తి సరిహద్దులు: తూర్పు:** ఎన్ఎస్‌పి కెనాల్, **పడమర:** ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం:** ఆళ్ళ సాంబ్రాజ్యం కు చెందిన భూమి మరియు **దక్షిణం:** కాకర్ల అంకమ్మ రావ్ కు చెందిన భూమి. **డి.నెం. 110/1సి కొరకు: తూర్పు:** కొర్రపాటి సుబ్బారావ్ కు చెందిన భూమి, **పడమర:** ఎన్ఎస్‌పి కెనాల్, **ఉత్తరం:** ఆళ్ళ సాంబ్రాజ్యం కు చెందిన భూమి మరియు **దక్షిణం:** కాకర్ల అంకమ్మ రావ్ కు చెందిన భూమి. **లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.385016 & 80.394712.**

రిజర్వు ధర: రూ. 91,00,000.00 (రూపాయలు తొంభై ఒక్క లక్షలు మాత్రమే) (టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 9,10,000.00 (రూపాయలు తొమ్మిది లక్షల పది వేలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). **(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది).**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా www.karnatakabank.com లో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము **10.12.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 09.12.2025న లేదా అంతకుముందు) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన మొబైల్ నెం.లు. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 15.11.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank
సిఐఎన్ నం.: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ : +91 44 4564 4000 ఫ్యాక్స్ : +91 44 4564 4022.
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)

అనుబంధం-IV-A (రూల్ 8 (6) మరియు 9(1) కు నిబంధన చూచుట)
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనతో చదువుతూ, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసు ఇవ్వడమేమనగా కాలం (ii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని కాలం (iii) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ పేర్కొనబడిన దీని అధీకృత అధికారి ద్వారా స్వాధీనపరచుకొని, కాలం (i) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) కి బకాయి ఉన్న రుణగ్రహీత(లు) మరియు సహ రుణగ్రహీత(లు) నుండి బకాయి మొత్తం తిరిగి రాబట్టుకునేందుకు "ఏది ఎక్కడ ఉందో" "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఏమైనా ఆ పద్ధతి ప్రకారంగా" విక్రయించడం జరుగుతుంది.
అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమముల కొరకు, దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ అందించిన వెబ్‌సైట్ లింకును **www.idfcfirstbank.com** చూడగలరు.

ఆన్‌లైన్ ఆస్తి సర్వే

క్ర. సం.	(i) డిమాండ్ నోటీసు మొత్తం	(ii) ఒప్పందం ఐడి	(iii) రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారుల పేరు	(iv) తనఖా ఆస్తి చిరునామా	(v) రిజర్వు ధర మొత్తం	(vi) ఇఎమ్‌డి మొత్తం	(vii) వేలం తేది మరియు మొత్తం	(viii) ఇఎమ్‌డి వేలం తేది మరియు సమయం	(ix) ఆస్తి తనిఖీ తేది	(x) అధీకృత అధికారి పేరు మరియు సంప్రదించాల్సిన నంబరు
1.	ఐఎన్ఆర్ 11135488.20/- డిమాండ్ నోటీసు తేది : 20-మే-2021	2128526 & 1443553	నరేంద్ర బాబు సుంకర మరియు నర్మద సుంకర	కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట, ఆర్.ఎస్.నం.198/2, మున్సిపల్ వార్డు నం.32/5, పాత మూల్యాంకనం నం.36188, కొత్త మూల్యాంకనం నం.247636, ఫ్లాట్ నం.20, బేరింగ్ డో.నం.74-13/1-7 అందులో షీట్ షెడ్ ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలత 252-17 చ.గ.లు. (209-18 చ.మీ.లు.) తో పాటు 384 చ.అ.లు. ఆర్.సి.సి. భవనం ప్లింత్ ఏరియా మరియు 763 చ.అ.లు. ప్లింత్ ఏరియా క్రింది విధమైన హద్దులు : తూర్పు : ధనేకుల విమలమ్మ ఆస్తి 37 అ.లు., పడమర : 33 అ.లు. వెడల్పు రోడ్డు 39 అ.లు., ఉత్తరం : 33 అ.లు. వెడల్పు రోడ్డు 59 అ.లు. మరియు దక్షిణం : పండలనేని గోపాల్‌కృష్ణ మూర్తి ప్లాట్ నం.21 ఆస్తి 59-6 అ.లు.	INR 16555752.00/-	INR 1655575.20/-	05-Dec-2025 11.00 AM to 1.00 PM	04-Dec-2025 10.00 AM to 5.00 PM	26-Nov-2025 10:00 AM To 4:00 PM	పేరు : అనిల్ కుమార్ టి., సంద్రించాల్సిన నం.: 8309564169, పేరు : ఎన్. రాజేందర్, సంప్రదించాల్సిన నం.8093772119. ఆస్తి స్థానం మరియు ఆస్తి చిత్రాల క్యూ ఆర్ కోడ్స్
2.	ఐఎన్ఆర్ : 11292376.55/- డిమాండ్ నోటీసు తేది : 28-ఫిబ్రవరి-2020	12575097	వినాయక శానిటరీ వేర్, శ్రీమతి.ధనలక్ష్మి పసుపులాటి మరియు శ్రీమతి. ధనలక్ష్మి పసుపులాటి (పి.ధనుంజయరావు యొక్క చట్టపరమైన వారసులు)	ఆంధ్రప్రదేశ్-5222001, గుంటూరు, పట్టా నం.1059, టిఎన్ నం.1640/2016-17/జి3, ఎఫ్.ఎల్. ఆర్.నం.940/2016/ మరియు ఫ్లాట్ నం.7 మరియు 8, డో.నం.667/1 ; 337/3; ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కలిగి ఉన్న (డో.నం.15-18-125 వద్ద) : హద్దులు : ఉత్తరం : తెనాలి రోడ్డు, దక్షిణం : ప్లాట్ నం.9, తూర్పు : రోడ్డు మరియు పడమర : రహీమ్ ఖాతూన్ ఆస్తి.	INR 14815710.00/-	INR 1481571.00/-	05-Dec-2025 11.00 AM to 1.00 PM	04-Dec-2025 10.00 AM to 5.00 PM	26-Nov-2025 10:00 AM To 4:00 PM	పేరు : అనిల్ కుమార్ టి., సంద్రించాల్సిన నం.: 8309564169, పేరు : ఎన్. రాజేందర్, సంప్రదించాల్సిన నం.8093772119. ఆస్తి స్థానం మరియు ఆస్తి చిత్రాల క్యూ ఆర్ కోడ్స్

నిరాకరణ : పేర్కొన్న నోటీసు స్థిరాస్తిని విక్రయించడం కొరకు మాత్రమే జారీ చేయబడిందని మరియు ప్రస్తుత స్థిరాస్తి వద్ద చరాస్తులు ఏవైనా ఉంటే, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి విక్రయించే హక్కులు లేదని దయచేసి గమనించగలరు.

తేది : 18.11.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది).


డెలివరీ పాయింట్ వద్ద విడుదలవుతున్న జలాలు

పట్టిసీమ నుండి 700 క్యూసెక్కుల జలాలు విడుదల

ప్రజాశక్తి- పోలవరం

పట్టిసీమ ఎత్తి పోతల పథకం నుండి 2,120 క్యూసెక్కుల జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేసినట్లు సోమవారం పట్టిసీమ ఎత్తిపోతల పథకం డిఇ సురేష్ బాబు తెలిపారు. గోదావరి నీటిమట్టం 14 మీటర్లకు పైబడి ఉండడం వల్ల, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆరు మోటార్ల ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటికి చేరిన కువైట్ బాధితురాలు

ప్రజాశక్తి - అమలాపురం

కువైట్‌లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెయ్యేరు గ్రామ నివాసి ఆర్.సత్యవతిని కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ ప్రత్యేక చొరవతో సోమవారం స్వగృహానికి చేరింది. 2025 జూలైలో ఉపాధి కోసం కువైట్‌కు వెళ్లిన సత్యవతి అక్కడ తీవ్ర ఆరోగ్య సమస్యలు, పని చేసే ఇంటి వద్ద మానసిక ఒత్తిడులు ఎదుర్కొని అనారోగ్యానికి గురయ్యారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించారు. కలెక్టర్ మహేష్‌కుమార్ ఈ అంశాన్ని పర్యవేక్షించి, కువైట్‌లోని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అత్యవసర సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా పరిపాలన సమన్వయంతో సత్యవతిని సురక్షితంగా స్వగృహానికి చేర్చడం విజయవంతమైంది. కుటుంబ సభ్యులు కలెక్టర్‌కి, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిర్‌పోర్టు ఉద్యమం ఉధృతం

- విశాఖ సదస్సులో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఒప్పందం
- భగ్గుమన్న ప్రభావిత గ్రామాల ప్రజలు
- నేడు పలాసలో ధర్నాకు పిలుపు
- పోలీసుల అనుమతి నిరాకరణపై జనం ఆగ్రహం

ఆర్‌డిఒ కారును అడ్డుకుంటున్న పోర్టు ప్రభావిత గ్రామస్తులు (ఫైల్)

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

కార్గో ఎయిర్‌పోర్టుపై ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తున్నట్లు కనిపిస్తోంది. ప్రజలు, రైతులు వద్దంటున్నా పలుమార్లు భూముల సర్వేకు ప్రయత్నించి విఫలమైన ప్రభుత్వం... తాజాగా విశాఖలో నిర్వహించిన సిఐఐ సదస్సులో ఎయిర్‌పోర్టుపై ఒప్పందం కుదుర్చుకోవడంతో స్థానికులు భగ్గుమంటున్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మంగళవారం ప్రభావిత గ్రామాల ప్రజల ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆయా గ్రామాల ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతి లేకుండా నిరసనలు చేపడితే అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మరోవైపు ధర్నా చేసి తీరుతామని ప్రజలు పట్టుదలగా ఉన్నారు.

ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. కార్గో ఎయిర్‌పోర్టుపై ప్రజలను ఒప్పించి వ్యతిరేకత లేకుండా నిర్మాణం చేపడతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పిన మాటలకు, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు పొంతన లేకుండా పోయింది. ప్రజల అనుమతి లేకుండానే కేంద్ర మంత్రి... విశాఖ సిఐఐ సమ్మిట్‌లో ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మధ్య అవగాహన ఒప్పందం చేయించడంలో కీలకపాత్ర వహించారు. ఎయిర్‌పోర్టు వద్దని తాము చెప్తున్నా, ప్రజల అభిప్రాయంతో పనిలేకుండా ఏకపక్షంగా ఎంఒయు చేసుకోవడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజల గొంతు నొక్కే ప్రయత్నమేనా?

ఎయిర్‌పోర్టు విషయంలో ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలతో పని లేనట్టుగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎయిర్‌పోర్టును ఎలాగైనా కట్టి తీరాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను సైతం కాలరాసేందుకు వెనకడుగు వేయడం లేదు. తొలి నుంచీ వారి గొంతు నొక్కేందుకు యత్నిస్తోంది. గతంలో మాజీ ఎంపి వడ్డే శోభనాద్రీశ్వరరావు ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల్లో పర్యటనకు వచ్చినప్పుడు పోలీసులు కనీసం టెంట్ వేయనీయలేదు. సమావేశానికి వెళ్లనీయకుండా ప్రజలను అడుగడుగునా అడ్డుకున్నారు. గ్రామాల నుంచి బయటకు రానీయకుండా నిర్బంధం విధించారు. ఇప్పుడు శాంతియుతంగా చేపట్టనున్న ధర్నాకు సైతం నిరాకరించడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

పోటాపోటీ కార్యక్రమాలతో మరింత వ్యతిరేకత

తమ పచ్చని పొలాల్లో ఎయిర్‌పోర్టుతో బతుకులు పోతాయని ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల ప్రజలు బతుకు పోరాటం చేస్తుంటే, అందుకు ప్రతిగా ఎయిర్‌పోర్టుకు అనుకూలంగా మందస ప్రాంతానికి చెందిన కొందరు టిడిపి కూటమి నాయకులు సోమవారం పలాస ఆర్‌డిఒ జి.వెంకటేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై ప్రభావిత గ్రామాల రైతులు, మహిళలు, యువతలో ఆగ్రహం వ్యక్తమైంది. తమ పొలాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాలని వారు అడగడమేమిటని, ఎయిర్‌పోర్టు కావాలనుకుంటే వారి భూముల్లో కట్టుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి కూటమి వినతిపత్రం ఇవ్వడం వెనుక కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష హస్తముందన్న చర్చ నడుస్తోంది. నేతలు వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో మరింత వ్యతిరేకతకు దారితీస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎయిర్‌పోర్టుతో సంబంధం లేని గ్రామాల నాయకులతో వినతిపత్రం ఇప్పించడం ప్రజలను రెచ్చగొట్టడమేనన్న చర్చ గ్రామాల్లో సాగుతోంది.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

స్మార్ట్ కిచెన్లు వద్దే వద్దు

- కలెక్టరేట్ వద్ద వంట కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, స్మార్ట్ కిచెన్ల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.మహాలక్ష్మి, అధ్యక్ష, కార్యదర్శులు కె.సుశీల, బి.ఉత్తర, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు స్మార్ట్ కిచెన్ సెంటర్ల పేరుతో ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచెన్ వ్యవస్థ వల్ల మండలం మొత్తానికి ఒకే దగ్గర వండి పలు పాఠశాలలకు పంపించడం వల్ల వేడి ఆహారం అందదన్నారు. ఇది పథక లక్ష్యానికి పూర్తి విరుద్ధమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇస్కాన్, అక్షయపాత్ర, నాంది ఫౌండేషన్ వంటి సంస్థలు వంట ఏజెన్సీల్లో విఫలమయ్యాయని గుర్తు చేశారు. ఆ ఏజెన్సీలకు ఇచ్చిన చోట విద్యార్థులకు వేడి ఆహారం, సక్రమంగా మెనూ అమలు కావడం లేదన్నారు. జిల్లాలోని శ్రీకాకుళం, గార, ఆమదాలవలస మండలాల్లో ప్రైవేట్ ఏజెన్సీలకు ఇచ్చి అనేక విమర్శలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని తెలిపారు. 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు సేవా దృక్పథంతో పథకాన్ని నిర్వహిస్తున్నారని, వీరికి కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ వంటివి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా, ఈరకంగా ఉన్న ఉపాధినీ తీసేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచనలు విరమించుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీకోసం'లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.సీతమ్మ, కె.కౌసల్య, వై.లక్ష్మి, పి.భూదేవి, జి.ప్రబావతి, జి.నాగమణి పాల్గొన్నారు.

మళ్లీ నెతన్యాహూ బెదిరింపులు

- పాలస్తీనా ఏర్పాటును అడ్డుకుంటానని హూంకరింపు

టెల్ అవీవ్ : పాలస్తీనాపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ మరోసారి బెదిరింపులకు దిగారు. పాలస్తీనా దేశాన్ని ఏర్పాటుకు చేసే ప్రయత్నాలను తాను అడ్డుకుంటానని హెచ్చరించారు. గాజాపై అమెరికా రూపొందించిన ముసాయిదా తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) ఓటింగ్‌కు ప్రవేశపెట్టడానికి ఒకరోజు ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా దేశం ఏర్పాటుతో హమాస్ బలపడుతుందని, చివరికి ఇజ్రాయిల్ సరిహద్దుల్లోకి చొరబడతారని నెతన్యాహూ పేర్కొన్నారు. గాజా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుండటంతో నెతన్యాహూపై అంతర్జాతీయగా ఒత్తిడి అధికమైంది. రష్యా, చైనా సహా కొన్ని అరబ్ దేశాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ.. గాజాలో అంతర్జాతీయ స్థిరీకరణ దళాలు (ఐఎస్ఎఫ్)ని ఏర్పాటు చేసే అమెరికా ప్రతిపాదనపై యుఎన్ఎస్‌సి ఓటు వేయనుంది. అమెరికా ప్రతిపాదనను హమాస్, పాలస్తీనాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇజ్రాయిల్‌కు అనుకూలంగా, పాలస్తీనా స్వతంత్రత హక్కును కోల్పోయే విధంగా అమెరికా ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు. ఈ మేరకు పాలస్తీనా ప్రభుత్వం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఐఎస్ఎఫ్ దళంలో ఇజ్రాయిల్ ప్రమేయం ఉండకూడదని, యుఎన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండాలని పేర్కొన్నాయి. గాజాను నిరాయుధీకరించే అమెరికా ప్రతిపాదనను తిరస్కరిస్తున్నామని ప్రకటనలో తెలిపారు.

రష్యాతో వాణిజ్యం చేస్తే కఠిన ఆంక్షలు : ట్రంప్

వాషింగ్టన్ : రష్యాతో వాణిజ్యం చేసే దేశాలపై కఠినమైన ఆంక్షలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఒత్తిడి పెంచే చర్యలను కాంగ్రెస్ ఆమోదించాల్సిన సమయం ఆసన్నమైందా అని మీడియా ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. కాంగ్రెస్ చట్టాన్ని ఆమోదిస్తోందని, రిపబ్లికన్లు చట్టాన్నికి మద్దతు తెలుపుతారని అన్నారు. రష్యాతో వ్యాపారం చేసే ఏ దేశంపైనైనా కఠినమైన ఆంక్షలు విధిస్తామని, ఇరాన్‌పై కూడా విధిస్తానని అన్నారు. మరోవైపు రష్యా చమురు కొనుగోళ్లు, విక్రయంపై 500% సుంకాన్ని ప్రతిపాదించే బిల్లును సెనెటర్ లిండ్సే గ్రాహం సభలో ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనకు సెనెట్ విదేశీ సంబంధాల కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది.. ఈ ప్రతిపాదిత చట్టానికి సెనెట్‌లో 85మంది సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం అధ్యక్షుడు ట్రంప్ రష్యా, ఉక్రెయిన్ మధ్య రక్తపాతాన్ని ముగించేందుకు ఒక కొత్త విధానాన్ని అమలు చేస్తారని సెనెటర్లు గ్రాహం, బ్లూమెంట్‌లు మీడియాకు తెలిపారు. ఈ యుద్ధాన్ని ముగించడానికి చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై సుంకాలు విధిస్తున్నామని, ఇవి చౌకైన రష్యా చమురు, సహజవాయువులను కొనుగోలు చేయడం ద్వారా పుతిన్ యుద్ధానికి ఆసరగా నిలబతున్నాయని వారు పాత పాటే పాడారు.

రైల్వే స్టేషన్లలో ఇక మెక్‌డొనాల్డ్స్ బర్గర్లు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో ప్రీమియం బ్రాండ్ క్యాటరింగ్ అవుట్‌లెట్స్ త్వరలో అందుబాటులోకి రానున్నాయి. మెక్‌డొనాల్డ్స్, కెఎఫ్‌సి, పిజ్జా హట్, బాస్కిన్ రాబిన్స్, బికనీర్‌వాలా, హల్దీరామ్స్ వంటి ప్రముఖ ఫుడ్ చైన్లు తమ అవుట్‌లెట్లను ప్రారంభించే దిశగా రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది. సౌత్ సెంట్రల్ రైల్వే చేసిన ప్రతిపాదన ఆధారంగా క్యాటరింగ్ పాలసీని సవరిస్తూ రైల్వే బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన సర్క్యులర్‌లో ఆయా జోన్లకు సూచనలు పంపింది. డిమాండ్-స్పేస్ ప్రమాణాలు నెరవేర్చినట్లయితే సింగిల్ బ్రాండ్ అవుట్‌లెట్లకు అనుమతి ఇవ్వనున్నట్లు అందులో తెలిపింది. వీటిని కంపెనీ స్వయంగా నడపొచ్చు. లేదంటే ఫ్రాంచైజీల ద్వారా నిర్వహించొచ్చని పేర్కొంది. అయితే ఎంపిక విధానం మాత్రం ప్రస్తుత ఇ-ఆక్షన్ విధానంపైనే జరుగుతుందని తెలిపింది.రైల్వేస్టేషన్లలో ఇప్పటి వరకు టీ, కాఫీ, లైట్ స్నాక్స్‌కు మాత్రమే మూడు రకాల స్టాళ్లు ఉండగా.. ఇప్పుడు ప్రీమియం బ్రాండ్ క్యాటరింగ్ వర్గాన్ని కొత్తగా జోడించనున్నారు. ఏ అవుట్‌లెట్‌కు కూడా నామినేషన్ పద్ధతిలో కేటాయించబోమని, ప్రత్యేక విభాగం కింద క్రియేట్ చేసి ఇ-ఆక్షన్ ద్వారా మాత్రమే కేటాయింపులు జరగనున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈ అవుట్‌లెట్లకు ఐదేళ్ల పాటు ఒప్పందం ఉంటుంది. కనీస లైసెన్స్ ఫీజు ప్రస్తుత నిబంధనల ప్రకారమే కొనసాగుతాయని పేర్కొన్నారు.

అరటి రైతుల ఆశలు ఆవిరి

- కొనేవారు లేక చెట్లపైనే మగ్గుతున్న వైనం
- పెట్టుబడులు కూడా చేతికందని దుస్థితి

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. గత ఏడాదిలో హార్టికల్చర్ ఎన్‌క్లేవ్ సైతం నిర్వహించి ప్రాధాన్యతనిస్తున్నట్టు ప్రకటించింది. ఐదేళ్ల ప్రగతిలోనూ ఉద్యాన పంటలదే ప్రధానమైన లక్ష్యంగా పెట్టుకుని దిగుబడులు రెండింతలు చేస్తామని ఊదరగొట్టింది. ఆచరణలో చూస్తే... పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఉద్యాన రైతులు దిక్కులు చూస్తున్నారు. మొన్నటి వరకు చీనీ రైతులు ఈ రకంగానే ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికీ చీనికి సరైన ధర మార్కెట్లో లేదు. ఇప్పుడు తాజాగా అరటి పంటను కొనేనాథుడు లేక చెట్లపైనే కాయలు మాగిపోతున్నాయి. ఒకవేళ ఎక్కడైనా కొన్నా టన్ను రెండు వేల రూపాయలు కూడా ధర లభించడం లేదు. దీంతో, పంటను అర్ధాంతరంగా రైతులు తొలగించేందుకు సిద్ధమవుతున్నారు.

టన్నుకు రూ.రెండు వేలు కూడా ధర రాక...

జిల్లాలో సుమారు 37 వేల ఎకరాల్లో అరట పంట సాగైంది. ఏడాదికి సగటున 22 లక్షల టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రాష్ట్రంలోనే అత్యధిక దిగుబడి అరటికి జిల్లాలోనే వస్తుంది. ఇటువంటి ఈ జిల్లాలో పంటను కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. మొదటి కోత అయితే కొంత ధర ఉన్నప్పటికీ రెండో కోతను కోనేవారు లేరు. ఎకరానికి సుమారు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. ఇంత ఖర్చు పెట్టి పంట బాగా వచ్చినప్పటికీ ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మహారాష్ట్రలోనూ ఎక్కువ పంట ఉండడం తో ఇక్కడ కొనేందుకు వ్యాపారులు రావడం లేదని అంటుం డడంతో రైతులకు ఏమిచేయాలో పాలుపోవడం లేదు.

కొనేవారు లేరు

మూడు ఎకరాల్లో సుమారు ఆరు లక్షల రూపాయలు పెటుబడులు పెట్టాను. తుపాన్లు ఇవన్నీ వచ్చిన పంటను రక్షించుకున్నారు. దిగుబడి బాగా వచ్చినా కొనేవారు లేక ధర లేదు. టన్ను రెండు వేల రూపాయలకు కూడా అడిగే నాథుడు లేడు. ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి. -చిన్న ఆంజినేయులు, రెడ్డిపల్లి గ్రామం, బుక్కరాయసముద్రం మండలం.

ఉద్యాన పంటలకు ఊతమివ్వాలి

అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ప్రభుత్వం ఒకవైపు ప్రకటనలు చేస్తోంది. ఆచరణలో అమలు జరగడం లేదు. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేస్తే పండిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. కనీసం పంటను కొనేందుకు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకుని టన్ను రూ.10 వేల చొప్పున అరటి పంటను కొనుగోలు చేయాలి. ఇతర ఉద్యాన పంటలకు కూడా గిట్టుబాటు ధర కల్పించాలి.

-శివారెడ్డి, ఎపి పండ్ల తోటల రైతు సంఘం జిల్లా నాయకులు

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక అవస్థలు పడుతున్నామని, గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని కోరుతూ మండలంలోని మాలేపాడు పంచాయతీ, కత్తివారిపల్లి గ్రామస్తులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నాగరత్నమ్మ, కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కత్తివారిపల్లిలో సుమారు 85 కుటుంబాలు నివాసాలు ఉన్నాయన్నారు. గ్రామంలోని తాగునీటి బోరు ఆరు నెలల కిందట చెడిపోవడంతో ఇబ్బందులు తలెత్తాయని తెలిపారు. అప్పటి నుంచి నీటి కోసం నానా తంటాలు పడుతున్నామని, నాయకులకు మొరపెట్టుకున్నా, అధికారులను ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో రైతుల బోర్లు వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. గంటల తరబడి బోర్ల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని, అది కూడా రైతు దయ తెలిస్తేనే ఒక్కో కుటుంబానికి ఒక్క బిందె నీళ్లు మాత్రమే దొరుకుతున్నాయన్నాయని అన్నారు. ఒక్క బిందె నీటితో ఇంటిల్లిపాది ఎలా సర్దుకోవాలో అధికారులే చెప్పాలన్నారు. అత్యవసరమైతే రూ.800 ఖర్చు పెట్టి ట్యాంకర్ నీళ్లు కొనుగోలు చేస్తున్నామని, అవి కూడా సకాలంలో దొరికే పరిస్థితి లేదని వాపోయారు. కత్తివారిపల్లెలో పర్యటించిన అధికారులు రెండు నెలల కిందట బోరు వేసినా అందులో నీళ్లు పడకపోవడంతో మిన్నకుండిపోవడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

గ్రామంలో తాగునీటి బోరు వేసే వరకు ప్రత్యామ్నాయంగా పంచాయతీ నుంచి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే బోరును వేసి, ప్రతి వీధికి కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయాలని కోరారు. గ్రామంలో అధికారులు పర్యటించి ప్రభుత్వ ఇళ్లు మంజూరు చేయాలని, రోడ్లు, కాలువలు నిర్మించి వీధి లైట్లు వేసి తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కలిసి వినతిపత్రం అందజేశారు.

సోకిలేరు వాగు దాటుతున్న గ్రామస్తులు

ఏడుకొండలు దాటితేనే ఏరువాడ...

- బాహ్యప్రపంచానికి దూరంగా గిరిజన గ్రామం
- కనీస వసతులూ కరువు
- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి- మోతుగూడెం (అల్లూరి జిల్లా)

అల్లూరి జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక సమీపంలో ఉన్న ఏరువాడ కొండారెడ్డి గ్రామం. ఈ గ్రామంలో సుమారు 30 గిరిజన కుటుంబాల వారు నివసిస్తున్నారు. వీరికి ఇప్పటికీ కనీస మౌలిక వసతులు కూడా లేవు. దట్టమైన అరణ్యంలో ఉండడం కూడా దీనికి ఒక కారణం. ఏ రకమైన సౌకర్యం కల్పిద్దామన్నా ఏడు కొండలు ఎక్కితే గాని ఆ గ్రామానికి చేరుకోలేం. వెళ్లేలోగా ఏ అడవిజంతువు బారినపడితే అంతేసంగతి. అయినా వారు అదే గ్రామంలో ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్నారు. ఈ గ్రామస్తులు ప్రధానంగా కూరగాయలు సాగు చేస్తూ వాటిని సమీపంలోని సంతల్లో విక్రయిస్తూ, అదేవిధంగా అటవీ ఉత్పత్తులైన కుంకుడుకాయలు, విప్పపువ్వు, తేనె, కొండచీపుర్లు వంటి వాటిని సేకరించి జిసిసి స్టోర్‌కు విక్రయిస్తుంటారు. దానిద్వారా వచ్చిన ఆదాయమే వారికి ఉపాధి మార్గం. రేషన్ తీసుకోవాలన్నా సరే ఏడు కొండలు దిగి తులసిపాక డిపోకు రావాల్సిందే. ఎవరికైనా ఆరోగ్య పరిస్థితి బాగోకపోతే ఇక నరకమే. రోగితో సహా కింద ఉన్న తులసిపాకకు రావాల్సిందే. సుమారు 15 కిలోమీటర్లు రాళ్లూ, రప్పలు దాటుకుని వెళ్లాలి. వాగుకూడా దాటాల్సి వస్తుంటుంది. సోకిలేరు వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తుంటుంది. అయినా దాన్ని దాటుకుని వెళ్లాల్సిందే. ఒక్కోసారి వాగులో గల్లంతై మృతి చెందిన వారు కూడా ఉన్నారు.

జిపిఎస్ పాఠశాల ఏర్పాటు

ఏరువాడలో గతంలో ఐటిడిఎ అధికారులు ఒక జిపిఎస్ పాఠశాలను ఏర్పాటు చేసి ఆ గ్రామంలోని పిల్లలకు చదువులను నేర్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 11 మంది పిల్లల మాత్రమే ఉన్నారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు కూడా కనీస సౌకర్యాలు ఉండవు. అదే గ్రామంలోనే ఉంటూ వారికి విద్యాబుద్ధులు నేర్పించడం విశేషం. రాత్రయితే చిమ్మ చీకటిలోనే గ్రామస్తులు గడుపుతుంటారు. సోలార్ లైట్లు ఏర్పాటు చేసినా అవి తాత్కాలికంగానే పనిచేస్తున్నాయి. ఇప్పటికైనా చింతూరు ఐటిడిఎ అధికారులుగానీ, అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులుగానీ స్పందించి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని, లేదా ఆ గ్రామాన్ని ఇతర ప్రాంతానికి తరలించి అక్కడ వారికి పురావాసం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఏరువాడ గ్రామం

రేషన్ సరుకులు తెచ్చుకుంటున్న గ్రామస్తుడు

ప్రాణాలు పోతున్నా పట్టదా?

- హెటిరో కాలుష్యంపై కలెక్టరేట్ ముందు గ్రామస్తుల ఆందోళన
- చిన్న పిల్లలు చనిపోతున్నారు
- భూగర్భ జలాలు పూర్తిగా కాలుష్యమయ్యాయి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హెటిరో పరిశ్రమ వదులుతున్న కాలుష్యం వల్ల ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా? అంటూ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు గ్రామస్తులు కాలుష్యం నీరు బాటిళ్లతో ఆందోళన నిర్వహించారు. దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువును విషపూరితం చేస్తున్న హెటిరో డ్రగ్స్ (యూనిట్-1) కంపెనీకి వ్యతిరేకంగా, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. తమ గ్రామానికి రసాయన వ్యర్థ జలాలు వస్తున్నాయని, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రసాయన నీళ్ల కారణంగా తమ గ్రామ పరిధిలోని నల్లకుంట చెరువు ఎర్రగా మారిపోయిందన్నారు. హెట్రిరో కంపెనీ వ్యర్థ జలాలు తమ చెరువులో కలుస్తున్నాయని, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన సందర్భంగా తమ సమస్యను పరిష్కరించడంలో విఫలమైన కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) రాంచంద్రపురం ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ (ఇఇ) కుమార్ పాఠక్ బాధితుల వద్దకు రావడంతో దోమడుగు గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. నిరసనకారులు కలుషిత జలాలను అధికారిపై పోసే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులు అడ్డుకోవడంతో నిరసనకారులకు, పోలీసులకు వాగ్వివాదం జరిగింది. దాంతో కలెక్టరేట్ వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి..

గ్రామ ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యను కలిసి, తమ కాలుష్య సమస్యను, డిమాండ్లను వివరిస్తూ.. వినతి పత్రాన్ని సమర్పించారు. హెటిరో డ్రగ్స్ యూనిట్ 1 కంపెనీ వదులుతున్న విష రసాయనాల కారణంగా నల్లకుంట చెరువుతో పాటు భూగర్భ జలాలు పూర్తిగా విషతుల్యం అయ్యాయన్నారు. అంతేకాకుండా, దీనివల్ల కాలుష్యపు ఘాటైన వాసనల వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కలుషిత నీరు కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని, ఆ నీటిని తాగి పాడి పశువులు, దూడలు చనిపోతున్నాయని కలెక్టర్‌కు తెలిపారు. కాలుష్యం వల్ల గ్రామంలో క్యాన్సర్, కిడ్నీ, గుండె జబ్బులు వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు పెరిగాయని, చిన్న పిల్లల ఆరోగ్యం కూడా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కాలుష్యానికి కారణమవుతున్న హెటిరో డ్రగ్స్ యూనిట్ -1 పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలని, కంపెనీ యాజమాన్య ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాలుష్యం వల్ల నష్టపోయిన గ్రామ ప్రజలకు, రైతులకు, పశువుల యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న పిసిబి ఉన్నతాధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | **శాఖ కార్యాలయం :** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ (దాని వారసులు మరియు కేటాయింపులను కలిగి ఉన్న 'సెక్యూర్డ్ క్రెడిటార్') మరియు క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) మధ్య కుదిరిన రుణ ఒప్పందానికి అనుగుణంగా గృహ రుణ సౌకర్యం మంజూరు చేయబడింది.

దిగువసంతకందారు అయిన సెక్యూర్డ్ క్రెడిటార్ ("అధీకృత అధికారి") యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట లోన్ ఒప్పందం ప్రకారం మరియు డిమాండ్ నోటీసులో ప్రత్యేకంగా దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులను పిలువడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కోడూరు రాజ శేఖర్/ కోడూరు మాధవి/ LBVJW00001194275	(లోన్ డాక్యుమెంట్/ ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం కృష్ణాజిల్లా, పటమట ఉపజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని విజయవాడ పోర్షన్ సత్యనారాయణపురం లో నర్రావారి వీధి కార్నర్‌లో మరియు శివాలయం వీధి, ఆర్.ఎస్.నం.125/7 లో కవర్‌చేయబడిన పాత డో.నం.171/1 వార్డు నం.21/1 లో ఆస్తి తో పాత మూల్యాంకనం నం.17605, కొత్త మూల్యాంకనం నం.125015 తో డో.నం.23-22-61 ఆ దక్షిణం-పడమర కార్నర్ ఆస్తి హద్దులు : ఈ సరిహద్దుల సైట్ పరిధి 90.78 చ.గ.లు. లేదా 75.907 చ.మీ.లు. తో పాటు ఆర్‌సిసి డాబా ఇంటి తో సౌకర్యాలు (కొలిచే ఏరియా హద్దులు : ఉత్తరం : ఈ ఆస్తి మరియు కోడూరు సత్య రంజన్ ఆస్తి మధ్య ఉమ్మడి గోడ 31'-3", దక్షిణం : శివాలయం వీధిగా పిలువబడే మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 31 అ.లు., తూర్పు : దాతల మిగిలిన ఆస్తి 29-6", పడమర : నర్రావారి వీధిగా పిలువబడే మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 23 అ.లు./ లాంఛనప్రాయ తేది : 14.11.2025	05.06.2025/ Rs. 4,96,029.28/-	విజయ-వాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు 30 రోజుల నోటీసు ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 18 నవంబరు, 2025
ప్రదేశం : విజయవాడ మరియు నందిగామ

అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

పార్టీ ఫిరాయింపుల అంశాన్ని 4 వారాల్లో తేల్చండి : సుప్రీంకోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటోన్న 10 మందిపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఈ విషయంలో తెలంగాణ స్పీకరు చర్యలు తీసుకుంటారా? లేక కోర్టు ధిక్కరణ ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకుంటారా? అనేది ఆయన ఇష్టమని వ్యాఖ్యానించింది. ఫైనల్‌గా కొత్త సంవత్సరం వేడుకలను స్పీకరు ఎక్కడ జరుపుకో వాలో (జైలులోనా... బయటా) నిర్ణయించుకోవాల ని సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ హెచ్చరించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై వీలైనంత త్వరగా లేదంటే మూడు నెలల్లో విచారించి నిర్ణయం తీసుకోవాలని ఈ ఏడాది జులై 31న సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు విధించిన గడువు అక్టోబరు 31తో ముగిసింది. పలు కారణాలు తెలుపుతూ స్పీకరు కార్యాలయం.. మరో ఎనిమిది వారాల సమయం ఇవ్వాలని ఇటీవల కోరింది. అయితే ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకరు ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తున్నారని, అందువల్ల స్పీకరు గడ్డం ప్రసాద్‌పై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని ధిక్కరణ పిటిషన్, అలాగే, ఆ 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కెటిఆర్ రెండు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ మూడు పిటిషన్లను కలిపి సోమవారం సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ అంజారియాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

సిజెఐపై దాడి తగదు

- మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై దాడి.. దేశంలోని 30 కోట్ల మంది దళిత ప్రజలపై జరిగిన దాడేనని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. సిజెఐపై దాడిని నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యాన సోమవారం నాడు జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. చట్టం ముందు అందరూ సమానులైనా దళితులపై దాడులకు పాల్పడుతున్నవారిపై చట్టపరమైన వ్యవస్థలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ధర్మం, విశ్వాసాల ముసుగులో దాడులకు పాల్పడే వారికి చట్టాలు వర్తించవా? వారిపై చర్యలు తీసుకోరా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ అధ్యక్షత వహించారు.

మీ లేఖ అందింది
బ్రిట్టాస్‌కు మలయాళంలో అమిత్ షా ప్రత్యుత్తరం

తిరువనంతపురం : సిపిఎం నాయకుడు, కేరళకు చెందిన రాజ్యసభ ఎంపీ జాన్ బ్రిట్టాస్ రాసిన ఓ లేఖకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా మలయాళంలో ప్రత్యుత్తరమిచ్చారు. ఈ విధంగా మలయాళంలో అమిత్ షా స్పందన తెలియజేయడం ఇదే మొదటిసారి. ఏడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల జైలుశిక్ష విధించే నేరానికి సంబంధించి ఛార్జిషీటు దాఖలైతే ఆ వ్యక్తి యొక్క ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఒసిఐ) రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలంటూ హోం శాఖ ఇచ్చిన ఆదేశాలలో చట్టపరమైన లోపాలు ఉన్నాయని బ్రిట్టాస్ తన లేఖలో ఎత్తిచూపారు. అక్టోబర్ 22న బ్రిట్టాస్ ఈ లేఖ రాస్తూ ఆ ఆదేశాలను సమీక్షించి రద్దు చేయాలని కోరారు. రాజ్యాంగం ఇచ్చిన హామీలను ఆ ఆదేశాలు ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. ఒసిఐ కార్డును కలిగి ఉన్న వారిని ప్రభావితం చేసే ఏ చర్య అయినా చట్టపరమైన నిర్ధారణ ఆధారంగానే ఉండాలి తప్ప కేవలం విధానపరమైన చర్యల ఆధారంగా కాదని బ్రిట్టాస్ తన లేఖలో వివరించారు. బ్రిట్టాస్ లేఖపై అమిత్ మలయాళంలో స్పందిస్తూ లేఖ అందిందని ప్రత్యుత్తరం ఇచ్చారు. అందులో ఇతర వివరాలేవీ లేవు.

20న నితీశ్ ప్రమాణ స్వీకారం

- మోడీ, కేంద్రమంత్రులు హాజరు

పాట్నా : బీహార్‌లో నితీశ్‌కుమార్ నేతృత్వంలో ఈ నెల 20న ఎన్‌డిఎ ప్రభుత్వం మరోసారి కొలువుదీరనుంది. గురువారం ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పాట్నాలోని గాంధీ మైదాన్ వేదికగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ హాజరుకానున్నారు. సోమవారం ఉదయం ప్రస్తుత మంత్రి మండలి చివరి సమావేశం నితీష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించి, అసెంబ్లీ రద్దుకు తీర్మానం చేశారు. ఈ సిఫారసు లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు అందజేశారు. ఈ నెల 19న ఎన్‌డిఎ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగుతుందని, ఆ తరువాత నితీశ్‌కుమార్ రాజీనామా చేస్తారని జెడియు నేతలు తెలిపారు. అదే రోజు ప్రభుత్వ ఏర్పాటుకు నితీశ్‌కుమార్ గవర్నర్‌కు ప్రతిపాదన సమర్పిస్తారని, 20న ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని వారు చెప్పారు. ఈ నెల 20న ప్రమాణ స్వీకారానికి కేంద్ర మంత్రులు జెపి నడ్డా, అమిత్‌షా, ఎన్‌డిఎ, బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంలు హాజరవుతారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ కుమార్ జైస్వాల్ తెలిపారు.

అమెరికాలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఏమిటి?

- ఆ సంస్థ నిధులపై పన్నులున్నాయా? ఇడి, సిబిడిటి దర్యాప్తు చేశాయా? లేదా?
- తాజా వార్తా కథనాలపై కేంద్రానికి మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఇఎఎస్ శర్మ లేఖ

న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) 3,30,000 డాలర్లు చెల్లించి అమెరికన్ లాబీయింగ్ సంస్థతో ఏ రీతిన కార్యకలాపాలు కొనసాగిస్తుందో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి)లు దర్యాప్తు చేసాయా? లేదా? అని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇ.ఎ.ఎస్.శర్మ కేంద్ర రెవిన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవకు లేఖ రాశారు. ఆర్‌ఎస్‌ఎస్ అందుకున్న నిధులు దేశీయ పన్నులకు లోబడి వుంటాయా లేదా అని కూడా తెలుసుకోవాల్సి వుందన్నారు. అమెరికా ప్రభుత్వ కార్యకర్తలతో లాబీయింగ్ చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ తమను నియమించిందని అమెరికా లాబీయింగ్ సంస్థ స్క్వేర్ పాటన్ బాగ్స్ అమెరికా సెనెట్‌కు తెలియజేసింది. ఈ మేరకు బహిరంగంగా చేసిన ప్రకటనను శర్మ తన లేఖలో ప్రస్తావించారు. ఈ లాబీయింగ్ సంస్థకు మరో లాబీయింగ్ సంస్థ ఈ ఏడాది ఆర్‌ఎస్‌ఎస్ తరపున 3,30,000 డాలర్లు చెల్లించిందని వచ్చిన వార్తా కథనాలను కూడా ఆయన ప్రస్తావించారు. భారత్‌లో రిజిస్టర్ అయి కూడా లేని ఆర్‌ఎస్‌ఎస్, కేవలం సభ్యులిచ్చే విరాళాలు లేదా గురు దక్షిణలతోనే నడిచే ఈ సంస్థ ఇంత పెద్ద మొత్తంలో అమెరికాలో సొమ్ములు చెల్లించే స్థాయిలో వుందా? అన్న ఆశ్చర్యం కలుగుతోందని శర్మ పేర్కొన్నారు. "ఆర్‌ఎస్‌ఎస్ భారత్‌లో రిజిస్టర్ కానప్పుడు, అమెరికా లాబీయింగ్ సంస్థ పేరుతో డాలర్ల రూపంలో ఎలా చెల్లించింది? అమెరికాలో మరేదైనా చట్టం కింద ఆర్‌ఎస్‌ఎస్ రిజిస్టర్ అయివుందా? గురు దక్షిణగా పిలిచే సొమ్ములే ప్రధానంగా ఆర్‌ఎస్‌ఎస్ నిధులైనప్పుడు అటువంటి గురు దక్షిణ నిధుల్లో కొంతభాగాన్ని విదేశీ లాబీయింగ్ సంస్థకు మళ్లించడం ఆ సంస్థకు సముచితమేనా? అని శర్మ తన లేఖలో ప్రశ్నించారు.

సనాతన ధర్మం నిర్వచన ప్రకారం, ఒక విద్యార్థి తనకు విజ్ఞానాన్ని నేర్పిన గురువుకు కృతజ్ఞతగా ఇచ్చే సాంప్రదాయసిద్ధమైన మొత్తాన్ని గురు దక్షిణ అంటారు. అటువంటి మొత్తాలను అందజేసిన విద్యార్థులకు తాము ఇచ్చిన మొత్తాల్లో కొంత భాగం ఇలా అమెరికాలో లాబీయింగ్ కోసం విదేశీ సంస్థకు మళ్లింపులు జరిగాయని తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆదాయ పన్ను ట్రిబ్యునళ్లు ఆర్‌ఎస్‌ఎస్ నిధులపై పన్ను బాధ్యతలను నిర్ణయించే సమయంలో గురుదక్షిణ ఆలోచనలోని వాస్తవ కృతజ్ఞతా స్ఫూర్తిని ప్రశంసిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ వసూలు చేసే నిధులకు పన్ను మినహాయింపును మంజూరు చేసిన అంశాన్ని శర్మ ఈ సందర్భంగా తన లేఖలో గుర్తు చేశారు.

"అయితే, ఇలా లాబీయింగ్ చేయడాన్ని విదేశీ ప్రభుత్వ కార్యకర్తలను 'విద్యావంతులను' చేయడానికే అని ఎవరైనా భాష్యం చెబితే... 'గురువు (ఆర్‌ఎస్‌ఎస్)' ఆ నిధుల్లోని కొంత భాగాన్ని విదేశీ ప్రభుత్వంతో లాబీయింగ్ చేయడానికి ఒక విదేశీ సంస్థకు చెల్లించడానికి మళ్లించినప్పుడు అటువంటి నిధుల స్వభావం నిర్వచనమే మారిపోతుంది" అని ఆయన పేర్కొన్నారు. "అమెరికా సెనెట్‌కు లాబీయింగ్ సంస్థ వెల్లడించిన అంశాల్లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రస్తావన ఎలా వచ్చింది, అమెరికాలో ఆర్‌ఎస్‌ఎస్ రిజిస్టర్ అయిందా లేదా, అమెరికాలో పనిచేస్తున్న తమ శాఖ గురించి ఆర్‌ఎస్‌ఎస్, సిబిడిటికి తెలియజేసిందా లేదా, గురు దక్షిణ మొత్తాలను అమెరికాలోని లాబీయింగ్ సంస్థకు ఆర్‌ఎస్‌ఎస్ ఎలా బదిలీ చేయగలిగింది, అటువంటి నిధుల బదిలీ భారత రెగ్యులేటరీ అధికార యంత్రాంగం కోణంలో చట్టబద్ధంగా చెల్లుబాటయ్యే ప్రక్రియ ద్వారానే జరిగిందా? లేదా? వంటి పై నాలుగు ప్రశ్నలకు ఆర్‌ఎస్‌ఎస్ సమాధానాలు చెప్పాలని సిబిడిటి అడగకూడదా?" అని శర్మ తన లేఖలో పేర్కొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ హైర్ చేసుకుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న స్క్వేర్ పాటన్ బాగ్స్ (ఎస్‌పిబి) అనే సంస్థ పాకిస్తాన్ ప్రభుత్వ పే రోల్‌లో కూడా వుంది. బయటకు వచ్చిన ఈ ఆర్‌ఎస్‌ఎస్ ఉదంతం భారత్‌లో పెద్ద రాజకీయ దుమారాన్ని లేపింది. పైగా ఆ సంస్థ యొక్క ఆర్థిక లావాదేవీల పారదర్శకతపై పలు ప్రశ్నలను లేవనెత్తింది.

అమెరికా సెనెట్ ముందు, ప్రతినిధుల సభ ముందు ఆర్‌ఎస్‌ఎస్ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించడానికి 2025 తొలి మూడు మాసాల్లో స్క్వేర్ పాటన్ బాగ్స్ (ఎస్‌పిబి)కి 3,30,000 డాలర్లు చెల్లించినట్లు లాబీయింగ్ సంస్థ అమెరికా ప్రభుత్వానికి తెలియజేసిన పత్రాల్లో పేర్కొందని అమెరికా కేంద్రంగా పనిచేసే వార్తా సంస్థ ప్రిజమ్ తెలిపింది. ఇటీవల కాలంలో పాకిస్తాన్, ఎస్‌పిబితో సహా పలు సంస్థలతో కోట్లాది డాలర్ల మేరకు జరిపిన లాబీయింగ్ కార్యకలాపాలు ఎలా జరిగాయి, అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం పాక్‌కు అనుకూలంగా 29 శాతం నుండి 10శాతానికి టారిఫ్‌లను తగ్గించడంతో సహా గణనీయమైన విధాన మార్పును ఎలా తీసుకువచ్చిందీ వివరిస్తూ న్యూయార్క్ టైమ్స్ విడిగా సవివరమైన వార్తను ఇచ్చింది. ఇదే కాలంలోనే భారత్‌పై 50శాతం మేరకు అమెరికా టారిఫ్‌లు పెంచింది. ప్రిజమ్ దర్యాప్తు కథనం ప్రచురితమైన తర్వాత, ఆర్‌ఎస్‌ఎస్‌కి చెందిన అఖిల భారతీయ ప్రచార్ ప్రముఖ్ సునీల్ అంబేద్కర్, ఈ కథనాలను తోసిపుచ్చారు. 'ఆర్‌ఎస్‌ఎస్ భారత్‌లో పనిచేస్తోంది, అమెరికాలో ఎలాంటి లాబీయింగ్ సంస్థతోనూ సంబంధాలు నెరపడం లేదు.' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

కాంగోలో గని ప్రమాదం
32 మంది కార్మికులు మృతి

బ్రజవిల్లే : రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో లువాలాబా ప్రావిన్స్‌లో గనిలో వంతెన కూలి 32 మంది కార్మికులు మృతి చెందారు. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారిలో మైనర్లు ఉన్నారు. ఆగ్నేయ ప్రాంతంలో కమోటో కాపర్ కంపెని (కెసిసి) ఆధ్వర్యంలో నడుపుతున్న గనిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటి వరకూ 32 మృతదేహాలను శిథిలాల నుండి వెలికితీసామని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పట్టన మేయర్ వెలోనిక్ ఉపిట్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

అయితే ఈ గనిలో సుమారు 2 వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. శనివారం నాడు కంపెనీ భద్రతా సిబ్బంది అకస్మాత్తుగా అక్రమ కార్మికులపై కాల్పులు జరిపారు. దీంతో పారిపోయే క్రమంలో ఇరుకైన వంతెనపైకి వందలాది మంది చేరుకోవడంతో అది ఒక్కసారిగా కూలిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కెసిసి కంపెని నిభందనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, పర్యావరణ చట్టాలను ఉల్లంఘిస్తుందని మానవహక్కుల సంఘాలు విమర్శించాయి. ఈ ఘటనలో సైన్యం ప్రమేయాన్ని తేల్చాలని, స్వతంత్ర దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

జీతాలపై ఆంక్షలు ఎత్తివేయాల్సిందే

(మొదటిపేజి తరువాయి)

రా మెటీరియల్‌ను సమకూర్చడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని, దానిని కప్పిపుచ్చుకోవడానికి కార్మికులపై నెపం నెడుతోందని అన్నారు. ప్రజలకు, కార్మికులకు ఇచ్చిన హామీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉందా? అని ప్రశ్నించారు. ఉక్కు కార్మికులను అవమానించేలా ఇటీవల సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారని, వాటిని కార్మికవర్గం మరిచిపోదని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు. స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ కార్మికులపై స్టీల్ యాజమాన్యం చేస్తోన్న దాడి తీవ్రమైందన్నారు. ఉత్పత్తికి అవసరమైన రా మెటీరియల్ ఇవ్వకుండా, కార్మికులను ప్రోత్సహించకుండా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని చెప్పడం అత్యంత దుర్మార్గమని తెలిపారు. ఉక్కు కర్మాగార పరిరక్షణపై టిడిపి కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, కార్మికులకు తీరని ద్రోహం చేస్తోందని అన్నారు. స్టీల్ ఐఎన్‌టియుసి నాయకులు మంత్రి రాజశేఖర్, రమణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలన్న దురుద్దేశంతోనే కర్మాగారంపైనా, కార్మికులపైనా దాడి చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.రామారావు, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డివి.రమణారెడ్డి, దొమ్మేటి అప్పారావు, కెఎం.శ్రీనివాస్, పి.శ్రీనివాసరాజు, జె.రామకృష్ణ, జిఆర్‌కె.నాయుడు, గణపతి రెడ్డి, డేవిడ్, కారు రమణ, జి.పుల్లారావు, వి.ప్రసాద్, ప్లాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

నిర్మాణాలను నిషేధించలేం

- ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు
- తాత్కాలిక పరిష్కారాలతో ఫలితం ఉండదని వ్యాఖ్య

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో వాయు నాణ్యత చాలా దారుణంగా ఉన్న దృష్ట్యా ఢిల్లీలోనూ, నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్)లోనూ నిర్మాణాలపై నిషేధం విధించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. పర్యావరణ సంబంధమైన ఆందోళనలను అభివృద్ధితో సమతూకం చేసుకోవాలని సూచించింది. రాజధానిలో వేగంగా పెరిగిపోతున్న కాలుష్య స్థాయిలను అడ్డుకోవడానికి 'సాహసోపేత నిర్ణయాలు' జారీ చేయలేమని ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ స్పష్టం చేసింది. బెంచ్‌లో నిపుణులెవరూ లేరని గుర్తు చేసింది. వాయు కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఈ నెల 19వ తేదీ నాటికి ప్రణాళికను రూపొందించాలని కేంద్రానికి సూచించింది. తాత్కాలిక పరిష్కారాలతో ఎలాంటి ఫలితం ఉండదని అంటూ కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక పరిష్కారాలను రూపొందించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పింది. రాజధానిలో ఏటా కాలుష్య నిర్వహణ చేపట్టడం తన పని కాదని, ఆ ప్రాథమిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు బెంచ్ తేల్చి చెప్పింది. లక్షలాది కుటుంబాలు తమ జీవనోపాధి కోసం నిర్మాణ, దాని అనుబంధ కార్యకలాపాలలో భాగస్వాములవుతున్నారని, నిర్మాణాలపై నిషేధం విధిస్తే తీవ్రమైన సామాజిక-ఆర్థిక పరిణామాలు సంభవిస్తాయని తెలిపింది.

ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా కేరళలో బిఎల్‌ఓల ఆందోళన

తిరువనంతపురం : ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)కు వ్యతిరేకంగా కేరళ వ్యాప్తంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్‌ఓ)లు సోమవారం ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకూ ఎస్‌ఐఆర్‌ను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తిరువనంతపురంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రతన్ కేల్కర్ కార్యాలయం కు బిఎల్‌ఓలు చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. వివిధ జిల్లాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాయాల ఎదురుగానూ నిరసనలను నిర్వహించారు. తిరువనంతపురంలో ఆందోళనల సందర్భంగా బిఎల్‌ఓల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్‌ఐఆర్ వాయిదా వేయాలనే తమ డిమాండ్‌ను ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. గణన ఫారమ్‌ల పంపిణీకి సంబంధించి అధికారులు తప్పుదారి పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. 94.5 శాతం ఫారాలు పంపిణీ అయ్యాయని ఇసి, కలెక్టర్లు చేసున్న వాదనను నాయకులు విమర్శించారు. తమ డిమాండ్‌ను పట్టించుకోకపోతే ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని నాయకులు హెచ్చరించారు. ఎస్‌ఐఆర్‌తోపాటు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పనితో రెండింతల పనిభారంతో బిఎల్‌ఓలు బాధపడుతున్నట్లు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

శభాష్ టీచర్

- కుటుంబ కలహాలతో నిరాశ్రయులైన విద్యార్థికి, తల్లికి సాయం
- ఉపాధ్యాయులకు కేరళ విద్యాశాఖ మంత్రి ప్రశంస

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ ఉపాధ్యాయులు పిల్లలకు అక్షరాలు నేర్పించడమే కాదు... వారికి అండగా నిలబడుతున్నారు. కుటుంబ కలహాలతో ఇంటిలోకి అనుమతించకపోవడంతో నిరాశ్రయులైన ఆరో తరగతి విద్యార్థి, ఆయన తల్లికి సహాయం చేసి, భద్రత కల్పించిన ఉపాధ్యాయులను కేరళ విద్యాశాఖ మంత్రి వి శివన్‌కుట్టి ప్రశంసించారు. ఎర్నాకుళం జిల్లా తిరుమరడిలో ప్రభుత్వం పాఠశాల తరగతి గదిలో అనేక ప్లాస్టిక్ శీతల పానీయాల సీసాలు వదిలేసినట్లు ఉపాధ్యాయులు కనుగొన్న తరువాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రతిరోజూ జ్యూస్ బాటిల్ కొనే విద్యార్థి, ఆ బాటిళ్లను వదిలి వెళ్లేవాడని విచారణలో తేలింది. కౌన్సెలింగ్ సమయంలో ఆ విద్యార్థి తన తల్లి రోజూ ఇచ్చే రూ.20తో బతికేవాడినని, ఇంట్లో తనకు ఆహారం దొరకడం లేదని ఉపాధ్యాయులకు చెప్పాడు. తదుపరి విచారణలో విద్యార్థి తల్లిదండ్రుల మధ్య వివాదం జరిగిందని, ఆయన నాన్నమ్మ చాలా రోజులుగా తల్లిని, బిడ్డను ఇంట్లోకి రానివ్వటం లేదని తేలింది. కొన్ని రోజులుగా ఆ పిల్లవాడు, ఆయన తల్లి ఇంటి బయట గుబురుగా ఉన్న ప్రాంతంలో తాత్కాలిక షెడ్డులో నివసిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు చైల్డ్‌లైన్, పోలీసుల సహాయంతో తల్లిదండ్రులు, అత్తమామలతో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరించారు. ఆ విద్యార్థిని, ఆయన తల్లిని ఇటీవల తండ్రి, నాన్నమ్మ తిరిగి ఇంట్లోకి అనుమతించారు. తిరుమరడిలోని ఉపాధ్యాయులు మానవత్వానికి ఆదర్శప్రాయమైన నమూనాను ప్రదర్శించారని విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి అన్నారు. 'ఈ ఘటన మన ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థుల భద్రత, శ్రేయస్సును నిర్ధారించడంలో ఎంత నిబద్ధతతో ఉన్నాయో చూపిస్తోందని, పాఠ్యాంశాల పరిమితులను దాటి చాలా దూరం వెళ్తుంది. కౌన్సెలింగ్ సమయంలో ఆరో తరగతి విద్యార్థి ఎదుర్కొంటున్న బాధను గుర్తించడం అభినందనీయం. ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు సకాలంలో జోక్యం చేసుకోవడంతో ఆ బిడ్డ, తల్లి ఇంటికి తిరిగి వెళ్లడానికి సురక్షితమైన వాతావరణం ఏర్పడింది' అని అన్నారు. 'ప్రతి విద్యార్థి సురక్షితంగా ఉండేలా చూసేందుకు రాత్రింబవళ్లు అవిశ్రాంతంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ విద్యాశాఖ తరపున నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు కేవలం అక్షరాలు నేర్పించడం మాత్రమే కాదు. మీరు వారి జీవితాల్లో ప్రేమ, కరుణ వంటి గొప్ప పాఠాలను బోధిస్తున్నారు' అని పేర్కొన్నారు. సమస్య పరిష్కారమైన తరువాత తల్లీబిడ్డ తమ కృతజ్ఞతలు తెలియజేయడానికి పాఠశాలకు వెళ్లారు. ప్రధానోపాధ్యాయుడు, తరగతి ఉపాధ్యాయుడిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు ఆ చిన్నారి ఇంటికి వెళ్లి తమ మద్దతును అందించారు.

విద్యార్థిని, అతని తల్లిని ఇంటి నుంచి గెంటివేయడంతో వారు నివాసమున్న షెడ్, ఇన్‌సెట్‌లో కేరళ విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి



ప్రమాదంలో మరణించిన వారు (ఫైల్)

మక్కా యాత్రలో మహా విషాదం

(మొదటిపేజి తరువాయి)

గమ్యస్థానం చేరుకుంటారనగా వారు ప్రయాణిస్తున్న బస్సు... డీజిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టింది. మంటలు చెలరేగి బస్సు ఆహుతైంది. అర్ధరాత్రి కావడంతో గాఢనిద్రలో ఉన్న యాత్రికులు తేరుకునేలోపే సజీవ దహనమయ్యారు. డీజిల్ ట్యాంకర్ పేలడంతో ఒక్కసారిగా దట్టమైన మంటలు బస్సును కమ్మేయడంతో సహాయక చర్యలకు కూడా అవకాశం లేకుండా పోయినట్టు అక్కడి మీడియా పేర్కొంది. 70 శాతం కాలిన గాయాలతో పలువురిని స్థానిక ఆస్పత్రులకు తరలించినట్టు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే రియాద్‌లోని ఇండియన్ ఎంబసి, జెడ్డాలోని కాన్సులేట్ అధికారులకు సౌదీ ప్రభుత్వం సమాచారం ఇచ్చింది.

ఒకే కుటుంబానికి చెందిన 18 మంది దుర్మరణం

హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నజీరుద్దీన్ తన కుటుంబ సభ్యులు, సమీప బంధువులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. బస్సు ప్రమాదంలో ఆయన కుటుంబసభ్యులు 18 మంది దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు విద్యానగర్‌లోని ఆయన నివాసానికి చేరుకోవడంతో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా : తెలంగాణ సిఎం రేవంత్

సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ మంత్రివర్గం సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి వెళ్లాలని ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులతో సిఎం, మంత్రి అజహరుద్దీన్ మాట్లాడి చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం సౌదీలోనే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ నేపథ్యంలో మృతుల కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని చొప్పున అక్కడికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం ఆదేశించారు. సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. రియాద్‌లోని ఎంబసి, జెడ్డాలోని కాన్సులేట్ కావాల్సిన సహాయం అందిస్తున్నాయని ప్రధాని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. బాధితుల కుటుంబ సభ్యులను, బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్... నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నసీరుద్దీన్ ఇంటి వద్ద రోదనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని నమ్మలేకపోతున్నామంటూ ఆయన బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వ నిర్ణయం మేరకు 18 మంది అంత్యక్రియలను సౌదీలోనే నిర్వహించనున్నట్లు నసీరుద్దీన్ బంధువులు తెలిపారు. ఇదే ప్రమాదంలో హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పరామర్శించారు.

సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

మక్కా యాత్రలో ఉన్న తెలంగాణ సోదర, సోదరీమణులు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి

హైదరాబాద్‌కు చెందిన మక్కా యాత్రికులు 45 మంది ప్రమాదంలో మృతి చెందడంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతిచెందిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని పేర్కొన్నారు. వారి భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు తక్షణమే అందేటట్లు కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి కుటుంబాలను ఆదుకునేందుకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దోబూచులాడిన విజయం

- బీహార్‌లో అతి తక్కువ ఓట్ల తేడాతో పలువురు గెలుపు

పాట్నా : బీహార్ శాసనసభ ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో గట్టెక్కిన విజేతల సంఖ్య తక్కువేమీ లేదు. జయాపజయాల మధ్య వందల ఓట్ల తేడా మాత్రమే ఉండడం గమనార్హం. మూడు స్థానాలలో విజేతలకు వచ్చిన మెజారిటీ వంద ఓట్ల లోపే ఉంది. మరో మూడు స్థానాలలో విజేతలకు వచ్చిన మెజారిటీ 250 ఓట్ల కంటే తక్కువగా ఉంది. భోజ్‌పూర్ జిల్లాలోని సందేశ్ స్థానంలో జెడియు, ఆర్‌జెడి అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటీ జరిగింది. చివరికి జెడియు అభ్యర్థి రాధా చరణ్ షా 27 ఓట్ల మెజారిటీతో గట్టెక్కారు. అర్రాలోని అజియాన్ స్థానంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి శివ ప్రకాష్ రంజన్‌కు 95 ఓట్లతో విజయం చేజారింది. రామ్‌ఘర్ శాసనసభ స్థానంలో బిఎస్‌పి అభ్యర్థి సతీశ్ కుమార్ సింగ్ యాదవ్‌కు వచ్చిన మెజారిటీ 30 ఓట్లు మాత్రమే. నబీనగర్‌లో జెడియు అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజారిటీతో ఆర్‌జెడి అభ్యర్థిపై గెలుపొందారు. ఢాకా స్థానంలో ఆర్‌జెడి అభ్యర్థి ఫైజల్ రెహామాన్‌కు వచ్చిన ఆధిక్యత 178 ఓట్లు. ఫర్బేస్‌గంజ్ శాసనసభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిశ్వాస్‌కు వచ్చిన మెజారిటీ 221 ఓట్లు. జెహనాబాద్, బోధ్ గయ స్థానాలలో ఆర్‌జెడి అభ్యర్థులకు వెయ్యి ఓట్ల లోపు మెజారిటీ వచ్చింది. ఎల్‌జెపి (రాం విలాస్)కి చెందిన ఇద్దరు అభ్యర్థులకు కూడా వెయ్యి ఓట్ల లోపే మెజారిటీ వచ్చింది.

మమ్దానీతో భేటీ అవుతా : ట్రంప్

వాషింగ్టన్ : న్యూయార్క్ నగర మేయర్‌గా ఎన్నికైన మమ్దానీతో సమావేశమవుతానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. పరస్పరం అభిప్రాయాలు పంచుకుంటామని, పలు అంశాలపై చర్చించుకుంటామని చెప్పారు. న్యూయార్క్ కోసం అంతా మంచే జరిగేలా తాము ప్రయతిస్తామని అన్నారు.

వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోతో కూడా చర్చలకు సిద్ధమేనని ట్రంప్ ఇప్పటికే చెప్పారు. 'నేను ఎవరితో అయినా మాట్లాడతా' అని వ్యాఖ్యానిం చారు. ట్రంప్-మమ్దానీ సమావేశం ఎప్పుడు జరిగేదీ ఇంకా ఖరారు కాలేదని శ్వేతసౌధం పత్రికా కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు.

నిధుల కోతకు ట్రంప్ సహాయకుల కసరత్తు

మమ్దానీ విజయం తర్వాత న్యూయార్క్ నగరానికి ప్రభుత్వం కేటాయించే నిధులపై ట్రంప్ సహాయకులు సమీక్ష జరుపుతున్నారు. ఏయే కార్యక్రమాలను పక్కన పెట్టాలి లేదా రద్దు చేయాలి అనే విషయంపై కసరత్తు జరుగుతోంది. మమ్దానీని మేయర్‌గా ఎన్నుకున్న న్యూయార్క్ నగరంపై ట్రంప్ ఇంకా కక్షసాధించే ధోరణితోనే ఉన్నారనడానికి ఇది సంకేతంగా కన్పిస్తోందని పలువురు భావిస్తున్నారు.

భారత రైతుకు వెన్నుపోటు

(మొదటిపేజి తరువాయి)

పేర్కొంటునప్పటికీ.. ఈ డొంక తిరుగుడు వ్యవహారంతో దొంగచాటు దెబ్బకు దారితీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'అమెరికా జిఎం పంటలతో మట్టి, జీవవైవిధ్యం దెబ్బతిననుంది. పురుగుమందుల ప్రభావం, దీర్ఘకాలిక వ్యాధులపై ఆందోళనలు ఉన్నాయి. యుఎస్ పేటెంట్‌లతో రైతులు తమ స్వేచ్ఛను కోల్పోనున్నారు. భారత సాంప్రదాయ వ్యవసాయం ప్రమాదంలో పడనుంది. సేంద్రీయ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుంది.. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన స్థానిక విత్తనాలను భద్ర పరచడం, సేంద్రీయ వ్యవసాయం కనుమరుగు కావడంతో తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయి." అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా ఉత్పత్తులతో భారత రైతులు ధరల పోటీని తట్టుకోలేరు. స్థానిక రైతుల మార్కెట్ వాటా తగ్గుతుంది. మన దేశంలోని 8 కోట్ల పాడి రైతుల జీవనాదాయాలు ప్రమాదం పడొచ్చు.

వంటగదిలో అమెరికా మంట..

అమెరికా నుంచి వంటగ్యాస్ (ఎల్‌పిజి) దిగుమతికు భారత్ అంగీకరించిందని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి తెలిపారు. దీనికి సంబంధించిన భారత ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ఏడాది కాలానికి గాను దిగుమతి ఒప్పందంపై సంతకాలు చేశాయని మంత్రి సోషల్ మీడియా వేదికగా సోమవారం తెలిపారు. "ఇది చారిత్రాత్మక ఒప్పందం. భారత ప్రజలకు సురక్షితమైన, చౌకైన ఎల్‌పిజి సరఫరాను అందించే ప్రయత్నంలో యుఎస్‌కు ఎల్‌పిజిలో తలుపులు తెరిచాము. భారత చమురు కంపెనీలు ప్రతీ సంవత్సరానికి 22 లక్షల మిలియన్ టన్నుల ఎల్‌పిజిని దిగుమతి చేసుకోనున్నాయి.' అని మంత్రి తెలిపారు.

జీవన సౌరభం

ఒక్క నిమిషంలో జీవితం ఏమీ మారదు. కానీ, ఆ ఒక్క నిమిషం ఆలోచించి తీసుకున్న నిర్ణయం మాత్రం జీవితంపై ప్రభావం చూపుతుంది.

మీ కోసం

బెండకాయ కూర చేయడానికి ముందు తరిగిన ముక్కల మీద కాస్త నిమ్మరసం చల్లితే జిగురు ఉండదు.

JEEVANA జీవన the family

బత్తాయి కాయంత బంగారం

ఒక రోజు మాష్టారు తరగతిగదిలోకి రాగానే పిల్లలంతా మూకుమ్మడిగా కథ చెప్పమని అడిగారు. మాష్టారు నవ్వుతూ 'కథ చెప్తాను గాని అందులో నీతి మీరు చెప్పాలి, అలా అయితేనే కథ చెబుతా' అన్నారు. పిల్లలంతా 'సరే' అని ఉత్సాహంగా తలలూపారు. విక్రమార్క భేతాళ కథలు, పంచ తంత్ర కథలు, గలివర్ సాహస యాత్ర కథలు తెలుగు సాహిత్యంలో చాలా కథలు సమాజానికి అద్భుత విలువలు నేర్పాయని, కథల ద్వారానే పిల్లల మనసులకు మంచి విలువలు అందించవచ్చని నమ్మిన మాష్టారు కథ చెప్పడం ప్రారంభించారు.

ఒక రాజ్యంలో ఒక మంగలి, రాజు గారికి గెడ్డం గీస్తుండేవాడు. రాజు ఇచ్చిన ధనాన్ని ఉపయోగించి బత్తాయి కాయంత బంగారం కొని దాచుకున్నాడు. దాన్ని చూస్తూ రోజూ మురిసిపోయేవాడు. ఒక రోజు రాజు 'తన రాజ్య పరిస్థితి, తన పాలన ఎలా ఉంద'ని అతన్ని అడిగాడు. 'మహారాజా! మీ పరిపాలన అద్భుతంగా ఉంది. ప్రజలంతా సుఖంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ బత్తాయి కాయంత బంగారం కొని దాచుకుంటున్నారు' అని ఆనందంగా చెప్పాడు.

కొన్ని రోజుల తరువాత ఒక రాత్రి దొంగలు పడి ఆ మంగలి ఇంట్లో ఉన్న బత్తాయి కాయంత బంగారం దోచుకున్నారు. ఆ మరుసటి రోజు రాజు దగ్గరకు వెళ్లినపుడు మళ్లీ 'తన పాలన ఇప్పుడెలా ఉందని' అడిగారు. దానికతను ఉసూరుమంటూ 'మహారాజా! ప్రజలంతా దొంగలై పోయారు. దోపిడీలు ఎక్కువయ్యాయి. దాచుకున్న బంగారాన్ని దోచుకుంటున్నారు. హత్యలు మానభంగాలు చేస్తున్నారు' అన్నాడు ఏడుస్తూ.

"ఇదీ కథ' పిల్లలూ ఇందులో నీతి మీరు చెప్పండి' అని మాష్టారు పిల్లలని అడిగారు. పిల్లలంతా తలో రకంగా చెప్పారు. అందరి మాటలు విన్న తర్వాత మాష్టారు ముగింపు చెప్పారు.

'మంగలి వాడు కేవలం తన సంపాదన లేదా పోగొట్టుకోవడం అనే తన పరిస్థితి బట్టి రాజ్యమంతా ఇలాగే ఉందని తీర్పు చెప్పేశాడు. మనం కూడా అనేక సందర్భాల్లో మన అభిప్రాయాల బట్టి ఒక నిర్ణయానికి వచ్చేస్తాం. వ్యక్తిగతంగా మనకున్న అభిప్రాయాలనే అందరిపై రుద్దే ప్రయత్నం చేస్తాం. అవతలి వ్యక్తిపై మనకున్న ఇష్టాయిష్టాలబట్టి మన అభిప్రాయాన్ని మాత్రమే ప్రచారం చేస్తాం. మనకు నచ్చిన వాడు తప్పులు చేసినా దాచేస్తాం. మనకు నచ్చని వాడు మంచి పనులు చేసినా నిందిస్తాం. మొన్న మన తరగతిలో ఒక పుస్తకం పోయింది. 'ఎవరు తీసారు?' అని అడిగితే మీకు నచ్చని వాడి పేరు చెప్పారు. వాడు తీసాడో లేదో తెలియకుండానే అందరూ చెప్పేశారు. ఇలాంటి మనస్తత్వం మంచిది కాదు, దీన్ని బట్టి మీకు ఏం అర్థమయింది' అన్నారు మాష్టారు. 'ఏ విషయమైనా చెప్పేటప్పుడు బాగా ఆలోచించాలి' అని అర్థమయింది సార్ అన్నారు పిల్లలు.

– శివలెంక ప్రసాదరావు,
91829 41028.

నేను గీసిన బొమ్మ

వేపూరి షణ్ముక ప్రియ,
5వ తరగతి,
డి.ఎల్.ఎన్.నికేతన్,
గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మా బాల్యం మాకివ్వండి..

'పాపం పుణ్యం ప్రపంచ మార్గం కష్టం సుఖం శ్లేషార్థాలు ఏమీ ఎరుగని పువ్వుల్లారా ఐదారేళ్ల పాపల్లారా మీదే మీదే సమస్త విశ్వం మీరే లోకపు భాగ్య విధాతలు మీ హాసంలో మెరుగులు తీరును వచ్చేనాళ్ళ విభా ప్రభాతములు' అన్నారు శ్రీ శ్రీ. బాల్యం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా హాయిగా ఆనందంగా తుళ్ళుతూ, తూలుతూ చేసిన ఎన్నెన్నో చిలిపి సంఘటనల సమ్మేళనం. ప్రతి మనిషి జీవితానికి బాల్యం మధురిమల పునాది.

అలాంటి అందమైన బాల్యం చికాకులు, ఒత్తిళ్లకు గురి అయితే.. ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో పిల్లలు ఇలాంటి వాతావరణంలోనే పెరుగుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తమదైన స్థాయిలలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా సకల సౌకర్యాలను అందజేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ పిల్లలు ఒత్తిడి వాతావరణంలోనే ఉంటున్నారు. ఫలితంగా పెంపకం విషయంలో పెద్దలు తీవ్రమైన ఆందోళనలకు గురి అవుతున్నారు. పిల్లల్లో సైతం గతం కంటే ఎక్కువగా ఆత్మవిశ్వాసపు లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

ఒక యాంత్రికమైన విధివిధానాల చట్రంలో పిల్లలు ఇరుక్కు పోతున్నారు. ముఖ్యంగా సామాజిక, సాంకేతిక అంశాల ప్రభావం పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. దీనివల్ల పిల్లల్లో మానసిక, శారీరక ఇబ్బందులు కూడా తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే మొట్టమొదట కుటుంబాల నుంచే పిల్లలకు చక్కటి సంస్కృతి సాంప్రదాయ భావాలను, నైతిక విలువలతో కూడిన విధానాలను నేర్పాలి. దీని వలన పిల్లలు ఎదుగుతున్న క్రమంలో ఆత్మవిశ్వాసపు ఛాయలు నింపుకుంటారు. ఎటువంటి ఆందోళనకరమైన పరిస్థితులనైనా తట్టుకొని అడుగులు ముందుకు వేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. అయితే దీనికోసం ప్రతి కుటుంబంలో తల్లి తండ్రి కచ్చితంగా కొంత అదనపు బాధ్యతని తీసుకోవాలి.

ప్రస్తుత పరిస్థితులలో ఆర్థిక అవసరాల కోసం భార్య భర్త ఇద్దరూ పనిచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లోనే పిల్లలకు సంబంధించిన ముఖ్యమైన విధానాలను అందించటంలో వెనకబడి

ఉంటున్నారు. ఈ వాతావరణం పిల్లల ఎదుగుదలకి అంత మంచిది కాదు. తల్లిదండ్రులు పిల్లల కోసం ప్రతిరోజూ కచ్చితంగా కొంత సమయాన్ని కేటాయించాల్సిన రోజులివి.

- ప్రకృతి, ప్రకృతితో పెనవేసుకున్న సంస్కృతి, సాంప్రదాయాల వంటి విషయాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలి.
- పిల్లలకు నైతిక విలువలకు సంబంధించిన విషయాలను చక్కటి కథల ద్వారా వివరించాలి. పుస్తకాలని చదివించడం నేర్పాలి.
- ఇతరులతో చక్కటి సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవడం నేర్పించాలి.
- పిల్లలతో మెలిగే ప్రతి సందర్భంలో పిల్లల అభిరుచులను గమనిస్తూ ఉండాలి. వారి ఉల్లాసానికి ఉత్సాహాలకు తోడ్పాటు అందించాలి.
- పిల్లల్ని కేవలం చదువులకే పరిమితం చేయకుండా వారిలోని సృజనాత్మకతను పెంపొందించే విధంగా సంగీతం, సాహిత్యం ఆటలు, చిత్రకళలు లాంటి ఎన్నెన్నో విషయాలలో ప్రోత్సాహం కల్పించాలి.
- యాంత్రికమైన జీవన విధానానికి దూరంగా స్థాయిలకు తగ్గట్టుగా మానసిక ఉల్లాసం కోసం కొత్త కొత్త ప్రదేశాలను పిల్లలకు పరిచయం చేయాలి.
- పిల్లలతో గడిపే ప్రతి సందర్భంలో టీవీలకు, మొబైల్స్‌కు దూరంగా పెద్దలు తమను తాము నియంత్రించుకోవాలి.
- పిల్లలతో ముచ్చటించే ప్రతి సందర్భంలో పెద్దలు తమ జీవితంలో తాము సాధించిన విజయాలను, ఎదుర్కొన్న సమస్యలను పిల్లల స్థాయికి తగ్గట్టుగా వివరించాలి.
- పిల్లలు వెలిబుచ్చే అభిప్రాయాలను చక్కటి స్పందనతో ఆహ్వానించాలి. తగురీతిలో సలహాలు ఇవ్వాలి.
- అనవసరమైన పోలికలతో పిల్లల్లో అసూయ, ఆత్మన్యూనత భావాలను రేకెత్తించకుండా ఉండాలి.

పిల్లలకు బంగారు బాల్యాన్ని ఇవ్వగలిగేది పెద్దలు మాత్రమే! పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాలతో పాటుగా పిల్లల మానసిక ఉల్లాస ఉత్సాహాలకి పునాదులు వేయగలిగితే ఈ బాలల తరం భవిష్యత్తు తరాలకి ఆదర్శతరంగా మిగులుతారు.

– అమరనాథ్.
జగర్లపూడి,
కౌన్సిలింగ్ సైకాలజిస్ట్,
98495 45257.

మడమల పగుళ్లు ఇలా నివారిద్దాం..

చలికాలంలో చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్య మడమల పగుళ్ళు. చర్మం పొడిగా మారటం, తేమ తగ్గిపోవడం, వయసుతో చర్మం పలచబడటం మరిన్ని ఇతర కారణాలతో మడమలు గట్టిపడి పగుళ్ళు పడతాయి. కొందరికి పగుళ్ల వెంట రక్తం కూడా కారుతుంది. దీంతో భరించలేని నొప్పి, కాలుతున్నట్టుగా అనిపించడం, నడవడానికే ఇబ్బంది పడటం ఇలా అనేక సమస్యలు వస్తుంటాయి. కానీ కొంచెం జాగ్రత్తలు, ఇంట్లోనే చేసే చిన్న రెమెడీలతో ఈ సమస్యను సులభంగా నియంత్రించుకోవచ్చు.

- పాదాలను శుభ్రంగా ఉంచుకోవాలి.
- రోజులో ఒకసారి గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, ఉప్పు, సబ్బు వేసి పాదాలను 10–15 నిమిషాలు నానబెడితే చర్మం మృదువవుతుంది. ఆ తరువాత ప్యూమిస్ స్టోన్ లేదా ఫుట్ ఫైల్‌తో నెమ్మదిగా రుద్దితే డెడ్ స్కిన్ తొలగిపోతుంది.
- పాదాలకి మాయిశ్చరైజింగ్ చాలా అవసరం. పెట్రోలియం జెల్లీ, కొబ్బరి నూనె, షియా బటర్ వంటి మందపాటి క్రీములను రాత్రి పడుకునేటప్పుడు పాదాలకు బాగా రాసి, సాక్స్ వేసుకుని నిద్రపోతే ఉదయం మృదువుగా మారతాయి. గ్లిజరిన్, రోజ్‌వాటర్ మిశ్రమం కూడా మంచి ఫలితం ఇస్తుంది. ఇవి చర్మానికి తేమను ఇచ్చి పగుళ్ళు తగ్గిస్తాయి.
- వేప ఆకుల పేస్ట్‌కు కొంచెం పసుపు కలిపి పగుళ్లపై రాస్తే ఇన్ఫెక్షన్ తగ్గుతుంది.
- పండిన అరటిపండు, అవకాడోతో చేసిన ఫుట్‌మాస్క్ చర్మానికి మెత్తదనాన్ని ఇస్తుంది. కొబ్బరి నూనెతో మసాజ్ చేయడం కూడా పగుళ్లను త్వరగా తగ్గిస్తుంది.
- బయటకు వెళ్లేటప్పుడు సాక్స్ వేయడం, చాలా గట్టిగా లేదా చాలా వదులుగా ఉన్న చెప్పులు ధరించకపోవడం మంచిది.
- రాళ్ళు, కంకర మీద చెప్పులు లేకుండా నడవడం పగుళ్లను మరింత పెంచుతుంది కాబట్టి దాని నుంచి దూరంగా ఉండాలి.

ఇలా రోజూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చలికాలంలో వచ్చే మడమల పగుళ్ల నుంచి ఉపశమనం పొందొచ్చు.

కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో బాబీ చిత్రం!

చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో రాబోతున్న కేవీఎన్ సంస్థ నిర్మిస్తున్న కొత్త ప్రాజెక్ట్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫైనల్ స్టోరీ డ్రాఫ్ట్ పూర్తయిందని మేకర్స్ ప్రకటించారు. ఆ డ్రాఫ్ట్‌తో పాటు కోల్‌కతా భాషలో ఒక కోట్‌ను జత చేయడంతో, ఈ సినిమా కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా అని అర్థమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు తమన్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు మేకర్స్ తెలిపారు.

'అఖండ 2' అలరిస్తుంది : బోయపాటి శ్రీను

'బాలకృష్ణ అభిమానులు, ప్రేక్షకులకు గొప్ప అనుభూతి ఇవ్వాలన్న ఉద్దేశంతోనే సినిమాని 3డీ ఫార్మాట్‌లోనూ తీసుకొస్తున్నాం. త్రీడీలో ఈ సినిమా చూసిన తర్వాత చాలా అద్భుతంగా ఫీలవుతారు. మీ ఇంట్లో ఉండే చిన్నపిల్లల నుంచి అమ్మానాన్నల వరకు థియేటర్లలో అద్భుతంగా చూస్తారు. అది నా బాధ్యత. నేను మీకు ఇస్తున్న హామీ. ఈ సినిమాని దేశమంతా చూడాలనుకుంటున్నాం. అందుకే ప్రచారాన్ని ముంబయి నుంచి ప్రారంభించాం' అని దర్శకుడు బోయపాటి శ్రీను అన్నారు. బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో వస్తున్న చిత్రం 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించారు. ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 3డీలోనూ రిలీజ్ చేయనున్నట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది.

జయకృష్ణ జోడీగా రషా తడానీ

ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం హీరో ఎంట్రీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా అజయ్ భూపతి ఓ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి, తాజాగా ఈ సినిమా నుంచి ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ నటిస్తున్నారు. ఇది ఆమెకు తొలి తెలుగు చిత్రం. ఈ సందర్భంగా టీం ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ రషాకు వెల్‌కమ్ చెప్పింది. 'ఎబి–4' పేరుతో ప్రచారం జరుగుతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ నెలలో రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. తిరుపతి – చిత్తూరు నేపథ్యంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. అశ్వినీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై ప్రకటన రానుందని మూవీ వర్గాలు చెబుతున్నాయి.

'దండోరా' టీజర్ విడుదల

లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికారెడ్డి, బిందు మాధవి, రాధ్య, అధితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది. సోమవారంనాడు ఈ సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ టీజర్‌లో ప్రేమికుడు ప్రేయసితో మాట్లాడుతున్న సన్నివేశాలు ఫన్నీగా సాగాయి. ఆ తర్వాత రెండు పాత్రలను పరిచయం చేశారు. సర్పంచ్ పాత్రలో నవదీప్ నటన కూలింగ్ గ్లాసెస్ లుక్‌తో అందరూ నమస్కారం పెడుతుంటే తను కూడా వారికి విష్ చేస్తూ దర్పంగా ఉండే పాత్రలో కనిపించాడు. మరో పాత్రలో నటుడు శివాజీ కనిపించారు. 'హైదరాబాద్ పో..అమెరికా పో.. యాడికైనా బో..చస్తే ఇడీకే తేవాలె' అని చెబుతుంటాడు. 'మేం తంతే లేవనోళ్లు.. అయినొచ్చి గొకితే లేస్తరని ఎందివయా ఇది' అని వెటకారంగా నవదీప్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. మరో కొత్త పాత్రలో నందు తన భార్య, కూతుర్ని తిడుతుంటాడు. అలాగే బిందు మాధవి.. వేశ్య పాత్రలో కనిపించింది. దండోరా సినిమా సామాజిక స్పృహను కల్గించే అంశంతో తెరకెక్కుతోంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నామని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలోని పాటలు టి సిరీస్ ద్వారా రిలీజ్ అవుతున్నాయి. అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సినిమాను ఓవర్సీస్ విడుదల చేస్తోంది.

18న 'జనం' సినిమా విడుదల

విఆర్‌పి క్రియేషన్స్ బ్యానర్‌పై దర్శకుడు వెంకటరమణ పసుపులేటి తెరకెక్కించిన సినిమా 'జనం'. కథతో పాటు, స్క్రీన్ ప్లే, డైలాగులు, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ తీసిన సినిమా ఇది. ఈ నెల 18న థియేటర్లలో విడుదల కానుంది. ప్రముఖ నటులు సుమన్, అజయ్‌ఘోష్‌లతో పాటుగా కె.కిషోర్; వెంకట రమణ, ప్రగ్య నయన్, మౌనిక, లక్కీ, జయవాని, రషీదా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. పి.పద్మావతి సమర్పించగా, డాక్టర్ సైమల్లి అరుణ్‌కుమార్ సహ నిర్మాతగా వ్యవహరించారు. చిన్న నేపథ్య సంగీతం అందించగా, రాజ్‌కుమార్ పాటల్ని సమకూర్చారు. ఎడిటర్‌గా నందమూరి హరి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఎన్నాళ్లీ సెల్ఫ్ గోల్?

స్పిన్ గోతిలో పడుతున్న మన బ్యాటర్లు

సొంతగడ్డపై ఊహించిన పరాభవాలు

ప్రజాశక్తి – స్పోర్ట్స్ డెస్క్ : ఇంట గెలిచి రచ్చ గెలవాలనేది నానుడి. టెస్టు క్రికెట్‌లో టీమ్ ఇండియా అటు రచ్చ నెగ్గటం లేదు, ఇటు ఇంట మెప్పించటం లేదు. గౌతం గంభీర్ చీఫ్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న తర్వాత స్వదేశంలో భారత టెస్టు రికార్డులు తుడిచిపెట్టుకుపోతున్నాయి. 12 ఏండ్లు సొంతగడ్డపై టెస్టు సిరీస్ ఓడని భారత్.. గత ఏడాది న్యూజిలాండ్ చేతిలో ఏకంగా వైట్‌వాష్ ఓటమి చవిచూసింది. 15 ఏండ్లుగా భారత్‌లో ఓ టెస్టు మ్యాచ్ విజయం ఎరుగని దక్షిణాఫ్రికా తాజాగా ఈడెన్‌గార్డెన్స్‌లో అదిరే విజయం అందుకుంది. జట్టులో నైపుణ్య లేమి, పేలవ ఆటతీరు కాకుండా.. వ్యూహమే ఓటమికి కారణమవుతోంది. అదే ఇప్పుడు ఘాటు విమర్శలకు దారితీస్తోంది.

టెస్టు మ్యాచ్ మూడు రోజుల్లోనే ముగుస్తున్నాయి. ర్యాంక్ టర్నర్‌లతో టెస్టు క్రికెట్ భవిష్యత్‌కు ప్రమాదం. ఇదీ గతంలో విదేశీ మీడియా, మాజీ క్రికెటర్లు భారత పిచ్‌లపై చేసిన వ్యాఖ్యలు. ఇప్పుడు అటువంటి కామెంట్లు వినిపించటం లేదు. ఎందుకంటే, ఆ పని మన మాజీ క్రికెటర్లే చేస్తున్నారు. మన బలం ప్రత్యర్థికి మరింత బలం చేకూర్చకూడదు. ప్రస్తుతం స్వదేశంలో స్పిన్ పిచ్‌లు భారత్‌కు ఇదే కీడు చేస్తున్నాయి. మన స్పిన్ బౌలింగ్ నాణ్యతలో పెద్దగా మార్పు లేదు. కానీ నాణ్యమైన స్పిన్‌ను ఆడటంలో మన బ్యాటర్లు మరీ తీసికట్టుగా తయారయ్యారు. ఇక్కడే సమస్య ఉత్పన్నం అవుతోంది. దేశవాళీలో స్పిన్ పిచ్‌లు పరుగుల వరద పారించిన క్రికెటర్లు సైతం.. టెస్టుల్లో స్పిన్ వికెట్‌పై పరుగులు రాబట్టేందుకు ఆపసోపాలు పడుతున్నారు. భారత్ తక్షణమే స్పిన్ బలహీనత నుంచి బయటపడాలి. అప్పుడే స్వదేశంలో మన బలం మనకు మాత్రమే బలంగా ఉంటుంది. .

ఇదేం కూర్పు :

ఈడెన్‌గార్డెన్స్‌లో టీమ్ ఇండియా తుది జట్టు కూర్పుపై విమర్శలున్నాయి. తుది జట్టులో ఇద్దరే స్పెషలిస్ట్ బ్యాటర్లు ఉన్నారు. యశస్వి జైస్వాల్ నిరాశపరచగా.. శుభ్‌మన్ గిల్ మెడ గాయంతో ఆటకు దూరమయ్యాడు. ముగ్గురు వికెట్ కీపర్లు, నలుగురు స్పిన్నర్లను తుది జట్టులోకి తీసుకున్నారు. స్పెషలిస్ట్ బ్యాటర్ సాయి సుదర్శన్‌ను పక్కనపెట్టి స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను నం.3 పొజిషన్‌లో ఆడించారు. వాషింగ్టన్ సుందర్ మ్యాచ్‌లో ఒక్క ఓవర్ మ్యాచ్‌తో వేశాడు. బౌలర్‌గా అతడిని వాడుకోలేదు. కెఎల్ రాహుల్, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్ ముగ్గురూ వికెట్ కీపర్లే. రిషబ్ పంత్ వికెట్ కీపర్‌గా ఆడగా.. రాహుల్, జురెల్ ఇద్దరూ స్పెషలిస్ట్ బ్యాటర్లుగా తుది జట్టులో నిలిచారు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్ నలుగురూ స్పిన్నర్లు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ స్పెషలిస్ట్ పేసర్లుగా జట్టులో నిలిచారు. ర్యాంక్ టర్నర్‌పై నలుగురు స్పిన్నర్లతో మాయ చేయాలని చూసిన భారత్.. అదే పిచ్‌పై ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కొని పరుగులు చేసేందుకు స్పెషలిస్ట్ బ్యాటర్లు కావాలనే సంగతి మరిచిపోయింది. ఇక్కడే మ్యాచ్ భారత్ నుంచి దూరమైంది. .

గతంలోనూ ఇదే తీరు :

స్వదేశంలో టీమ్ ఇండియాకు తిరుగులేదు. ఇది గత చరిత్రగా మారుతోంది. నిరుడు మూడు టెస్టుల కోసం భారత్‌కు వచ్చిన న్యూజిలాండ్ ఊహించిన షాక్ ఇచ్చింది. చారిత్రక సిరీస్ విజయంతో పాటు క్లీన్‌స్వీప్ విక్టరీ నమోదు చేసింది. బెంగళూరు, పుణె, వాంఖడెలో భారత్‌పై న్యూజిలాండ్ పైచేయి సాధించింది. బెంగళూరులో నల్ల మట్టి పిచ్, పుణెలో నల్ల మట్టి పిచ్ సహజంగా స్పిన్‌కు అనుకూలం. కానీ వాంఖడెలో ఎర్ర మట్టి పేస్‌కు అనుకూలం. అయినా, అక్కడా స్పిన్‌దే హవా.

దీంతో ప్రత్యర్థి స్పిన్నర్లు మ్యాజిక్‌లో ముందంజ వేశారు. ఫలితంగా భారత్ 0–3తో టెస్టు సిరీస్‌లో ఓడింది. చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌కు బలమైన ఇష్టాలు, అయిష్టాలు కనిపిస్తాయి. గంభీర్ చీఫ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొందరు క్రికెటర్లు జాతీయ జట్టు ప్రణాళికల్లో లేకుండా పోయారు. పేసర్ మహ్మద్‌షమి రంజీల్లో ఆడుతూ ఫామ్, ఫిట్‌నెస్ చాటుకున్నాడు. కానీ అతడికి జట్టులో లేదు. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ దేశవాళీలో పరుగుల వరద పారించాడు. పేస్‌కు ఎదుర్కోలేడనే కారణంతో అతడిని పక్కనపెట్టారు. న స్పిన్‌ను సమర్థవంతంగా ఆడే సర్ఫరాజ్ ఖాన్‌ను స్వదేశీ టెస్టులకు ఎందుకు దూరం పెట్టాల్సి వస్తుంది?. శ్రేయస్ అయ్యర్ స్పిన్‌కు బాగా ఆడే భారత ఆటగాళ్లలో ముందుంటాడు. ఇప్పుడు గాయంతో అతడు సెలక్షన్‌కు దూరంగా ఉన్నా.. గంభీర్ అయ్యర్‌ను టెస్టు జట్టుకు పరిగణనలోకి తీసుకోవటం లేదు.

విజేత హెచ్‌పిఆర్‌సి

హైదరాబాద్ : 2025 పోలో చాంపియన్‌షిప్ విజేతగా హైదరాబాద్ పోలో రైడింగ్ క్లబ్ (హెచ్‌పిఆర్‌సి) నిలిచింది. హైదరాబాద్‌లోని హెచ్‌పీఆర్‌సీ క్లబ్‌లో మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన పోలో పోటీలు సోమవారం ముగిశాయి. ఫైనల్లో తెలంగాణ పోలో క్లబ్‌పై 14–09తో హెచ్‌పీఆర్‌సీ మెరుపు విజయం సాధించింది. హెచ్‌పీఆర్‌సీ తరఫున అర్సలాన్ ఖాన్ (6 గోల్స్), చైతన్య కుమార్ (4 గోల్స్) రాణించగా.. తెలంగాణ పోలో క్లబ్ నుంచి కౌశిక్ కుమార్ (6 గోల్స్), అరుణ్ జూపల్లి (3 గోల్స్) ఆకట్టుకున్నారు.

హైదరాబాద్ 121 ఆలౌట్

- **జమ్మూకాశ్మీర్ ఆధిక్యం 324 పరుగులు**

జమ్మూ : రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్–డిలో జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌లో హైదరాబాద్ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో 121 పరుగులకే కుప్పకూలిన హైదరాబాద్.. 49 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సమర్పించుకుంది. కెప్టెన్ రాహుల్ సింగ్ (48) మినహా హైదరాబాద్ తరఫున ఎవరూ రాణించలేదు. 39.2 ఓవర్లలో 121 పరుగలకు హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ కథ ముగిసింది.

జమ్మూ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులు చేయగా. రెండో ఇన్నింగ్స్‌లో 275/4తో పటిష్టంగా నిలిచింది. ఓపెనర్ ఇక్బాల్ (50), విభ్రాంత్ శర్మ (45) రాణించగా ..అబ్దుల్ సమద్ (77 నాటౌట్), కన్హయ్య (82 నాటౌట్) అజేయ అర్థ సెంచరీలతో ఆడుతున్నారు. మరో రెండు రోజుల ఆట ఉండటంతో ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ ఓటమి నుంచి తప్పించుకోవటం అసాధ్యమే!.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68